ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం 30.10.2025
సంపుటి : 22
సంచిక : 38
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

### రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్



**న్యూఢిల్లీ, (నినాదం) :**రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా ➤ 2వ పేజీలో..





# రైతులను నిండా ముంచేసిన మొంథా



## పంటపై ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి

## ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్న రైతులు


**అమరావతి, (నినాదం):** మొంథా తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వరుసగా వర్షం కురుస్తుండంతో పంటపై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళ్ల ముందే పంట నాశనం అవుతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంథా తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నదీ పరీవాహక ప్రాంతా లలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అన్నారు. పునరావాస కేంద్రాలు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో జాగ్రత్తలు తీసుకుం టున్నామన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, బుడమేరు ప్రస్తుతం కంట్రోల్లో ఉందని జిల్లా కలెక్టర్ లక్ష్మి చెప్పారు. 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో గుంటూరు జల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు.

## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

- సత్వరంగా బురద, చెత్త తొలగింపు పనులు
- విద్యుత్ వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలి
- పాముకాటు మందుతో పాటు ఔషధాలు సిద్ధంగా ఉంచాలి
- కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేశ్ ఆదేశాలు



**అమరావతి, (నినాదం):**మొంథా తుఫాను దృష్ట్యా వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో హోం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్‌ను పునరు ద్ధరించాలని స్పష్టం చేశారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలన్నారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ➤ 2 లో..



## తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో నిత్యావసరాల పంపిణీ

- ముందస్తు చర్యలతో నష్టాన్ని తగ్గించగలిగాం
- ఇదే పద్ధతిలో నష్టాన్ని అంచనా వేసి ముందుకు సాగాలి
- మంత్రులు, అధికారులతో సిఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

మిగతా 2వ పేజీలో..

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు

ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలి

కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం పవన్



## రానున్న 24 గంటలు భారీ వర్షాలు

అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు



2

# పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను


- రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది
- ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం
- పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి
- నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం
- సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం
- పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు
- ఏరియల్ సర్వే ద్వారా పరిస్థితిని సమీక్షించిన సిఎం



2

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

### తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు - బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



**పట్నా:** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ➤ 2 లో..

## తుఫాన్‌తో విద్యుత్ రవాణాకు తీవ్ర నష్టం

సత్వర చర్యలతో విద్యుత్ పునరుద్ధరణ

అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చెన్న



**అమలాపురం:**మొంథా తుపాను తీవ్రత ఊహించినంతగా లేకపోయినప్పటికీ విద్యుత్తు సరఫరా, రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈదురు గాలుల వల్ల కోనసీమ జిల్లావ్యాప్తంగా 300 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వాటి పునరుద్ధరణ ➤ 2 లో..

## గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన

- రాజకీయ లబ్ది కోసం జిల్లాల ఏర్పాటు
- పరిపాలనకు అనుగుణంగా మార్పులు,చేర్పులు
- కేబినెట్ సబ్‌కమిటీ మరోమారు భేటీ
- వివరాలు వెల్లడించిన మంత్రులు అనగాని, నారాయణ, నాదెండ్ల



**అమరావతి, (నినాదం):**గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలని పునర్విభజించిదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. జగన్ హయాంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు జిల్లాలు పునర్విభజించిదని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పరిపాలన సౌలభ్యం ఉండేలా తాము చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. పరిపాలన సక్రమంగా జరిగేలా జిల్లాలు పునర్విభజనలో మార్పులు, చేర్పులు చేశామని స్పష్టం చేశారు. ➤ 2 లో..

## మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం



**హైదరాబాద్, (నినాదం):**మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ➤ 2 లో..

## కారు లేకుంటే పిల్లను ఇవ్వలేని పరిస్థితి




- కారు కొనద్దని ఎవరికైనా చెప్పగలమా
- టన్నెల్ ప్రాజెక్ట్ పై డికె శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్య
- దాంతో సమస్య పరిష్కారం కాదన్న బిజెపి ఎంపి తేజస్వి

**బెంగళూరు:** సొంతకారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వరంటూ కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ప్రతిపాదించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ కాంగ్రెస్ నేత ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాటలను భాజపా ఎద్దేవా చేసింది. ఈ టన్నెల్ ప్రాజెక్టును రద్దు చేసి, మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ను విస్తరించాలని భాజపా ఎంపీ తేజస్వీ సూర్య డీకే ను కలిశారు. ఈ నేపథ్యంలో 2వ పేజీలో..

## స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

మోసపూరిత కాల్స్ సులువుగా గుర్తింపు

ట్రాయ్ ఆధ్వర్యంలో ట్రూకాలర్ సేవలు



2వ పేజీలో..

నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
30.10.2025
ninadam.in

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలనుకుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఆ ఎన్నికల ప్రచార సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

## కారు లేకుంటే పిల్లను ఇవ్వలేని పరిస్థితి

మాట్లాడుతూ.. ప్రజలు కార్లు కొనడం వెనక ఉన్న సామాజిక పరిస్థితి సూర్యకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. మీరు సొంత వాహనంలో రాకుండా 'నేను ఆపగలనా..?' ప్రజలు వారి కుటుంబాలతో కలిసి సొంతవాహనాల్లో వెళ్లడానికి మొగ్గుచూపుతారు. వారిని కార్లు వాడొద్దని చెప్పగలమా..? అంతగా అవసరం అనుకుంటే ప్రజా రవాణా వాడుకోమని తమ నియోజకవర్గ ప్రజలకు ఎంపీలు విజ్ఞప్తి చేసుకోవచ్చు. అయితే దానిని ఎంతమంది వింటారో చూడాలి. కారులేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచిస్తున్న పరిస్థితి ఉందని శివకుమార్ మీడియాతో మాట్లాడారు. దీనిపై తేజస్వీ స్పందిస్తూ.. బెంగళూరు ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి టన్నెల్ రోడ్ ప్రాజెక్టును తీసుకువస్తారని ఇంతకాలం నేను అపార్థం చేసుకున్నాను. కానీ ఇది ఒక సామాజిక సమస్యను తీర్చడానికి ఉద్దేశించిందని డిప్యూటీ సీఎం స్పష్టత ఇచ్చారు. నేను ఎంత తెలివితక్కువగా ఆలోచించాను' అని డీకే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఉపముఖ్యమంత్రితో భేటీ సందర్భంగా టన్నెల్ రోడ్ ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయాన్ని, ప్రజారవాణాకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రతిపాదనలు చేశానని వెల్లడించారు. అయితే వాటన్నింటిని ఆయన తిరస్కరించారని చెప్పారు. కర్ణాటక రాజధాని నగరమైన బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ఉద్దేశించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారం నాడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత కారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచించే పరిస్థితి ఉందని అన్నారు. దీనిపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వెంటనే స్పందించారు. రోడ్ ప్రాజెక్టు ఒక సామాజిక సమస్య తీర్చడానికి ఉద్దేశించిన అంశమని ఇంతవరకూ తాను ఆలోచించనే లేదని కౌంటర్ ఇచ్చారు. టన్నెల్ ప్రాజెక్టు రాజధాని ట్రాఫిక్ కష్టాలను తీరుస్తుందని డీకే చెబుతుండగా, ఆ ప్రాజెక్టును రద్దు చేసి ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ కొన్ని ప్రతిపాదనలను తేజస్వీ సూర్య డిప్యూటీ సీఎం ముందుంచారు. డీకేను స్వయంగా ఆయన కలిశారు. అయితే ప్రత్యామ్నాయం అడిగితే సొరంగ మార్గమే వద్దని తేజస్వీ చెప్పినందున ఆయన సలహాతో ప్రాజెక్టు ఆపేయలేమని డీకే మీడియా ముందు స్పష్టం చేశారు. ప్రజలు కార్లు కొనడం వెనక సామాజిక పరిస్థితి తేజస్వీకి అర్థం కాదన్నారు. ఇవాళ సొంతకారు లేని అబ్బాయిలకు ఆడపిల్లను ఇవ్వడానికి కూడా ఆలోచిస్తున్నారని వెల్లడించారు. అయితే దీనిపై తేజస్వీ స్పందించారు. డీకే అన్నారు. డీకే వ్యాఖ్యలపై అంతే వేగంగా తేజస్వీ స్పందించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్య తీర్చడానికి రోడ్ ప్రాజెక్ట్ తీసుకువచ్చారని తాను ఇంతకాలం అనుకున్నానని, కానీ ఇది ఒక సామాజిక సమస్యను తీర్చేందుకు ఉద్దేశించినదని డీకే స్పష్టత ఇచ్చారని అన్నారు. తాను చాలా తెలివి తక్కువగా ఆలోచించానంటూ వ్యాఖ్యానించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్యలపై తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమవుతోందని సంగతి తెలిసిందే. ఈ ఐటీ రాజధాని కష్టాలకు టన్నెల్ ప్రాజెక్ట్ ఒక మంచి పరిష్కారం అని డీకే ఎప్పటినుంచో చెప్తున్నారు. దానివల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజా రవాణా విషయంలో సరైన పరిష్కారం కాదని సూర్య వ్యతిరేకిస్తున్నారు.

## పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను

**కొనసీమ:** మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ.. మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం. ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు.

# రైతులను నిండా ముంచేసిన మొంథా

### తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో నిత్యావసరాల పంపిణీ

తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరకులు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుపాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు. సమర్థంగా వ్యవహరించి నష్ట నివారణ చర్యలు చేపట్టాం. సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు అందరం టీమ్‌గా పనిచేశాం. కష్టకాలంలో బాధితుల కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు. మరో రెండు రోజులు ఇలానే పనిచేస్తే.. మరింత ఊరట ఇవ్వగలం. మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలన్నారు. ప్రభుత్వం ఏం చేసిందో చెబుతూ సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. వివిధ విభాగాల్లో నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక అందించాలి. తుపానును నివారించలేం.. ముందు జాగ్రత్తలతో చాలా వరకు నష్టాన్ని నివారించగలిగాం. కలెక్టర్లు, అధికారులు రియల్ టైమ్ సమాచారం తెప్పించుకున్నారు. ఎస్డీఆర్‌ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు. చెట్లు కూలినా, విద్యుత్ తీగలు తెగిపడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపాలిటీల్లో డ్రెయిన్ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం. ఇవాళ మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుపాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇకపోతే మొంథా తుఫాన్ కారణంగా ఇళ్లు విడిచి పునరావాస కేంద్రాలకు చేరిన కుటుంబాలకు రూ.3 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొంథా సైక్లోన్ స్పెషల్ స్కేల్ ఆఫ్ అసిస్టెన్స్‌గా ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. ఈ మేరకు స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

**యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు**

అమరావతి: మొంథా తుపాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఏపీ డిప్యూటీ సీం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయిని.. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

**రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం**

విశాఖపట్టణం: మొంథా తుఫాన్ ప్రభావంతో విశాఖ తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో విశాఖలో వర్షం మొదలైంది. మొంథా తుఫాను బలహీనపడి.. తీవ్ర అల్పపీడనంగా మారింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలిగేవరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనకాపల్లిలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాకు భారీ వర్షాలు పడే సూచనలు చేయడంతో అనకాపల్లి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే 62 బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శివపురం, లింగాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. మొంథా తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతం నీట మునిగింది. కాలనీలోకి వెళ్లే రహదారులు మొత్తం జలమయం అయ్యాయి. తుఫాన్ ప్రభావం, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. అధికారులు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం, ఆహారం, మందులు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగింపు పై త్వరితగతిన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లో కురుస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ తీవ్రత, తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. మొంథా తుఫాను నేపథ్యంలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.మంగళవారం రాత్రి నుండి వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వేయడంతో మండలంలో లబ్బర్తి, దూసరపాము, కింద్రరోడ్ వయ్యాడు తదితర ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కోరడంతో మండలంలో విద్యుత్తుకు 12గంటలుగా అంతరాయం ఏర్పడింది. రహదారికి అడ్డంగా కూలిన వృక్షాలను యుద్ధ ప్రాతిపతికన తొలగించాలనిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్,ఎస్సై శివకుమార్ ఆదేశించారు. మండలంలోని వనకరాయి గ్రామంలో పెద్ద చింతచెట్టు మేకలు కళ్ళంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మేక మృతిచెందగా మిగతా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల వెళ్లే రహదారిలో కరెంట్ స్తంభాలపై చెట్లు కూడడంతో విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే పనిలో నిమగమయ్యారు. భారీ వర్షాలకు ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల, మాతంగి లబ్బత్తి అనంతగిరి వాగులు పొంగి ప్రవహించడంతో అటుగా వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పూర్తిగా వరదలు తగ్గేవరకు ప్రజలు రాకపోకలు సాగించరాదని అధికారులు ప్రజలను కోరారు.మండలంలోని ప్రత్తి,వరి,పొగాకు పంటలు ఈదురు గాలులకు పలుచోట్ల నేలకోరిగాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరిం చాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.


# గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన

సోమవారం లేదా మంగళవారం మరోసారి సమావేశమై తుది నివేదిక సిద్ధం చేసి సీఎం చంద్రబాబుకి ఇస్తామని పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపైరాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ బుధవారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. సీఎం చంద్రబాబుతో మంగళవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సీఎం చంద్రబాబు ఇచ్చిన సూచనలపై అధికారులతో మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై ఈ సమావేశంలో చర్చించామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. జిల్లాల విభజనతో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చే విధంగా ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు కొన్ని మార్గదర్శ కాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వాటితోపాటు కమిటీలో ఉన్న మంత్రులు ఇచ్చిన సూచనలను కూడా కూలంకుషంగా చర్చించామని పేర్కొన్నారు. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజక వర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని నిర్ణయించామని అన్నారు. మరోసారి ఈ విషయంపై సమావేశమై నివేదికను రూపొందించి సీఎంకు అందజేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. అమరావతి రైతులకు ప్లాట్ల కేటాయింపు, రిజిస్ట్రేషన్లపై కొందరూ అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ ఫైర్ అయ్యారు. సోషల్ మీడియాలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకుందని వివరించారు. ల్యాండ్ పూలింగ్ కింద 30,635 మంది రైతులకు 34,911.23 ఎకరాలు కేటాయించాల్సి ఉందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకూ 2,727 మంది రైతులకు 3,188 ఎకరాల్లో ఎ÷-లాట్‌ల కేటాయింపు పూర్తయిందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

ఇంకా 991 మంది రైతులకు 719 ఎకరాలు మాత్రమే ప్లాట్‌లు కేటాయించాల్సి ఉందని తెలిపారు. రిటర్నబుల్ ఎ÷-లాట్‌లలో ఇంకా 2501 మందికి 8441 ఎ÷-లాట్‌లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వివరించారు. వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులతో మాట్లాడి పెండింగ్ రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే నాలుగు నెలల్లో ఎ÷-లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్‌లు మొత్తం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలతో 484 మంది రైతులకు 3.15 కోట్ల కౌలు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. రైతులకు అవాస్తవాలు చెప్పి గందరగోళానికి గురి చేయొద్దని కోరారు మంత్రి నారాయణ. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే జిల్లాల పునర్వ్యవస్థీకరణ నివేదిక ఇస్తామని పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ఈ సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని అధ్యయనం చేసి నివేదిక ఇస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

**న్యూఢిల్లీ:** భారత టెలికమ్యూనికేషన్ రంగంలో ఒక కీలక మార్పు రాబో తోంది. ఇకపై కాల్ వచ్చే సమయంలో నంబర్‌తో పాటు కాలర్ పేరు కూడా కచ్చితంగా కనిపించేలా ట్రాయ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టే దిశగా కాలింగ్ నేమ్ ప్రజెంటేషన్ సేవను డీఫాల్ట్ ఫీచర్‌గా ప్రవేశ పెట్టాలని ట్రాయ్ అంగీకరించింది. అక్టోబర్ 28న విడుదలైన ఈ నిర్ణయం ప్రకారం ఇకపై కాల్ చేసిన వారి పేరు నంబర్‌తో పాటు రిసీవ్ చేసుకొనే వ్యక్తికి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సేవ అమలుకు సంబంధించిన చర్చలు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. సేవ సాధ్యాసాధ్యాలపై సిఫా ర్సులు ఇవ్వాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం 2022 మార్చిలో ట్రాయ్‌ను సంప్రదించింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరిలో ట్రాయ్ తన తొలి సిఫార్సు లను సమర్పించగా.. 2025 సెప్టెంబరులో ఆని పునఃపరిశీలన కోరింది. ఈ నేపథ్యంలో ట్రాయ్ తాజాగా ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వ సూచన లను పరిగణనలోకి తీసుకుని కొన్ని కీలక మార్పులతో తన మునుపటి సిఫార్సులను పునరుద్ధరించింది. ఈ సేవ ప్రధానంగా మోసపూరిత, స్పామ్ కాల్స్‌ను అరికట్టడమే లక్ష్యంగా దశలవారీగా ప్రవేశపెట్టబడుతుంది. ఇది అన్ని వినియోగదారులకూ డీఫాల్ట్‌గా యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, అవసరమైతే ఆప్షనల్‌గా డిసేబుల్ చేసుకునే అవకాశం ఉంటుంది. వినియోగదారుల పేర్లు ఐజఅ ధృవీకరించిన వివరాల ఆధారంగా చూపిస్తాయి. లైసెన్సింగ్ నియమాల్లో కాలింగ్ లైన్ ఐడెంటిఫికేషన్ నిర్వచనాన్ని విస్తరించి.. కాలింగ్ నేమ్ ను కూడా చేర్చనున్నారు. గోప్యత రక్షణలో భాగంగా.. అఐఎఖీ ఎంచుకున్న వినియోగదారుల పేర్లు మాత్రం ప్రదర్శించబడవు. వ్యాపార వినియోగదారులు తమ ట్రేడ్ నేమ్ లేదా ట్రేడ్‌మార్క్‌ను కాలర్




ఐడెంటిటీగా చూపించుకునే వీలు ఉంటుంది. కానీ, అది ప్రభుత్వ ధృవీకరణ పక్రియకు లోబడి ఉంటుంది. అలాగే కొత్త మొబైల్ పరికరాల్లో ఫీచర్ తప్పనిసరిగా ఉండేలా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తో సమన్వయం చేయాలని ట్రాయ్ ప్రకటించింది. ఈ సేవను అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం మార్గదర్శకాలకు అనుగుణంగా సప్లిమెంటరీ సేవగా వర్గీకరించారు. ట్రాయ్ తాజా నిర్ణయం మేరకు టెలికాం ఆపరేటర్లకు ఒక వారంలో కనీసం ఒక సర్కిల్‌లో సేవ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత 60 రోజుల పైలట్ దశ పూర్తి చేసిన అనంతరం దేశవ్యాప్త రోల్‌అవుట్ జరగనుంది. ఈ కొత్త మార్పు ద్వారా కాల్ ట్రాన్స్‌పరెన్సీ పెరగడం, స్పామ్ లేదా మోసపూరిత కాల్స్‌ను సమర్థవంతంగా అరికట్టడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

### తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా

# సహాయక చర్యలు

ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేప ట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే ఔషధాలను అందుబాటులో ఉం చాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యా వసర సరకులను పంపిణీ చేయాలని తెలిపారు. వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలని నిర్దేశిరచారు. మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను అధికారులు నివేదించాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబల కుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచిం చారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షిత మైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకా రులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశర చేశారు.

## మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచు కోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### రఫేల్ యుద్ధ విమానంలో

# విహరించిన రాష్ట్రపతి

వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్న తనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ÷టైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

## తుఫాన్‌తో విద్యుత్ రవాణాకు తీవ్ర నష్టం

పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై నేలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి రాకపోకలు పునరుద్ధరించినట్టు చెప్పారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలు యథావిధిగా సాగించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు నిర్వహించి 10,150 మందికి ఆశ్రయం కల్పించినట్టు చెప్పారు. వీరిలో కుటుంబానికి రూ.3 వేల చొప్పున, ఒంటరి సభ్యులకు రూ.1000 చొప్పున పరిహారం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గత ఐదు రోజులుగా సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు, చేనేత కార్మికులకు కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారని స్పష్టం చేశారు. సమావే శంలో మొంథా తుపాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి.విజ యరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎంపీ జి.హరీష్ మాధుర్, ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితా బత్తుల ఆనందరావు, నిమ్మకాయల చినరాజప్ప, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు, డీఆర్వో కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT:: HAYATHNAGAR
O.S.NO. 917 OF 2025

Between :-
Bomma Yashoda & others ...Plaintiffs
AND
The Tahsildar,
Abdullapurmet Revenue Mandal,
Ranga Reddy District, At
Abdullapurmet ...Defendant
To,
All Concerned .... Defendant No.2

NOTICE

That the above named Plaintiffs filed the above suit for declaration to declare them as legal heirs of deceased Bomma Ramachadram S/o B.Laxmaiah, who died intestate on 28-01-2021, due to ill-health by leaving behind the Plaintiffs as his legal heirs and successors to succeed his estate against you and others before the Hon'ble Principal Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar, and the above suit is posted on 22-11-2025 for objections. If any person/s is/are having any objection he/she/they may appear before the Hon'ble Court on 22-11-2025 at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per Law in your absence.

SCHEDULE 'A' PROPERTY

All that part and parcel of the open Plot No.292 in Survey No. 248 admeasuring 200 Sq.Yards equivalent to 167.21 Sq.meters situated at Pedda Amberpet Village, Abdullapurmet Mandal (Previously Hayathnagar Mandal), Ranga Reddy District, Telangana State, under Pedda Amberpet Nagara Panchayath, bounded by: NORTH :Plot No.305,EAST:Plot No.293, SOUTH :30' Wide Road WEST:Plot No.291

*SCHEDULE 'B' PROPERTY*

All that part and parcel of the Open Plot bearing Plot No.104, admeasuring 133.52 sq. yards or 111.65 sq. meters in Sy.Nos. 102, 102/1, 102/A, 103, 105, 105/A, 106, 106/A, 107, 107/A, 108 and 109, situated at Polepallyramnagar Village, Chinthapally, Devarakonda Mandal, Nalgonda District and bounded by: NORTH:Plot No.103, EAST:33' Wide Road, SOUTH:Plot No.104 Part WEST:33' Wide Road

(BY ORDER OF THE COURT)
M/S M.SHIVA SHANKER
Advocate
Plot No. 5, Tulja Bhavani Colony, Hastinapuram, Hyderabad
Ph.No.9440725458

# వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా 'బ్రెయిన్ స్ట్రోక్'పై అవగాహన



**ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్**





**హైదరాబాద్, అక్టోబర్ 29(నినాదం):** 'ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ డే' సందర్భంగా సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రెయిన్ స్ట్రోక్ అవగాహన కార్యక్రమాన్ని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ సజ్జనార్ గారు యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి తో కలిసి ప్రారంభించారు. ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం (వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే) ప్రతి సంవత్సరం అక్టోబర్ 29న జరుపుకుంటారు. స్ట్రోక్ సంకేతాలను త్వరగా గుర్తించడం సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు. స్ట్రోక్ యొక్క తీవ్రత, నివారణ, చికిత్స లక్షణాల గురించి ప్రజలలో అవగాహన పెంచడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ సజ్జనార్ మాట్లాడుతూ.. బ్రెయిన్ స్ట్రోక్ అంటే మెదడుకు రక్త ప్రసరణకు అంతరాయం కలగడం. ఇది మెదడు కణాలకు ఆక్సిజన్ పోషకాలు అందకుండా చేసి, కొన్ని నిమిషాల్లో మెదడు కణాలు చనిపోవడానికి దారితీస్తుంది. స్ట్రోక్ లక్షణాలను వెంటనే గుర్తించడం చాలా ముఖ్యం, ఎందుకంటే తక్షణ వైద్య సహాయం ప్రాణాలను రక్షించి, గలదు శాశ్వత వైకల్యాన్ని నివారించగలదు. తాజా గణాంకాల ప్రకారం భారతదేశంలో సంవత్సరానికి సుమారుగా 1.8 మిలియన్ల కొత్త బ్రెయిన్ స్ట్రోక్ కేసులు నమోదవుతున్నట్లు గణాంకాలు చెప్తున్నాయన్నారు. గత 30 సంవత్సరాలలో 51 శాతం కొత్త కేసులు (1990లో 650,000 నుండి 2025లో 1.25 మిలియన్లకు పైగా) పెరిగాయన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ యొక్క ప్రాబల్యం పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మన దేశంలో యువకులలో గణనీయమైన సంఖ్యలో బ్రెయిన్ స్ట్రోక్ లు పెరిగాయని, వాయు కాలుష్యం మరియు జీవనశైలి మార్పుల వంటి అంశాలు ఈ పెరుగుదలకు దోహదం చేస్తున్నాయన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ యొక్క సాధారణ లక్షణాలు ఆకస్మిక బలహీనత, ముఖం, చేయి లేదా కళ్లల్లో తిమ్మిరి, మాట్లాడటంలో లేదా అర్థం చేసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన తలనొప్పి, చూపు మందగించడం మరియు నడవడంలో ఇబ్బంది ఏర్పడుతుందని అన్నారు. మహిళలతో పోలిస్తే పురుషుల్లో పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటు, మధుమేహం, ధూమపానం, మద్యపానం, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలు పక్షవాతం ప్రమాదాన్ని పెంచుతాయి. అందుకే వయసు పెరిగే కొద్దీ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరని, ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అందరిలో మరింత అవగాహన రావడం ఎంతో అవసరమని, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ సజ్జనార్ తెలిపారు. యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి మాట్లాడుతూ.. బ్రెయిన్ స్ట్రోక్ ట్రీట్మెంట్ కోసం అందుబాటులోకి తెచ్చిన అత్యాధునిక చికిత్స విధానం "మెకానికల్ థ్రోంబెక్టమీ" అని పిలువబడే ఒక కొత్త చికిత్స సాంకేతికత చాలా మంది రోగులను వైకల్యం మరియు ప్రాణాపాయం నుండి కాపాడుతోంది. మెదడుకు రక్త సరఫరా నిలిచిపోయినప్పుడు స్ట్రోక్ సంభవిస్తుంది, ఫలితంగా మెదడు కణజాలం తాత్కాలిక లేదా శాశ్వత నష్టం జరుగుతుంది. మెకానికల్ థ్రోంబెక్టమీ ప్రక్రియ రక్త నాళాలలో గడ్డలను క్లియర్ చేయడంలో సహాయపడుతుంది, మెదడుకు రక్త ప్రసరణను తిరిగి ఏర్పాటు చేస్తుంది. యశోద హాస్పిటల్స్ ఈ చికిత్సను అందించడంలో ముందంజలో ఉంది. ఈ అత్యాధునిక "మెకానికల్ థ్రోంబెక్టమీ" చికిత్స విధానం ద్వారా బ్రెయిన్ స్ట్రోక్ తరువాత కూడా తిరిగి మామూలు జీవితం గడుపుతున్నారు. ఈ చికిత్స బ్రెయిన్ స్ట్రోక్ ప్రారంభ లక్షణాల తర్వాత 24 గంటల వరకు చేయవచ్చు అని. యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్, డాక్టర్. ఆర్. ఎస్. కోమల్ కుమార్, ప్రముఖ న్యూరో సర్జన్, డాక్టర్. అయ్యదురై సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ యూనిట్ హెడ్, డాక్టర్. విజయ్ కుమార్, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ అండ్ సీఈఓ పర్యటన

**కార్పొరేట్ రుణాలపై దృష్టి**



**హైదరాబాద్, అక్టోబర్ 29(నినాదం):** సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ అండ్ సీఈఓ కల్యాణ్ కుమార్, 2025 సెప్టెంబర్ 30న పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, తన తొలి వ్యూహాత్మక పర్యటనలో భాగంగా 2025 అక్టోబర్ 29 నుండి 30 వరకు రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో పర్యటించారు1.ఉద్యోగులతో ముఖాముఖి, పోర్ట్‌ఫోలియోపై మార్గనిర్దేశం పర్యటనలో భాగంగా, కల్యాణ్ కుమార్ నిర్వహించిన టౌన్ హాల్ మీటింగ్‌లో ఉద్యోగులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సమావేశంలో ఆయన బ్యాంకు రుణ పోర్ట్‌ఫోలియోను తిరిగి సమతుల్యం చేయాలని సిబ్బందికి మార్గనిర్దేశనం చేశారు. ప్రస్తుతం బ్యాంక్ రుణాలు ఎక్కువగా రిటైల్, వ్యవసాయం ఎం.ఎస్.ఎం.ఈ. (ఆర్.ఏ.ఎం.) అడ్వాన్సులపై దృష్టి సారించి ఉన్నందున, కార్పొరేట్ రుణాలను పెంచడం ద్వారా ఈ సమతుల్యత సాధించాలని సూచించారు. ఘనమైన వడ్డీ ఆదాయ మార్గాలు పొందడానికి, బ్యాంక్ కార్పొరేట్ క్రెడిట్ రంగంలో పెద్ద పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఎండీ అండ్ సీఈఓ తెలిపారు. "నికర వడ్డీ మార్జిన్" పతనంపై ఆందోళన బ్యాంకు నికర వడ్డీ మార్జిన్ (నిమ్) పడిపోవడానికి గల కారణాలను ఆయన వివరించారు. ప్రస్తుత రుణ కూర్పులో, దాదాపు 60 శాతం రుణాలు రెపో బెంచ్‌మార్క్‌కు లింక్ చేయబడి ఉన్నాయనీ, ఈ బెంచ్‌మార్క్‌కు లింక్ చేయబడిన కస్టమర్‌లకు రెపో రేటు తగ్గింపుల ప్రయోజనం తక్షణమే అందజేయబడు తుందన్నారు. అయితే డిపాజిట్లపై వడ్డీ రేట్ల తిరిగి ధర నిర్ణయం ఆలస్యంగా జరుగుతోందనీ, దీని ఫలితంగా, నికర వడ్డీ మార్జిన్ సెప్టెంబర్ 2024లో 3.41 శాతం నుండి సెప్టెంబర్ 2025లో 2.89 శాతానికి పడిపోయిందన్నారు. కార్పొరేట్ క్లయింట్‌లతో సమావేశం ఎండీ అండ్ సీఈఓ పర్యటన, కార్పొరేట్ క్లయింట్ల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి కార్పొరేట్ క్లయింట్‌లతో నిమగ్నం కావడానికి ఉద్దేశించిన వ్యూహాత్మక విస్తరణలో భాగంగా ఆయన పర్యటన సాగింది. బ్యాంకుకు హైలిక్విడిటీ ఉండడం క్రెడిట్ వృద్ధి పట్ల దూకుడుగా ఉండటంతో కల్యాణ్ కుమార్ 30.10.2025న ఉన్న కస్టమర్‌లతో ఎగుమతిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బ్యాక్ ముఖ్య కార్యక్రమాలను చర్చించడం, సంస్థాగత నవీకరణలను పంచుకోవడం భవిష్యత్తు వృద్ధికి అవకాశాలను అన్వేషించడం కోసం నిర్వహించినట్లు బ్యాంకు తెలిపింది.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విజ్ఞప్తి**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం) :** వనపర్తి జిల్లాలో మొంథా తుఫాన్ దృష్ట్యా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయకూడదని, చేపల వేట లేదా నీటిలో ఆటల వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. వర్షాల ప్రభావంతో రహదారులు దెబ్బతినే అవకాశాలు ఉన్నందున అత్యవసరం తప్ప బయటకు రాకూడదని సూచించారు. వాగులు, చెరువులు, కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను, కుటుంబ సభ్యులను వాగులు, చెరువులు, కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు.రైతులు తమ పశువులను, వ్యవసాయ పరికరాలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, పిల్లలు, వృద్ధులు నీటి ముంపు ప్రాంతాల్లోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100, వనపర్తి జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 6303923200 కు సమాచారం ఇవ్వాలన్నారు. తక్షణ సహాయక రక్షణ చర్యలకు వర్షాల సమయంలో ప్రజల రక్షణ కోసం వనపర్తి జిల్లా పోలీసులు సిద్ధంగా ఉన్నారని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, జీవన రక్షణకే ప్రాధాన్యత ఇవ్వండి, రిస్క్ తీసుకోవద్దు," అని జిల్లా ఎస్పీ అన్నారు

# దళితుడైన చీఫ్ జస్టిస్‌పై దాడి దేశానికే సిగ్గు చేటు

**మంద కృష్ణ మాదిగ ఆగ్రహం..,**
**రాజ్యాంగాన్ని గౌరవించని వాళ్ళుదేశ ద్రోహులు**
**నవంబర్ 1న రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ :**
**ఎమ్మార్పీఎస్ పిలుపు**




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29: (నినాదం):** భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించని వారు దేశద్రోహులుగా పరిగణించబడాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో దళితులపై వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీ. వై. చంద్రచూడ్ గవాయ్‌పై సుప్రీంకోర్టు భవనంలోనే బూటుతో దాడి జరగడం దేశ ప్రజలను, ప్రపంచాన్ని కూడా షాక్‌కు గురి చేసిందని అన్నారు. ఆ సంఘటన నకు మూడువారాలు గడిచినా ఢిల్లీ పోలీసులు కేసులు నమోదు చేయకపోవడం, న్యాయవ్యవస్థ సుమోటోగా స్పందించకపోవడం మానవ హక్కుల కమిషన్ మౌనం పాటించడం బాధాకరమని మండిపడ్డారు.రాజ్యాంగాన్ని గౌరవించేవారు ఎవరినీ, ముఖ్యంగా దళితుడైన చీఫ్ జస్టిస్‌ను అవమానించరు. ధర్మం, విశ్వాసం ముసుగులో రాజ్యాంగాన్ని తృణప్రాయంగా చూడటం దేశద్రోహం కాదా? అని ప్రశ్నించారు మందకృష్ణ మాదిగ. గతంలో జార?ండ్‌లో న్యాయవాది, న్యాయమూర్తి మధ్య తలెత్తిన వివాదంలో తక్షణ చర్యలు తీసుకున్న న్యాయవ్యవస్థ, గవాయ్‌పై దాడి విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉందని ఆయన నిలదీశారు.దళితులు ఎక్కడ ఉన్నా అవమానాలు, దాడులు, హత్యలు కొనసాగు తూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో దళితులు ఎదిగినా, న్యాయం ఇంకా అందడం లేదు. అధికార సంస్థలు, మానవ హక్కుల కమిషన్, పోలీస్ వ్యవస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయి? అని ప్రశ్నించారు.. విశ్వాసాల పేరుతో హింస, దాడులు చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని స్పష్టం చేస్తూ, దేశంలోని ప్రతి పౌరుడు చట్టాలకు గౌరవం ఇవ్వాలనిపిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని గౌరవించే వారే దేశభక్తులుబీ దాన్ని అవమానించే వారు దేశద్రోహులు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ నేపథ్యంలో నవంబర్ 1న హైదరాబాద్‌లో చారిత్రక నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ, న్యాయ వ్యవస్థ గౌరవం, దళితుల ఆత్మగౌరవం కోసం కుల, మత, రాజకీయాలకతీతంగా అందరూ పాల్గొనాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి కందికట్ల విజయ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, అలాగే చిలక నాగరాజు, గొల్లమందల ముత్తారావు, తోళ్ళ సురేష్, తూరుగంటి రాము, బాకీ శ్రీను, చింతిరాల నాగభూషణం తదితర నేతలు పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31 వరకు జరుగనున్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాంగణం పనులు, పలుచోట్ల చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గుత్తేదారులు సమయానికి అన్ని పనులను పూర్తి చేయాలని, ఆయా పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యత లోపించకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మేడారం అమ్మ వాళ్ళని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని, ప్రస్తుతం చేస్తున్న పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఆర్ అండ్ బి, పి ఆర్, ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి : సిడిపిఓ మమత



**మిర్యాలగూడ అక్టోబర్ 29 (నినాదం):** గర్భిణీలు పౌష్టికా హారం తీసుకుని రక్తం శాతం అధికంగా ఉండాలని మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. బుధవారం ప్రాజెక్టు పరిధిలోని గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని మొదట పాప పుట్టి, రెండవసారి గర్భిణీ లబ్ధిదారు రాలను కలిసి అవగాహనా కల్పించేందుకు సీడీపీఓ మమత గృహ సందర్శన చేశారు. గృహ సందర్శన లో భాగంగా సీడీపీఓ మమత మాట్లాడుతూ ఆ గర్భిణీకి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, బ్లడ్ శాతం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. అదేవిధంగా బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రుపాలు పట్టించాలని వివరించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో అనేక రకాల శిశు విక్రయాలు జరుగుతు న్నాయని, అది తీవ్రమైన నేరమని, ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించి నా, విక్రయించినట్లు తెలిసినా చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. అదేవిధంగా పుట్టేవారు పాపైనా, బాబు అయినా సమానంగా చూడాలని, లింగ వివక్షత చూపకూడదని వివరించారు. అదేవిధంగా ఆడపిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిందని వివరించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం మొహ్మద్ బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత అంగన్వాడీ టీచర్ టి.అరుణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**HDB FINANCIAL SERVICES**
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1. ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మీరు, దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ చట్టపరమైన చర్యలను ప్రారంభించినదని తెలియజేస్తూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసును రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపగా రుణగ్రహీతలైన మీకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన చెల్లించవలసిన రుణ బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో కంపెనీకి రావలసిన వడ్డీ మరియు ఖర్చులతో సహా బకాయి మొత్తం రాబట్టుకొనుటకు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద తమకు గల పూర్తి హక్కులు వినియోగించుకొని క్రింద తెలిపిన సెక్యూరిటీలపై తగు విధముగా వ్యవహరించుటకు మీ పై ముందుకుసాగెదము. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు నోటీసు అందజేయడమైనదని ప్రత్యేకంగా తెలియజేయాలసిన అవసరం లేదు.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నెంలు. | ఎన్‌పిఎ తేది & డిమాండ్ నోటీసు తేది | తేది నాటికి బకాయి మొత్తం రూ. |
|---|---|---|---|---|
| 1 | 1) మొహమ్మద్ ఇక్బాల్, ఇంటి నెం: 16-2-139/18/ఎ, అక్బర్ బాగ్, అంబర్‌పేట్, మలక్‌పేట్ కాలనీ, హైదరాబాద్-500036, తెలంగాణ మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 16-11-23/37/ఎ/1, సర్వే నెం. 73, వార్డ్ నెం. 16, బ్లాక్ నెం: 11, ముసారాంబాగ్, తీగల్‌గూడ హైదరాబాద్- 500036 మరియు ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 73 లోని పాట్లు, వార్డు నెం. 16, బ్లాక్ నెం. 11, తీగల్‌గూడ గ్రా॥, హైదరాబాద్, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: పొరుగువారు, హైదరాబాద్-500036, 2) సాల్టీ బీ, ఇంటి నెం. 16-2-139/18/ఎ, అక్బర్ బాగ్, అంబర్‌పేట్, మలక్‌పేట్ కాలనీ, హైదరాబాద్-500036 తెలంగాణ. | 2981738, 12253185 16432607 | ఎన్‌పిఎ తేది: 06.10.2025 డిమాండ్ నోటీసు తేది: 15-10-2025 | తేది: 10.10.2025 నాటికి రూ. 7960981.88 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥. |

సెక్యూరిటీల యొక్క షెడ్యూల్-1: తెలంగాణ, హైదరాబాద్, అజంపుర ఎస్ఆర్ఓ, ముసారాంబాగ్, ఈస్ట్ తీగల్‌గూడ వద్ద 305 చ॥గ॥లు లేదా 254 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న ప్లాట్ ఇంటి నెం. 16-11-23/37/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎ.ఎస్.సి. హౌసింగ్ సొసైటీ, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: మంజీర భూమి, పడమర: రోడ్డు.
సెక్యూరిటీల యొక్క షెడ్యూల్-2: తెలంగాణ, హైదరాబాద్, అజంపుర ఎస్ఆర్ఓ, ముసారాంబాగ్, ఈస్ట్ తీగల్‌గూడ వద్ద 300 చ॥గ॥లు లేదా 254 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న ప్లాట్ ఇంటి నెం. 16-11-23/37/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: డి సి బాబ్యాడ్ ప్లాటు, దక్షిణం: స్మశానవాటిక, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: 40-0 వెడల్పు రోడ్డు.
సెక్యూరిటీల యొక్క షెడ్యూల్-3: తెలంగాణ, హైదరాబాద్, అజంపుర ఎస్ఆర్ఓ, ముసారాంబాగ్, ఈస్ట్ తీగల్‌గూడ వద్ద 300 చ॥గ॥లు లేదా 254 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న ప్లాట్ ఇంటి నెం. 16-11-23/37/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సాలి బేగం ప్లాటు, దక్షిణం: కొనుగోలుదారు ప్లాటు, తూర్పు: పొరుగువారి భూమి,పడమర: రోడ్డు.

తేది: 29.10.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

SMFG Grihashakti
Nayi Aasha. Naya Vishwas.
**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కామర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లి రోడ్, పోరూర్, చెన్నై - 600116, తమిళనాడు.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన** [(అనుబంధం-IV) రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ [నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వద్ద రిజిస్టర్ చేయబడినది (పూర్తిగా ఆర్‌బిఐ సొంతమైనది)] (ఇకపై **"SMHFC"**గా రెఫర్ చేయబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడినది) జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన క్రింద తెలియజేసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) ల పేరు & రుణ ఖాతా సం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెంలు. 605639211891540 1. మర్రి మోహన్ తండ్రి మర్రి రమేష్ 2. జక్కుల రవళి 3. మర్రి రమేష్ | వరంగల్ ఫోర్ట్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధి మరియు వరంగల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వరంగ్ జిల్లా & ఖిలా వరంగల్ మం॥, గడిపల్లి వద్ద 350.00 చ॥గ॥లు లేదా 292.63 చ॥మీ॥ల విస్తీర్ణములో ఆర్‌సిసి రూఫ్‌లో 268.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కలుపుకొని మరియు 116.00 చ॥అ॥ల ఎసి షీట్ రూఫ్ కలిగిన ఖాళీ స్థలంతో పాటు ఆర్‌సిసి మరియు ఎసి షీట్ రూఫ్ గృహము జి.పి.హెచ్ 1-155 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రమేష్ యొక్క గృహము ఇంటి నెం. 42-1-74, ఎం. మల్లయ్య యొక్క గృహము ఇంటి నెం. 42-1-75 మరియు డి. కుమారస్వామి యొక్క గృహము ఇంటి నెం. 42-1-146, **దక్షిణం:** 12-0, **పడమర:** కుమారస్వామి యొక్క గృహము ఇంటి నెం. 42-1-146, **ఉత్తరం:** కె మధు ఇల్లు, మరియు బి. సతీష్ ఇల్లు. | 13.08.2025 & రూ. 26,09,517.55/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల తొమ్మిది వేల ఐదు వందల పదిహేడు మరియు పైసలు యాభై ఐదు మాత్రమే) | 25.10.2025 |

ప్రదేశం: వరంగల్, తెలంగాణ
తేది: 25.10.2025
సం/- అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

NEOGROWTH
Lending simplified. Growth amplified.
**నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059, టెలి: 91 22 4921 9999, www.neogrowth.in CIN: U51504MH1993PTC251544

**ఇ-వేలం/అమ్మకపు ప్రకటన** అనుబంధం-4-ఎ (రూల్ 8(6) నిబంధనలను చూడుము)
స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదవబడుతూ**

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(6) & 9 క్రింద నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై **"సెక్యూర్డ్ క్రెడిటార్‌గా"** రెఫర్ చేయబడును)కు తనఖాపెట్టిన స్థిరాస్తులకు సంబంధించి SARFAESI యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి ద్వారా **26.06.2023**న జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన రుణగ్రహీత రుణం మొత్తం చెల్లించుటలో విఫలమైనందున ఇ-వేలం అమ్మకం నిర్వహిస్తున్నట్లు ఈ నోటీసు జారీ చేయడమైనది.
సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద గల అధికారములను వినియోగించుకొనుచూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) నిబంధనల క్రింద అధికారములను వినియోగించుకొనుచూ **నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి ద్వారా తనఖాపెట్టిన క్రింద తెలిపిన ఆస్తులను **26.09.2025**న భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనది.
రుణగ్రహీతలు మరియు హామీదారుల అనగా **1. రెయిన్బో ఫిల్లింగ్ స్టేషన్,** బండరాయిర్యాల్ గ్రా॥, సర్వే నెం. 191/ఎ/ఎ, అబ్దుల్లాపూర్‌మెట్, ఘట్‌కేసర్, హైదరాబాద్-501505, తెలంగాణ, **2. ఆర్థెర్ పాల్ కత్తి,** ఇరువురి 3-103/4/11, ఫ్లాట్ నెం. జి4, ఎం కె టవర్స్, సరస్వతి నగర్ కాలనీ, బోడుప్పల్, హైదరాబాద్-500092, తెలంగాణ నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన రుణ ఖాతా/యాప్ ఐడి 1171986 & 1173421 క్రింద **26.06.2023 నాటికి రూ. 37,52,800.42 (రూపాయలు ముప్పై ఏడు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందలు మరియు పైసలు నలభై రెండు మాత్రమే)** మరియు వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు, ఒప్పంద బకాయిలతో పాటు వడ్డీతో వసూలు చేసుకొనుటకు **నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సదరు షెడ్యూల్ ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన అమ్ముటకు నిర్ణయించినారు.

| సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి): | రిజర్వు ధర | బయానా |
|---|---|---|
| ఉప్పల్ ఎస్.ఆర్.ఓ. క్రింద, రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మం॥, బోడుప్పల్ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 114/2లోని మొత్తం భూమి 760 చ॥గ॥లు లేదా 635.36 చ॥మీ॥లలో 30చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 9, 10, 11 & 12లలోని నిర్మించబడిన ఎం.కె. టవర్స్‌లోని 975 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) గల గ్రౌండ్ ఫ్లోర్‌లో సగంపూర్తైన ఫ్లాట్ నెం. జి-4 యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: 25' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెంలు. 8 & 13, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, గ్రౌండ్ ఫ్లోర్‌లో సగం పూర్తైన ఫ్లాట్ నెం. జి-4 కొరకు సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్ & ఖాళీ ప్రదేశం, ఉత్తరం: లిఫ్ట్ & ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం. | రూ. 32,00,000/- (రూపాయలు ముప్పై రెండు లక్షలు మాత్రమే) | రూ. 3,20,000/- (రూపాయలు మూడు లక్షల ఇరవై వేలు మాత్రమే) |

(ఎ) బిడ్డు దాఖలు కొరకు ఆఖరి తేది: 13.11.2025 న సా. 05.00 గం॥లకు ఇ-వేలం వెబ్‌సైట్ చిరునామా: https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, 602, లేక్ షోర్ టవర్, 6వ అంతస్తు, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082 వద్ద నిర్వహించబడును.
(బి) బిడ్డు/వేలం కొరకు తేది, సమయం & ప్రదేశం: 14.11.2025న ఉ. 10.00 గం॥లకు ఇ-వేలం వెబ్‌సైట్ చిరునామా: https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, 602, లేక్ షోర్ టవర్, 6వ అంతస్తు, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082 వద్ద నిర్వహించబడును.
ఏదైన ఇతర సమాచారం కొరకు శ్రీ ప్రతిక్ వర్మ, అధీకృత అధికారి (మొబైల్ నెం. +91-9819325686)ను పైన తెలిపిన చిరునామాలో సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద 15 రోజుల చట్టబద్ధమైన నోటీసు
సదరు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను వేలానికి ముందే పైన తెలిపిన బకాయి మొత్తంతో పాటు నేటి వరకు వడ్డీ, మరియు అనుషంగిక ఖర్చులతో తిరిగి చెల్లించమని కోరుతూ, విఫలమైనచో పైన తెలిపిన తేదీన తనఖా ఆస్తులను వేలం వేసి మరియు ఏవైన బకాయిలు ఉన్నచో వడ్డీ/చార్జీలతో వసూలు చేయబడును.
తేది: 27.10.2025 — అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ — మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్

Chola
Enter a better life
**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద
సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు)లలోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటార్) **అధీకృత అధికారి** అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా ఈ నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/లు ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & చెల్లించవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా సం.(లు).: HL31KRM000140563 & HL05KRM000053270 1. శ్రీ/శ్రీమతి గజ్జెల ఎల్లయ్య 2. శ్రీ/శ్రీమతి గజ్జెల పద్మ చిరునామా: ఇంటి నెం. 8-19/2, కొహెడ, బస్టాండ్, కరీంనగర్, తెలంగాణ - 505473 ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 556, కరీంనగర్, ఇంటి నెం. 8,9-19/2, కొహెడ గ్రామం మరియు మండలం, సిద్దిపేట జిల్లా, కొహెడ గ్రామం, కొహెడ మండలం, మల్లన్న దేవాలయం దగ్గర, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 505473. | రూ. 22,00,000/- | 24.10.2025 తేది: 21.10.2025 నాటికి రూ. 21,78,485/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఎనిమిది వేల నాలుగు వందల ఎనభై ఐదు మాత్రమే) | తెలంగాణ, సిద్దిపేట జిల్లా, కొహెడ మం॥, కొహెడ గ్రామపంచాయతీ & రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెం. 556లో ఉన్న భూమి విస్తీర్ణము 298 చ॥గ॥లలో ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 966 చ॥గ॥లు గల నివాస ఆర్‌సిసి ఇంటి నెం. 8-19/2 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** జి. చంద్రయ్య ఇల్లు, **పడమర:** 12 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** కట్టా రాజయ్య ఇల్లు, **దక్షిణం:** హనుమంతు ఇల్లు. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను డిపాజిటర్ కొరకు సాక్షిగా నిలిపారు. |
| 2. | రుణ ఖాతా సం.(లు).: HL05KDD000058733 1. శ్రీ/శ్రీమతి రజని బారుకుంట్ల 2. శ్రీ/శ్రీమతి గంగారం బారుకుంట్ల చిరునామా: ఇంటి నెం. 3-1/1, బ్రాహ్మణపల్లి, జక్రాన్‌పల్లి, పాఠశాల దగ్గర, నిజామాబాద్, తెలంగాణ - 503224 ఇంకా ఇక్కడ కూడా: ఎస్‌వి/ 3-1, బ్రాహ్మణపల్లి ((గ్రా॥), బ్రాహ్మణపల్లి, జక్రాన్‌పల్లి, తెలంగాణ, బ్రాహ్మణపల్లి గ్రామం, పాఠశాల దగ్గర నిజామాబాద్ - 503224. | రూ. 18,00,000/- | 24.10.2025 తేది: 21.10.2025 నాటికి రూ. 20,05,417/- (రూపాయలు ఇరవై లక్షల ఐదు వేల నాలుగు వందల పదిహేడు మాత్రమే) | తెలంగాణ, నిజామాబాద్ జిల్లా, జక్రాన్‌పల్లి మం॥, బ్రాహ్మణపల్లి గ్రా॥ వద్ద ఏరియా విస్తీర్ణము 2064 చ॥అ॥లు, 229.33 చ॥గ॥లలో ఉన్న ఖాళీ స్థలంలోని (కూల్చివేసిన ఇల్లు) జి.పి. నెం. 3-1, జి.పి. ఎల్‌జిడి కోడ్ 209433000348 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** బారకుంట్ల పెద్ద గంగారం ఇల్లు, **పడమర:** మధిగి భూదేవి ఇల్లు, **ఉత్తరం:** బర్కుంట్ల నాచెన్న ఖాళీ ప్లాటు, **దక్షిణం:** రోడ్డు. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను డిపాజిటర్ కొరకు సాక్షిగా నిలిపారు. |
| 3. | రుణ ఖాతా సం.(లు).: HL05KRM000073464 & HL31KRM000147611 1. శ్రీ/శ్రీమతి జక్కుల ఎల్లయ్య 2. శ్రీ/శ్రీమతి జక్కుల మాధవి చిరునామా: ఇంటి నెం. 3-52/6 రాజారాంపల్లె, ఎండపల్లి జగిత్యాల, చర్చి దగ్గర, కరీంనగర్, తెలంగాణ - 505526 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 3-52/6, రాజారాంపల్లి, హెచ్/ఓ. ఎండపల్లి గ్రామం, వెల్గటూర్ మండలం, జగిత్యాల జిల్లా, రాజారాంపల్లి హెచ్.ఓ. ఎండపల్లి గ్రామం, వెల్గటూర్ మండలం, జగిత్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 505526. | రూ. 19,00,000/- | 27.10.2025 తేది: 27.10.2025 నాటికి రూ. 20,09,306/- (రూపాయలు ఇరవై లక్షల తొమ్మిది వేల మూడు వందల ఆరు మాత్రమే) | తెలంగాణ, జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మం॥, రాజారాంపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 300లో ఉన్న భూమి విస్తీర్ణము 390.60 చ॥గ॥లలో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ గృహము ఇంటి నెం. 3-52/6 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** జక్కుల రాంచందర్ ఇల్లు, **పడమర:** 12 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** సాగ శంకరయ్య ఇల్లు, **దక్షిణం:** 12 అడుగుల రోడ్డు. పైన పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను డిపాజిటర్ కొరకు సాక్షిగా నిలిపారు. |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి వారి స్థిరాస్తి/ఆస్తులపై పొందిన సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దిష్ట కాలవ్యవధిలోగా పూర్తిగా రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టం క్రింద మరియు అందులోని నిబంధనల క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు లేదా సీలు చేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు తమకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది మరియు చట్టంలోని తదుపరి సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన ఆస్తులను వారి యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహరించుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పనివేళలో పొందవచ్చును.
ప్రదేశం: సిద్దిపేట/నిజామాబాద్/జగిత్యాల, తెలంగాణ — సం/- అధీకృత అధికారి
తేది: 24.10.2025/27.10.2025 — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

# సన్న బియ్యం సరఫరా సజావుగా జరగాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29:(నినాదం):** ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపు లకు సన్న బియ్యం సరఫరా సజావుగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ముత్త గూడెంలో బుధవారం ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా సకాలంలో పూర్తి చేసేందుకు ఏర్పాటు చేసిన ఎం.ఎల్.ఎస్. పాయింట్ లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం,చింతకాని మండలాలకు సంబంధించి బియ్యంపంపిణీకి స్థానిక సర్టిక థియేటర్ వద్ద ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్ ను ముత్తగూడెంకు తరలించి, బుధవారం ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడం ద్వారా కొత్తజీవితం అందించినవారవుతాం

## పోలీస్ కమిషనర్ సాయిచైతన్య





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం):** రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి కొత్త జీవితం అందించిన వారవుతామని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో బుధవారం రక్తదానశిబిరం" నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, రక్తదానం చేయడం ద్వారా వారి ప్రాణాలు కాపాడిన వారవుతామన్నారు. ప్రతీఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణా లను కాపాడటం లో రక్తదానం చేయాలని, ఇది ఒక సామాజిక కార్యక్రమం అని అన్నారు. ఆపదలో ఉన్నవారి ప్రాణాలు రక్షించ డానికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. ఈ శిబిరంలో దాదాపు 177 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పోలీస్ కమిషనర్ హెల్మెట్‌లు ప్రదానం చేశారు. శిబిరంలో అదనపు డి.సి.పి(ఎ.ఆర్)రామ్‌చందర్‌రావ్, నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ ఏ.సి.పి. మస్తాన్ అలి, పోలీస్ యూనిట్ ఆఫీసర్ డా.సరళ, రిజర్వు ఇన్స్పెక్టర్ సతీష్,శ్రీనివాస్, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ ఇమ్రాన్ అలీ, సి.ఐలు, ఎస్.ఐలు, మెడ్ డ్రెస్సస్ యాజమాన్యం ప్రవీణ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, ప్రభుత్వ హాస్పటల్ సిబ్బంది, పోలీస్ యూనిట్ హాస్పటల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ తరగతులను క్రమం తప్పకుండా పాటించాలి

## నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్





**నాగర్కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 29 (నినాదం)** : పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి వంద రోజుల ప్రణాళిక ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిజిటల్ తరగతులను క్రమం తప్పకుండా పాటించాలని డిఇఓ ఏ రమేష్ కుమార్ తెలిపారు .తిమ్మాజీపేట కేజీబీవీలో ఆకస్మిక తనిఖీచేసి కేజీబీవీ పరిసరాలను తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు తీసుకునే అల్పాహారం వంటగది శుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ విడుదల చేసిన 100 రోజుల ప్రణాళికను, ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిజిటల్ తరగతులను క్రమం తప్పకుండా పాటించాలని కోరారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత పెంచడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, ఎస్ ఓ సుజాత, కేజీబివి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పగిడేరు వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించిన సీపీ సునీల్‌దత్



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం):**జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. బుధవారం ఆయన కొణిజర్ల మండలం లాలాపురం తీగల బంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులతో పరిస్థితిని సమీక్షించారు.కొణిజర్ల మండలం అంజనాపురం వద్ద నిమ్మవాగులో డీసీఎం వ్యాన్ పడిపోయిన ఘటనపై కూడా సునీల్ దత్ స్పందించారు. స్థానిక పోలీసులను, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు.జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున నీటిమునిగిన రహదారులను దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షాలు పడుతున్న నేపథ్యంలో మున్నేరు నదిలో వరద ఉధృతి పెరిగే అవకాశముందని, అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# మాలధారణ అంటే మనసులో మార్పుకు సంకేతం

## అయ్యప్ప మాల దీక్ష హిందూ సనాతన ధర్మానికి ప్రతీక

### దర్శన్ గురుస్వామి ఆధ్వర్యంలో 30 మంది అయ్యప్ప మాలధారణలు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం అయ్యప్ప దేవాలయంలో పండితులు , వేదమూర్తులు విజయ్ అయ్య గారు సమక్షంలో మణికంఠ సన్నిధాన ముఖ్యగురుస్వామి దర్శన్ మేస్త్రి గురుస్వామి ఆధ్వర్యంలో 30 మంది స్వాములు అయ్యప్ప మాల దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా దర్శన్ గురుస్వామి మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీక మాసంలో అయ్యప్ప మాల దీక్ష తీసుకుంటామని మాతోపాటు మరో 30 మందికి పైగా ఎప్పుడూ మాలధారణ తీసుకుంటారని,ఈ మాల ధారణ అనేది మనలో మార్పుకు సంకేతమని అన్నారు ఈ దేశంలో ఇంకా సనాతన ధర్మం కొనసాగుతుంది అంటే అందులో అయ్యప్ప మాల దీక్షలు ముఖ్యమని అన్నారు నాగర్ కర్నూల్ లో గత 24 సంవత్సరాలుగా మాలధారణ చేస్తున్నామని తెలిపారు. యువకులు పెద్ద సంఖ్యలో దీక్షలు ప్రారంభించి సనాతన ధర్మం యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలియజేయాలని సూచించారు కార్యక్రమంలో వెంకటయ్య స్వామి, గోపి స్వామి, శ్రీధర్ స్వామి, తిరుపతయ్య స్వామి, జంగిటి రాజేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# తడిసిన వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

## ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం) :** అకాల వర్షాలతో తడిసి ముద్దయిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఏఐకేఎం ఎస్ జిల్లా అధ్య క్షులు వేల్పూర్ భూమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 29 న మోపాల్ మండల కేంద్రంలో తడిసిన వరధాన్యాన్ని ఏఐకేఎం ఎస్ బృందం పరిశీలించారు. వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ఎండనక వాననక, చలినీ లెక్కచేయకుండా రైతన్నలు కష్టపడి పంటలు పండిస్తున్నారని, అకాల వర్షాల వల్ల చేతికొచ్చిన పంట చేజారి పోతుందని, రైతుల గుండె దుఃఖముతో కదులుతుందని ఆయన తెలిపారు. అన్నదాత రైతంటూ, రైతు లేనిదే రాజ్యం లేదంటూ మాటలు చెబితే రైతులకు బాధలు తీరవని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని ఆయన అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పెంచుతామని ప్రకటిస్తున్నప్పటికీ ఇంకా రోడ్లమీద వడ్లు వారబోసుకునే పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు భరోసా కల్పించవలసిన బాధ్యత పాలకులదే అని ఆయన అన్నారు. రైతులు వరి ధాన్యా న్ని ప్రైవేటు వ్యక్తులకు దళారులకు అమ్మడం వల్ల అనేక మోసాలకు గురవుతున్నారని ఆయన తెలిపారు. వరి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వడంతోపాటు, వరి ధాన్యాన్ని ఐకెపి ,సహకార సంస్థలు యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకెపి, సహకార సంఘం వాళ్లు వరి ధాన్యాన్ని కంటి రెప్పలా కాపాడేటట్లు కృషి చేయాలని ఆయన కోరారు.రైతులకు సరిపడా ట్రాలిన్లు అందజేయాలని అన్నారు. రైతులను అవస్థలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని ఆయన సూచించారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రన్న, సహాయ కార్యదర్శి ఏ చిన్నయ్య, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి బి.నరసయ్య, రైతులు మంగల్పాడ్ మల్లేష్, ర్యాప చిన్నయ్య, కుమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్టు



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం):**జల్సాలకు అలవాటు పడి డబ్బులు లేక బైక్‌లు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను 1వటౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. 1వ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని 1వ టౌన్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో వీక్లీ మార్కెట్‌లో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఇద్దరు యువకులు హెచ్‌ఎఫ్ డీలక్స్ టీఎస్ 16 ఈవీ 1553 నెంబర్ గల బైక్ వస్తుండగా వారిని ఆపి బైక్ పత్రాలు అడుగగా పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు పట్టుకొని విచారించారు. వారు హనుమాన్ నగర్ కు చెందిన గజాబారే నగేష్, న్యాల్ కల్ రోడ్డు కు చెందిన హన్మంతే మోహన్ లు గా తెలిపారన్నారు. వారు నడుపుతున్న బైక్ ను మహాలక్ష్మి హాస్పిటల్ నుండి దొంగిలించినట్టు ఒప్పుకున్నారన్నారు. వారు చెడు అలవాట్లకు బానిసై డబ్బులు లేక బైక్ దొంగతనాలు చేసి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలకు వాడుకోవచ్చనే ఉద్దేశంతో దొంగతనాలు చేస్తున్నట్టు తెలిపారన్నారు. వీరు గతంలో ప్రభుత్వ ఆసుపత్రి లో ఒక బైక్ ను దొంగతనం చేసి దానిని వినాయక నగర్ కి చెందిన షేక్ గౌస్ అనే వ్యక్తి కి విక్రయించినట్లు తెలిపారు. దొంగ బండి అని తెలిసి కూడా షేక్ గౌస్ కొనుగోలు చేశారు. అలాగే అర్య నగర్ లో ఒక టీవీఎస్ ఎక్స్ ఎల్ ను, వీక్లీ మార్కెట్ లో మరొక బైక్ ను దొంగిలించి వాటిని రైల్వే స్టేషన్ వద్ద గల చెట్ల పొదల్లో దాచినట్టు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి మూడు బైక్ లను స్వాధీనపరచుకొని, వీరితో పాటు దొంగ బైక్ ను కొన్న షేక్ గౌస్ ను కూడా పట్టుకుని అతని వద్ద నుండి కూడా బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ హెచ్ వో తెలిపారు.

# మొంథా తుఫాన్ ప్రభావం

ఖమ్మం జిల్లాలో భారీ వర్షాల హెచ్చరిక...
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ అనుదీప్
కంట్రోల్ రూమ్ ఏర్పాటు.. టోల్ ఫ్రీ నెంబర్ 1077..
సెల్.. 9603211298





ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29:(నినాదం) తుఫాన్ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్, మున్సిపల్ కమిష నర్‌తోకలిసి ఖమ్మం మున్నేరు, జలగం నగర్, బొక్కలగడ్డ తదితర ప్రాంతాలను పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖా తంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా ఖమ్మం జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. అత్యంత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు ఎవరు చేపలు పట్టడానికి వెళ్ళవద్దని కలెక్టర్ సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయ వద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ తెలిపారు. వరదలు, భారీ వర్షాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వున్నా వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077,సెల్ ఫోన్ నెంబర్ 9063211298 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# కాలనీవాసులకు అండగా నిలిచిన మెయిన్ ప్రెస్‌క్లబ్



**మధిర, అక్టోబర్ 29 (నినాదం):** బుధవారం ఉదయమే ముస్లిం కాలనీకి చేరుకొని ముస్లిం కాలనీలో వరద పరిస్థితులను పరిశీలించి సోషల్ మీడియాలో వార్తలు ప్రచురించిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్. ముస్లిం కాలనీ పరిస్థితులను సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ఆధ్వర్యంలో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కాలనీవాసులకు అండగా నిలబడి సమస్య పరిష్కారం కోసం ఆ కాలనీవాసులతోపాటు ధర్నాలో పాల్గొన్న సిపిఎం నాయకులు. మధిర-వైరా ప్రధాన రహదారిపై ముస్లిం కాలనీ ప్రజలు చేసిన ధర్నా వద్దకు మధిర టౌన్ సిఐ రమేష్, తహసిల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించిన ముస్లిం కాలనీ ప్రజలు. అధికారులు, కాలనీవాసులతో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు, అరుణ్, ప్రచార కార్యదర్శి అర్జున్, ఉప కోశాధికారి శ్రీధర్, సహాయ కార్యదర్శులు బాణాల శంకరాచారి, సభ్యులు విజయ్ కలసి సమస్య వద్దకు వెళ్లి దగ్గరుండి జెసిబి తో సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేశారు. ఈ సందర్భంగా ముస్లిం కాలనీకి చెందిన ప్రజలు కాలనీలో వరద పరిస్థితులను కాలనీలో అధికారులకు చేరవేసి సమస్య పరిష్కారం అయ్యేందుకు ఉదయం నుండి సాయంత్రం వరకు దగ్గరుండి వార్తలు సోషల్ మీడియా ద్వారా కృషిచేసిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నారాయణ స్కూల్‌లో ఉత్సాహంగా సాగిన విద్యార్థుల లీడ్ కాన్ఫరెన్స్





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం) :**నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్ బ్రాంచ్‌లోని ప్రతిభావంతులైన విద్యార్థుల నేతృత్వంలో అత్యంత విజయవంతమైన ఎస్ఎల్‌సీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎంఈవో వెంకట్ గౌడ్, ఏజీఎం శివాజీ , ఈ ఛాంప్స్ ఆర్ డి హెడ్ స్వాతి, జెడ్ సీవో అజీమా, కల్పనా, రాకేష్, గౌరవ అతిథులుగా వైస్ ప్రిన్సిపాల్స్ అక్షిత, తిరుమల పాల్గొన్నారు. విద్యార్థుల నేతృత్వంలోని ఈ సమావేశం విద్యార్థులు బాధ్యత వహించడానికి, వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి, వారి విశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ సామర్థ్యాలను హైలైట్ చేయడానికి పాఠశాల దృష్టిని ప్రదర్శించింది. ఈ సందర్భంగా ఎంఈవో వెంకట్ గౌడ్ విద్యార్థుల ప్రయత్నాలను ప్రశంసించారు, వారు రాణించడానికి ప్రోత్సహించారు. విద్యార్థులు, అధ్యాపకుల కృషి , అంకితభావం కారణంగా ఈ కార్యక్రమం గొప్ప విజయాన్ని సాధించిందన్నారు.

# ఖమ్మం డెయిరీ ఆవరణలో షట్టర్ల అద్దెకు టెండర్ల ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం):** ఖమ్మం డెయిరీ ఆవరణలో నిర్మించిన పది రూముల షట్టర్లను అద్దె ప్రాతిపదికన కేటాయిం చేందుకు ఆసక్తి గలవారు నవంబర్ 25 మధ్యాహ్నం 3 గంటలలోపు టెండర్ ఫారాలు సమర్పించాలని ఖమ్మం డెయిరీ ఉప సంచాలకులు కే. రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.షట్టర్లకు నెలసరి కనిష్ఠ అద్దె ?15,000 (18 శాతం జీఎస్టీతో కలిపి) నిర్ణయించారని తెలిపారు. టెండర్ ఫారాల ధర ?1,000, వాటిని ఖమ్మం పాలకేంద్రంలోని డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం వద్ద నుంచి స్వీకరించి పూరించి సమర్పించా లని సూచించారు.నవంబర్ 25న సాయంత్రం 4.30 గంటలకు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో టెండర్లను తెరవనున్నారు.వివరాలకు 9121160585, 9959877109 నంబర్లలో సంప్రదించవచ్చని రవికుమార్ తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ



**పాలేరు అక్టోబర్.29.( నినాదం):** బంగాళాఖాతంలో ఏర్పడిన మొం థా'తుఫాన్ ప్రభావంతో ఖమ్మం జిల్లా , పాలేరు నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం అక్టోబర్ 29,30 తేదీలలో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజలు అజాగ్రత్తగా బయట తిరగరాదని, జలాశయాలు,చెరువులు, వాగులు,వంకల పరిసర ప్రాంతాలకు వెళ్లకూడదని సూచించారు.ప్రజల భద్రత మాకెప్పుడూ ప్రధాన ప్రాధాన్యత.వర్షాలు ఎంత తీవ్రంగా ఉన్నా ప్రభుత్వ సూచనలు, అధికారుల హెచ్చరికలను ఖచ్చితంగా పాటించాలి. నీటి వనరుల సమీపంలో నివసించే కుటుంబాలు ముందస్తు చర్యలు తీసు కోవాలి.చిన్న పిల్లలు, వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తలు తీసుకోవాలి" చావా శివరామకృష్ణ పిలుపునిచ్చారు.వాగులు, వంకల దాటే రహదారులపై ప్రయాణాలు చేయకండి.మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా ఉండండి.అత్యవసర పరిస్థితులు తప్ప ఇళ్ల నుండి బయటకు రావొద్దు.విద్యుత్ తీగలు, పగిలిన స్తంభాలు,నీటి ప్రవాహాలు ఉన్న ప్రదేశాలకు దూరంగా ఉండండి.కాంగ్రెస్ పార్టీ కార్యచరణలు వర్షాల సమయంలో.వర్షాల కారణంగా ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే,స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు వెంటనే సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని శివరామకృష్ణ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు హెచ్చరికలు,జాగ్రత్తలపై అవగాహనకల్పించాలన్నారు.

# 1న ఉచిత మెడికల్ క్యాంపు

## - సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్



**ఖమ్మం, అక్టోబర్ 29(నినాదం):** బీవీక్, సీపీఎం టూటౌన్ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 1న మొదటి శనివారం మంచికంటిహాల్‌లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహి స్తున్నట్లు, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీపీఎం ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, బీవీక్ మేనేజర్ వై శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. గత 8సంవత్సరాలుగా ప్రతినెలా ఫస్ట్ శనివారం మెడికల్ క్యాంపు జరుగుతుంది అని తెలి పారు. ప్రముఖ హాస్పిటల్ ఇండస్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఈ నెల మెడికల్ క్యాంపులో ఉచితంగా వేల రూపాయలు విలువ చేసే డయాబెటిక్ కంటి నరం పరీక్షలు, మరియు కిడ్నీ సిరమ్ క్రియాటినైన్ పరీక్షలు కూడా చేస్తున్నట్లు తెలిపారు. బిపి, షుగర్ , తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు.నగరంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ సి భారవి, డాక్టర్ రాజేష్ , డాక్టర్ జెట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి , డాక్టర్ జొన్నలగడ్డ వరుణ్ , డాక్టర్ డి దినేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ గుర్రం వినీల్ , డాక్టర్ పవన్, డాక్టర్ అభినయ్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఆర్వోబీల పెండింగ్ బిల్లులు మంజూరు చేయండి

## ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను కోరిన ఎంపీ అర్వింద్ సానుకూలంగా స్పందించిన మంత్రి



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ బుధవారం హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ నిజామాబాద్ జిల్లాకు మాధవ్ నగర్, అర్సపల్లి, అడవి మామిడిపల్లి ఆర్వోబీలకు సంబంధించి గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న సుమారు 13.5 కోట్ల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి భట్టి సానుకూలంగా స్పందించి, పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదలయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎంపీ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి ఎంపీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్29 (నినాదం):** మెంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అత్యవ సరమైతే తప్ప ఇల్లు వదిలి బయటకు రావద్దని వర్షం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని.ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్ల చెంతకు వెళ్ళ వద్దన్నారు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.పడిపోయేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ప్రజలు ఎవరు ఉండకుండా సురక్షిత ప్రదేశాలలో చేరుకోవాలన్నారు "మొంథా" తుఫాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలోనిపాఠశాలలు,అంగన్వాడీలకు బుధవారం స్థానిక సెలవు. అని తెలిపారు.


# ప్రాణనష్టం వాటిళ్ళకుండా ముందస్తు చర్యలు

## ఖానాపురం హవేలీ ఎస్ఐ నాగుల్ మీరా




ఖమ్మం, అక్టోబర్ 29(నినాదం): మొంథా తుఫాను కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న సందర్భాలలో ఖమ్మం నగరంలోని విలీన గ్రామ పంచాయతీలైన అల్లిపురం కొత్తగూడెం వద్ద గల గంగమ్మతల్లి వద్ద గల వాగు రహదారి పైనుంచి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో ఖానాపురం పోలీసులు అప్రమత్తమయ్యాయి. పోలీసు ఉన్నతాధికారి ఆదేశాల మేరకు ఎస్ఐ నాగుల్ మీరా స్పందించి ఎవరు కూడా ప్రమాదానికి గురి కావద్దని భావించి పొంగిపొర్లుతున్న వాగు వద్ద తమ సిబ్బందితో స్వయంగా రాళ్లను అడ్డుగా పెట్టించి వాహనదారులకు ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకున్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన తాటి



**దమ్మపేట, అక్టోబర్ 29(నినాదం):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణరావు మంగళవారం మరణించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు బుధవారం హైదరాబాద్ కోకాపేటలో వారినివాసంలో హరిష్ రావును కలిసి పరామర్శించి సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ క్రమంలోకుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్రతిభా విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహక బహుమతులు




**మధిర, అక్టోబర్ 29 (నినాదం):** ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా 30 వేల రూపాయల బహుమతి అందుకున్న మధిర టి వి ఎం విద్యార్థి మాఘం యశ్వంత్. గత సంవత్సరం 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో చక్కని ప్రతిభ చూపిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ హైదరాబాద్ హైటెక్ సిటీ సమీపంలోని ఆవాస్ ఫంక్షన్ హాలు నందు మంగళవారం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతులమీదుగా రాష్ట్రస్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయల నగదు బహుమతులతో పాటు తెలంగాణలోని 119 నియోజకవర్గాలలో మొదటి స్థానం సాధించిన ప్రతి విద్యార్థికి 30 వేల రూపాయల నగదు బహుమతులు అందించడం జరిగింది.కార్యక్రమంలోమధిర నియోజకవర్గంలో మొదటిర్యాంకు సాధించిన మాటూరు గ్రామ వాస్తవ్యులు మాగం మల్లికార్జున్ కుమారుడు మాగం యశ్వంత్ కు ఐటీ శాఖ మంత్రి సుధీర్ బాబు చేతుల మీదుగా 30 వేల రూపాయల నగదు బహుమతిగా అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రతిభా విద్యార్థులకు నగదు పురస్కారాలు ఈ సంవత్సరం నుంచి అందిస్తామని పేర్కొంటూ చక్కని ప్రతిభ కనబరిచి పురస్కారాలు అందుకుం టున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. చక్కని ఫలితాలతో మధిర నియోజకవర్గ టాపరా నగదు పురస్కారానికి ఎంపికైన మాఘం యశ్వంత్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారి వై ప్రభాకర్, టీవీఎం పాఠశాల ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంజనీ ఫుడ్స్ లిమిటెడ్

CIN: L65910AP1983PLC004005
రిజిస్టర్డ్ ఆఫీస్: డా. బి.వి. రాజు మార్గ్, విష్ణుపూర్, దుర్గాపూర్, గరగపర్రు రోడ్, భీమవరం-534202, ప.గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్
వెబ్‌సైట్: www.anjanifoods.in, ఫోన్ నెం. 040-40334848, ఇ-మెయిల్ ఐడి: cs@freshchoice.in

**30 సెప్టెంబర్ 2025 నాటితో ముగిసిన త్రైమాసికపు & అర్ధ సంవత్సరపు స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల సారాంశం**

(సెబి ద్వారా జారీచేయబడిన అకౌంటింగ్ స్టాండర్డ్ 21ను అనుసరించి)

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | ఏకీకృత | | | | | | స్వతంత్ర | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | అర్ధసంవత్సరపు ముగింపు | అర్ధసంవత్సరపు ముగింపు | సంవత్సరపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | అర్ధసంవత్సరపు ముగింపు | అర్ధసంవత్సరపు ముగింపు | సంవత్సరపు ముగింపు |
| | | 30.09.2025 | 30.06.2025 | 30.09.2024 | 30.09.2025 | 30.09.2024 | 31.03.2025 | 30.09.2025 | 30.06.2025 | 30.09.2024 | 30.09.2025 | 30.09.2024 | 31.03.2025 |
| | | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్అయినవి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్అయినవి |
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 1541.05 | 1,540.79 | 1586.60 | 3,081.83 | 2,901.50 | 5,982.69 | 1,363.97 | 1,376.86 | 1,422.75 | 2,740.83 | 2,598.74 | 5,353.61 |
| 2. | నికర ఆదాయం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 41.85 | 36.99 | 53.29 | 78.84 | 89.48 | 176.07 | 47.16 | 46.74 | 55.79 | 93.90 | 95.18 | 192.77 |
| 3. | నికర ఆదాయం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | 12.92 | 8.07 | 53.29 | 20.99 | 89.48 | 176.07 | 18.24 | 17.82 | 55.79 | 36.06 | 95.18 | 192.77 |
| 4. | నికర ఆదాయం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్ను తరువాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | (0.33) | (2.96) | 46.87 | (3.29) | 72.83 | 133.7 | 4.47 | 7.81 | 48.29 | 12.27 | 78.34 | 149.74 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (పన్ను తరువాత) | | | | | | 0.95 | - | - | - | - | - | (0.89) |
| 6. | పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 |
| 7. | ఒక్కొక్క షేరుకు ఆదాయము (ఇపిఎస్) (అసాధారణ ఐటంల పూర్వము) | | | | | | | | | | | | |
| | (ఎ) బేసిక్ | 0.00 | 0.01 | 0.10 | 0.01 | 0.27 | 0.51 | 0.01 | 0.03 | 0.17 | 0.04 | 0.28 | 0.54 |
| | (బి) డైల్యూటెడ్ | 0.00 | 0.01 | 0.10 | 0.01 | 0.27 | 0.51 | 0.01 | 0.03 | 0.17 | 0.04 | 0.28 | 0.54 |
| 8. | ఒక్కొక్క షేరుకు ఆదాయము (ఇపిఎస్) (అసాధారణ ఐటంల తరువాత) | | | | | | | | | | | | |
| | (ఎ) బేసిక్ | 0.00 | 0.01 | 0.10 | 0.01 | 0.27 | 0.51 | 0.01 | 0.03 | 0.17 | 0.04 | 0.28 | 0.54 |
| | (బి) డైల్యూటెడ్ | 0.00 | 0.01 | 0.10 | 0.01 | 0.27 | 0.51 | 0.01 | 0.03 | 0.17 | 0.04 | 0.28 | 0.54 |

**గమనిక:**
సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద 30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సరపు ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక నమూనా యొక్క సారాంశమును స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. 30 సెప్టెంబర్, 2025 నాటి త్రైమాసిక మరియు అర్ధ సంవత్సర ముంగింపు కొరకు ఆర్థిక ఫలితాలు పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ (www.bseindia.com) పై లభ్యమగును.

ఫలితాలను వీక్షించడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

అంజనీ ఫుడ్స్ లిమిటెడ్ కొరకు
సం/-
కలిదిండి ఆదిత్య విస్సం
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 06791393

తేది: 30.10.2025
ప్రదేశం: హైదరాబాద్


# పెను విపత్తును మిగిల్చిన మొంథా తుఫాను

**రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది**
**ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం**
**పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి**
**నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం**
**సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం**
**పునరావాస కేంద్రంలో ప్రజలను**
**పరామర్శించిన చంద్రబాబు**
**ఏరియల్ సర్వే ద్వారా పరస్థితిని సమీక్షించిన సీఎం**






**కొనసీమ, అక్టోబర్29(నినాదం):** మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం. ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్చలు

**సత్వరంగా బురద, చెత్త తొలగింపు పనులు**
**విద్యుత్ వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలి**
**పాముకాటు మందుతో పాటు**
**ఔషధాలు సిద్దంగా ఉంచాలి**
**కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్‌లో**
**మంత్రి లోకేశ్ ఆదేశాలు**



**అమరావతి, అక్టోబర్29(నినాదం):** మొంథా తుఫాను దృష్ట్యా వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్‌ను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలన్నారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే ఔషధాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరకులను పంపిణీ చేయాలని తెలిపారు. వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలని నిర్దేశిరచారు. మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను అధికారులు నివేదించాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశర చేశారు.

# గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన

**రాజకీయ లబ్దికోసం జిల్లాల ఏర్పాటు**
**పరిపాలనకు అనుగుణంగా**
**మార్పులు, చేర్పులు**
**కేబినేట్ సబ్‌కమిటీ మరోమారు భేటీ**
**వివరాలు వెల్లడించిన మంత్రులు**
**అనగాని, నారాయణ, నాదెండ్ల**



**అమరావతి, అక్టోబర్29(నినాదం):**గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలని పునర్విభజించిదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. జగన్ హయాంలో రాజకీయంగా లబ్ది పొందేందుకు జిల్లాలు పునర్విభజించిదని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పరిపాలన సౌలభ్యం ఉండేలా తాము చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. పరిపాలన సక్రమంగా జరిగేలా జిల్లాలు పునర్విభజనలో మార్పులు, చేర్పులు చేశామని స్పష్టం చేశారు. సోమవారం లేదా మంగళవారం మరోసారి సమావేశమై తుది నివేదిక సిద్ధం చేసి సీఎం చంద్రబాబుకి ఇస్తామని పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపైరాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ బుధవారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. సీఎం చంద్రబాబుతో మంగళవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సీఎం చంద్రబాబు ఇచ్చిన సూచనలపై అధికారులతో మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై ఈ సమావేశంలో చర్చించామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. జిల్లాల విభజనతో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చే విధంగా ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వాటితోపాటు కమిటీలో ఉన్న మంత్రులు ఇచ్చిన సూచనలను కూడా కూలంకుషంగా చర్చించామని పేర్కొన్నారు. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజక వర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని నిర్ణయించామని అన్నారు. మరోసారి ఈ విషయంపై సమావేశమై నివేదికను రూపొందించి సీఎంకు అందజేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. అమరావతి రైతులకు ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్లపై కొందరూ అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ ఫైర్ అయ్యారు. సోషల్ మీడియాలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల పక్రియ దాదాపు తుది దశకు చేరుకుందని వివరించారు. ల్యాండ్ పూలింగ్ కింద 30,635 మంది రైతులకు 34,911.23 ఎకరాలు కేటాయించాల్సి ఉందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకూ 2,727 మంది రైతులకు 3,188 ఎకరాల్లో ఎ÷-లాట్‌ల కేటాయింపు పూర్తయిందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఇంకా 991 మంది రైతులకు 719 ఎకరాలు మాత్రమే ప్లాట్‌లు కేటాయించాల్సి ఉందని తెలిపారు. రిటర్నబుల్ ఎ÷-లాట్‌లలో ఇంకా 2501 మందికి 8441 ఎ÷-లాట్‌లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వివరించారు. వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులతో మాట్లాడి పెండింగ్ రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే నాలుగు నెలల్లో ఎ÷-లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్‌లు మొత్తం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలతో 484 మంది రైతులకు 3.15 కోట్ల కౌలు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. రైతులకు అవాస్తవాలు చెప్పి గందరగోళానికి గురి చేయొద్దని కోరారు మంత్రి నారాయణ. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే జిల్లాల పునర్వ్యవస్థీకరణ నివేదిక ఇస్తామని పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు.


# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి ఆకురాతి సునీత ...రుణగ్రహీత, 2. శ్రీ ఆకురాతి సుధాకర్ ....సహ-రుణగ్రహీత, భర్త ఎ. సుధాకర్, నివాసం: మెయిన్ స్కూల్ వీధి, పెదపుటేడు, నెల్లూరు జిల్లా - 524317. రుణ ఖాతా నెంబు. AP/NLR/NLOR/A000000760. | 20-06-2025 రూ. 18,64,381/- | 24-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్, బుచ్చిరెడ్డిపాలెం రెవెన్యూ మండలం, బుచ్చిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, ప్రస్తుతం బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ ఏరియా వద్ద వవ్వేరు మజారా, బుచ్చిరెడ్డిపాలెం పట్టణం, సర్వే నెం. 370/1ఎ, 5వ వార్డ్, 5వ బ్లాక్, కంసాలి వీధి, పాత అసెస్‌మెంట్ నెం. 547, కొత్త అసెస్‌మెంట్ నం: 800, ఇంటి స్థలం మొదలైన వాటి డోర్ నెం: బి5-1-3 (ఆస్తి పన్ను రసీదు ప్రకారం డోర్ నెం: 4-200) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కుదుముల చంద్రశేఖరయ్య ఇల్లు మరియు చెన్నమశెట్టి కాంచనమ్మ ఇల్లు మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: షెడ్యూల్‌లోని ఇల్లు మరియు చెన్నమశెట్టి కాంచనమ్మ ఇల్లు మధ్య ఉమ్మడి గోడ, తూర్పు: ప్రభుత్వ భూమి, పడమర: రాజ వీధి. ఈ సరిహద్దుల్లో 9 అంకణాలు 36 చ॥అ॥లు లేదా 76 చ॥గ॥లు లేదా 63.55 చ॥మీ॥ల స్థలం, 250 చ॥అ॥ల నిర్మాణం 147 చ॥అ॥ల ఎసిసి షీట్ల నిర్మాణం, దీనికి ఇక్కడ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్, హెచ్ఎస్‌సి నెం. 3241101001185 సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్ మొదలైనవి, మరియు దానికి సంబంధించిన అన్ని సౌలభ్య హక్కులతో పాటు. | | |
| 2 | 1. శ్రీ ఎం మణి తండ్రి వై. వరదయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి వై ధనలక్ష్మి భర్త వై. మణి ....సహ-రుణగ్రహీత, నివాసం: మెదవాడ, శ్రీరంగరాజపుం, చిత్తూరు జిల్లా - 517167. రుణ ఖాతా నెంబు. AP/CTR/CHTR/A000000115. | 17-06-2025 రూ. 14,86,261/- | 27-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, కార్వేటినగరం సబ్ డివిజన్, శ్రీరంగరాజపురం మండలం, చిన్న తయ్యూరు గ్రామం, మేడవాడ హెచ్/డబ్ల్యు గ్రామకంతం, సర్వే నెం 201-13లో ఉన్న 174 చ॥గ॥లు విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలం ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: ఎ. చిన్నక్క ఇల్లు, తూర్పు: సిసి రోడ్, పడమర: సి. రోజా ఇల్లు. | | |
| 3 | 1. శ్రీమతి తోట కిరణ్ కుమార్ తండ్రి టి. నాగరాజులు ...రుణగ్రహీత, 2. శ్రీమతి తోట కిరణ్ దివ్య తండ్రి తోటి కిరణ్ కుమార్ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 1-20, ఎగువ మేడవాడ హెచ్‌డబ్ల్యు శ్రీరంగరాజపుం, చిత్తూరు జిల్లా - 517167. రుణ ఖాతా నెంబు. AP/NLR/TPTI/A000000488. | 24-06-2025 రూ. 8,08,935/- | 27-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటినగరం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, ఎస్.ఆర్. పురం మండలం, మేడవాడ గ్రామపంచాయతీ, యేగువ మేడవాడ గ్రామం, చిత్తూరు జిల్లా, సర్వే నెం: 201-13, అసెస్‌మెంట్ నెం: 112, కరెంట్ సర్వీస్ మీటర్ నెం: 5343118000401 గల ఖాళీ స్థలం మరియు గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎం. శ్రీను ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు, తూర్పు: టి. సురేష్ ఇల్లు, పడమర: సిసి రోడ్డు. ఈ సరిహద్దుల్లో ఖాళీ స్థలంలో ఉన్న సర్వే నెం: 201-13లో 151.11 చ॥గ॥లు లేదా 1360 చ॥అ॥లు. | | |
| 4 | 1. శ్రీమతి ఎస్. యమున తండ్రి వి. శంకర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి వి. శంకర్ తండ్రి ఎం. వెంకటేషన్ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2-60, తుమ్మింద, గూడుపల్లె, చిత్తూరు జిల్లా - 517132. రుణ ఖాతా నెంబు. AP/CTR/CHTR/A000000265. | 23-06-2025 రూ. 10,00,030/- | 25-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, చిత్తూరు ఉప జిల్లా మరియు చిత్తూరు మండలం, తుమ్మింద గ్రామపంచాయతీ మరియు తుమ్మింద గ్రామ ఖాతాలు గ్రామకంతం, సర్వే నెం. 188-1, ఆ స్థలంలో ఉన్న డి.నెం. 2-60 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: స్వామి దాస్ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: వీధి, తూర్పు: వీధి, పడమర: మణి ఖాళీ స్థలం. కొలతలు: తూర్పు-పడమర 47 అడుగులు లేదా 14.335 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 22 అడుగులు లేదా 6.710 మీటర్లు, 1034 చ॥అ॥లు లేదా 114.88 చ॥గ॥ల స్థలం, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి - 1034 చ॥అ॥లు, మొదటి అంతస్తు ఆర్‌సిసి -1034 చ॥అ॥లు. | | |
| 5 | 1. శ్రీమతి వి. సరంజని కేరాఫ్ జి. యోగేష్ కుమార్ ...రుణగ్రహీత, 2. శ్రీ జి. యోగేష్ కుమార్ తండ్రి జి. సుబ్రమణ్యం ....సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి వి. సరోజమ్మ భర్త గోవిందయ్య ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 4-76, ఎర్రచెరువుపల్లె హెచ్/డబ్ల్యు, పూతలపట్టు, చిత్తూరు జిల్లా - 517124. ఇంకా ఇక్కడ కూడా: నివాసం: ఇంటి నెం. 2-14-1, వల్లివేడు హెచ్/ఓ, చిత్తూరు జిల్లా - 517152. రుణ ఖాతా నెంబు. AP/NLR/TPTI/A000000214. | 24-06-2025 రూ. 6,76,878/- | 27-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల ఉప జిల్లా, చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, యెర్రచెరువుపల్లి గ్రామం, గ్రామకంతం సర్వే నెం: 291-1ఎ, అసెస్‌మెంట్ నెం: 156, ఆ స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం డోర్ నెం. 4-76 యావదాస్తి సరిహద్దులు: ఉత్తరం: జి. సరస్వతి ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: జి. మధుసూధన్ ఇల్లు, పడమర: జి. రెడ్డెమ్మ ఇల్లు. కొలతలు: తూర్పు-పడమర: 62 అడుగులు లేదా 18.89 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 32 అడుగులు లేదా 9.75 మీటర్లు, 1984 చ॥అ॥లు లేదా 220.44 చ॥గ॥ల విస్తీర్ణంలో పూర్తిగా మరియు ఆ స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం. కొలతలు: తూర్పు-పడమర: 55 అడుగులు లేదా 16.74 మెట్లు, ఉత్తర-దక్షిణం: 25 అడుగులు లేదా 7.62 మీటర్లు, 1375 చ॥అ॥ల విస్తీర్ణము మరియు ఆ భవనంకు అమర్చిన తలుపులు, తలుపు ఫ్రేములు, విద్యుత్ సేవ, ఇనుప వస్తువు, చెక్క వస్తువు, పై అంతస్తు, గోడలు, పంచాయతీ నీటి కుళాయి, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం. 5111407000697 పూర్తిగా మరియు అక్కడ అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లను నిర్మించడం. | | |
| 6 | 1. శ్రీమతి పి. ఇంద్ర భర్త పి. క్రాంతి కుమార్ ...రుణగ్రహీత, 2. శ్రీ పి. క్రాంతి కుమార్ ....సహ-రుణగ్రహీత తండ్రి పి. మురగయ్య, నివాసం: డి.నెం. 2-22, హరిజనవాడ, పూతలపట్టు, చిత్తూరు జిల్లా - 517124. రుణ ఖాతా నెంబు. AP/CTR/CHTR/A000000148. | 22-05-2025 రూ. 10,37,758/- | 25-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, చిత్తూరు గ్రామీణ ఉప జిల్లా, చిత్తూరు, తవణంపల్లి మండలం, పుణ్యసముద్రం గ్రామపంచాయతీ, పుణ్యసముద్రం గ్రామ ఖాతాలు, పుణ్యసముద్రం సర్వే నెం. 39/6, ఆ స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పవనమ్మ ఇల్లు మరియు స్థలం, పడమర: మురగేశన్ ఇల్లు, ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: వినాయకం ఇల్లు. కొలతలు: తూర్పు-పడమర: 22 అడుగులు లేదా 6.71 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 28 అడుగులు లేదా 8.54 మీటర్లు, 616 చ॥అ॥లు లేదా 68.44 చ॥గ॥ల విస్తీర్ణము, స్థలం పూర్తిగా మరియు ఆ స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి భవనము 577.5 చ॥అ॥లు. | | |
| 7 | 1. శ్రీ పి. ఎలుమలై తండ్రి పి. కృష్ణప్ప ...రుణగ్రహీత, 2. శ్రీమతి పి. సునీత భర్త పి. ఎలుమలై ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 4-6, సి.ఆర్. కండిగ, గంగాధర, నెల్లూరు, చిత్తూరు జిల్లా - 517125. రుణ ఖాతా నెంబు. AP/NLR/TPTI/A000000398. | 15-05-2025 రూ. 4,42,922/- | 25-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, చిత్తూరు రూరల్, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గంగాధర్ నెల్లూరు మండలం, గంగాధర్ నెల్లూరు, గ్రామపంచాయతీ, గంగాధర్ నెల్లూరు గ్రామం, సర్వే నెం. 316, ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: శ్రీ దేవి ఇల్లు, పడమర: ఝాన్సీ ఇల్లు, ఉత్తరం: ఇతరుల ఖాళీ స్థలం, దక్షిణం: సి.సి. రోడ్డు. వీటిలో సరిహద్దులు: తూర్పు-పడమర: 17 అడుగులు లేదా 5.18 మీటర్లు, ఉత్తర-దక్షిణం: 33 అడుగులు లేదా 10.06 మీటర్లు, వీటితో కొలతలు 561 చ॥అ॥లు లేదా 62.33 చ॥గ॥ల స్థలం, దానిలో అన్ని సౌలభ్య హక్కులతో. | | |
| 8 | 1. శ్రీమతి వి. ప్రకాస్ తండ్రి వి. వడివేలు ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఎం. రుమావతి కేరాఫ్ వి. ప్రకాష్ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 5-59, రాశిమారెడ్డిపల్లి, ఆత్మకూర్, నెల్లూరు జిల్లా - 517419. రుణ ఖాతా నెంబు. AP/NLR/TPTI/A000000486. | 24-06-2025 రూ. 10,05,908/- | 25-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, చిత్తూరు రూరల్ సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీస్, చిత్తూరు జిల్లా పరిషత్, గంగాధర్ నెల్లూరు మండలం, ఆత్మకూర్ గ్రామపంచాయతీ, మూర్తినాయనపల్లి గ్రామం, చిత్తూరు జిల్లా, సర్వే నెం. 117-19, ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వీధి, దక్షిణం: అబెలా దక్షిణం, తూర్పు: భూచక్ర భూమి, పడమర: సుగుణ ఇల్లు. ఈ సరిహద్దులలో 161.88 చ॥గ॥ల ఖాళీ స్థలం మరియు సర్వే నెం. 117-19లో ఉన్న అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా కరెంటు సర్వీస్ మీటర్‌ను కలిగి ఉంది, అందులోని అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 30.10.2025 (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# తుఫాన్‌తో విద్యుత్, రవాణాకు తీవ్ర నష్టం

**సత్వర చర్యలతో విద్యుత్ పునరుద్ధరణ**

**అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్న**


**అమలాపురం, అక్టోబర్29(నినాదం):** మొంథా తుపాను తీవ్రత ఊహించినంతగా లేకపోయినప్పటికీ విద్యుత్తు సరఫరా, రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈదురు గాలుల వల్ల కోనసీమ జిల్లావ్యాప్తంగా 300 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వాటి పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై నేలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి రాకపోకలు పునరుద్ధరించినట్టు చెప్పారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలు యథావిధిగా సాగించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు నిర్వహించి 10,150 మందికి ఆశ్రయం కల్పించినట్టు చెప్పారు. వీరిలో కుటుంబానికి రూ.3 వేల చొప్పున, ఒంటరి సభ్యులకు రూ.1000 చొప్పున పరిహారం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గత ఐదు రోజులుగా సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు, చేనేత కార్మికులకు కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు చెప్పారు. సమావేశంలో మొంథా తుపాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి.విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎంపీ జి.హరీష్ మాధుర్, ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, నిమ్మకాయల చినరాజప్ప, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు, డీఆర్‌వో కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్‌లకు ముందే పేర్ల జాబితా సిద్ధం

**మొంథా పేరును సూచించిన థాయిలాండ్**

**అమరావతి, అక్టోబర్29(నినాదం):** మొంథా.. తుఫాను కారణంగా ఏపీ అతలాకుతలం అవుతోంది. ఇప్పటికే తీరం దాటిన తుఫాను క్రమంగా బలహీనపడుతోంది. తాజా తుఫానుకు థాయ్‌లాండ్ దేశం మొంథా అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. హిందూ మహాసముద్రం ఉత్తర భాగంలో జనించే తుఫాన్లకు మొత్తం 13 దేశాలు పేర్లు పెడుతుంటాయి. ఇందుకోసం ముందస్తుగానే పేర్లతో కూడిన జాబితాను రెడీ చేశాయి. తుఫాన్లు, వాటి ప్రభావాలు, జరిగిన నష్టం తదితర విషయాలను పక్కాగా ముదింపు వేసి, సమాచారం సేకరించి పెట్టుకునేందుకు వీలుగా శాస్త్రవేత్తలు తుఫాన్లకు పేర్లు పెట్టే సంప్రదాయానికి తెరతీశారు. అయితే, తుఫాను తీవ్రతకు, దానికి పెట్టే పేరుకు ఎలాంటి సంబంధం ఉండదు. కేవలం వాటిని ఓ క్రమపద్ధతిలో గుర్తించి, అవసరమైన సమయాల్లో అలర్టులు జారీ చేసేందుకు వీలుగా పేర్లను కేటాయిస్తారు. తుఫాన్లకు పేర్లు నిర్ణయించే పక్రియను భారత వాతావరణ శాఖ పర్యవేక్షిస్తుంది. తుఫాన్లకు పెట్టాల్సిన పేర్లను ఆయా దేశాలు ముందుగానే నిర్ణయిస్తాయి. వీటితో కూడిన జాబితా ఎల్లప్పుడూ రెడీగానే ఉంటుంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, థాయ్‌లాండ్.. ఇలా హిందూమహా సముద్ర ప్రాంతంలోని 13 దేశాలు ఈ పేర్లను నిర్ణయిస్తాయి. లిస్టులోని పేర్లను క్రమపద్ధతిలో తుఫాన్లకు కేటాయిస్తారు. బంగాళాఖాతం లేదా అరేబియా సముద్రంలో వాయుగుండం మొదలై గాలుల వేగం గంటకు 62 కిలోమీటర్లకు చేరినప్పుడు భారత వాతావరణ శాఖ.. జాబితాలోని తదుపరి పేరును ముందుగా అనుకున్న ప్రకారం కేటాయిస్తుంది. ఆ తరువాత వచ్చే తుఫానుకు లిస్టులోని తరువాతి పేరును ప్రకటిస్తారు. ఇక తుఫాన్ పేర్ల లిస్టు ప్రకారం, ఉత్తర హిందూ మహాసముద్ర ప్రాంతంలో (బంగాళాఖాతం, అరేబియా సముద్రం) భవిష్యత్తులో వచ్చే తుఫానుకు సెన్యార్ అని పేరు పెడతారు. ఈ పేరును యూఏఈ నిర్ణయించింది. ఒకసారి వాడిన పేరును మరోసారి వినియోగించరు. మొంథా తుఫాను బంగాళాఖాతంలో మొదలైంది. తొలుత అల్పపీడనంగా మొదలై, క్రమంగా బలం పుంజుకుని తీవ్ర తుఫానుగా మారింది. ఏపీ తీరంవైపు దూసుకొస్తుందని, 28న తీరాన్ని తాకుతుందని భారత వాతావరణ శాఖ ముందే ప్రకటించింది. ఈ మేరకు ఎప్పటికప్పుడు ప్రమాద తీవ్రతను బట్టి హెచ్చరికలను జారీ చేసింది.

# శ్రీశైలం ఘాట్‌రోడ్డులో విరిగిపడ్డ భారీ కొండచరియలు



**శ్రీశైలం, అక్టోబర్29(నినాదం):** మొంథా తుఫాను ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వర్షాలకు నదులు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. తాజాగా భారీ వర్షాలకు శ్రీశైలం ఘాట్‌రోడ్డులో భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. తుఫాను ప్రభావంతో శ్రీశైలంలో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. ఈ వర్షానికి డ్యామ్ ఘాట్ రోడ్డుపై భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. అప్రమత్తమైన పోలీసులు జేసీబీ సాయంతో రోడ్డుపై పడిన బండరాళ్లను తొలగిస్తున్నారు. మరోవైపు లింగాలగట్టు చెక్ పోస్ట్ వద్ద వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది.

# ఓటర్ల జాబితా సవరణలు అవసరమే !



ఎడిటోరియల్

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్టం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ధి చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చు కోవడం లేదు. బీహార్‌ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దు మారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగు బాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్ధరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయి నట్లుగా..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్‌గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచార యావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రక టించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగించాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల ప్రక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది.అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివ రాలు నిగ్గుతేల్చే ఎస్ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చ డమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవ సరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది. ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిష నర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్ఐఆర్ ప్రక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళ నాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. సర్ ప్రక్రియ సక్రమంగా సాగడానికి, పారదర్శకంగా జరగడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలి.

# యాజమాన్య హక్కులను కోర్టు ధృవీకరించలేదు

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 29 (నినాదం):** 100 కోట్ల ప్రభుత్వ ఆస్తుల ఆస్తులపై కోర్టు ఎవరికి యాజమాన్య హక్కులు ధ్రువీకరించలేదని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణ నడిబొడ్డున దాదాపు 100 కోట్ల మున్సిపల్ ఆస్తులను అక్రమంగా అనుభవిస్తున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని చట్ట ప్రకారంగా ముందుకెళ్తామని అన్నారు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

బాధ్యతగల పౌరుడిగా భూ ఆక్రమణాను వెలుగులోకి తీసుకువచ్చినఅన్నారు కిబాల పత్రం 1975 వరకు ఎందుకుసమర్పించలేదని ప్రశ్నించారు.2008 నుండి యాజమాన్య హక్కుల కోసం సివిల్ కోర్టుకు ఎందుకు వెళ్లలేదన్నారు ప్రభుత్వ ఆస్తులు సంరక్షించడం పౌరుడిగా నా బాధ్యత అన్నారురాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులు సంరక్షిస్తుందన్నారు రూ.100 కోట్ల విలువైన ఆస్తిని మున్సిపల్ స్వాధీనం చేసుకోవాలన్నారు.పెట్రోల్, డీసెల్, కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం సర్వే నంబర్ 138 లో 20 గుంటల స్థల వివాదం పై మున్సిపల్ వేసిన బాలే వీరేశం సబ్ కమిటీకి కూడాకి బాల సమర్పించలేదన్నారు .యాజమాన్య హక్కులను న్యాయస్థానంలో ధృవీకరించుకోలేదన్నారు దారం వీర మల్లయ్య వారసులు యాజమాన్య హక్కుల కోసం కోర్టులో ఏనాడు దావా వేయలేదన్నారు మున్సిపాలిటీ చేసిన తీర్మానం 140 రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందనీ, కోర్టు పేర్కొందన్నారు తను వేసిన రిట్ లకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, మున్సిపల్ తీర్మానం రద్దు చేశారనడం అక్షరాల తప్పన్నారు 2004లో జీఆర్ దేశాయ్ చైర్మన్‌గా ఉన్నప్పుడు పెట్రోల్, డీసెల్, కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం ఇచ్చిన స్థలము మినహా మిగిలిన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కౌన్సెల్ తీర్మానం చేశారన్నారు 1952 లో డాక్యుమెంట్ భూ కేటాయింపు అమలు చేసినట్లు చెబుతుండగా1958 పత్రంగా గుర్తించారు. అప్పుడు కూడా జిరాక్స్ మాత్రమే సమర్పించారన్నారు.పెట్రోల్, డీజిల్, కిరోసిన్ బంక్ ఏర్పాటు కోసం మాత్రమే భూ కేటాయింపు చేశారన్నారు యాజమాన్య హక్కులు సివిల్ కోర్టులో తేల్చుకోవాలని కోర్టు సూచించిందన్నారు.బాధ్యత గల పౌరుడిగా, ప్రభుత్వ స్థలం రూ.100 కోట్ల విలువ చేసే ఆస్తిని స్వాధీనం చేసుకొనుటకు చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరానన్నారు మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోనీ, ప్రజా అవసరాలకు ఉపయోగించాలన్నారు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం, ఆక్రమణలను తొలగించడానికి సీఎం రేవంత్ రెడ్డి గారు హైదరాబాద్ లో హైడ్రా ఏర్పాటు చేశారన్నారు .యాజమాన్య హక్కుల నిర్ధారణ చేసేది హై కోర్టు కాదని, సివిల్ కోర్టుకు వెళ్లని కోర్టు సూచించిందన్నారు.హైడ్రా పరిధిని జిల్లాలకు విస్తరించాలని చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురి అవుతున్నాయని గతంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినన్నారు చెరువులు,కుంటల అక్రమాలతో మత్సకారుల ఉపాధి కరువవుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళానన్నారు కోర్టు మున్సిపల్ చర్యలు చేపట్టేంత వరకు కొనసాగవచ్చని మాత్రమే పేర్కొందన్నారు ఏ న్యాయస్థానం కూడా భూ ఆక్రమణదారులు యాజమాన్య హక్కులను నిర్ధారించలేదన్నారు రోడ్డు వెడల్పు చేయాలంటే నియమ నిబంధనలు పాటించాలని కోర్టు చెబుతోందన్నారు.

మున్సిపల్ చట్టపరమైన చర్యలు చేపట్టే వరకు యధావిధిగా ఉండాలని పేర్కొంది, కానీ కోర్టు మున్సిపల్ అధికారాలను నియంత్రించలేదన్నారు పెట్రోల్, డీసెల్, కిరోసిన్ పంపు కోసం మినహాఇతర వినియోగించడం చట్ట విరుద్ధమన్నారు పిటిషనర్ రిట్‌లో రెవెన్యూ రికార్డులలో పహానీలో దారం వీరమల్లయ్య కబ్జాలో ఉన్నారు.. కానీ పట్టాదారు కాలమ్‌లో పేరు నమోదు చేయలేదు అని పేర్కొన్నారని కోర్టు స్పష్టం చేసింద న్నారు యాజమాన్య హక్కులు లేవని భావించి నప్పుడు కబ్జాలో కొనసాగడం అనైతికం కాదా అని ప్రశ్నించారు. కిబాలా ద్వారా హక్కులు పొందామని చెబుతున్న వారు 1975పైకి కిబాల తెరపైకి రాక పోవటం.. అనుమానాలకు తావిస్తోందన్నారు కిబాల ద్వారా భూమి పొందామని చెబుతున్నవారు సభ్య సమాజానికి, వాస్తవాలు చెప్పాలన్నారు భూ వివాదం ఈనాటిది కాదు..1964 నుండి భూ వివాదం కొనసాగుతోందన్నారు.బాధ్యత గల పౌరుడిగా, ప్రజల అనుమానాలు తొలగించాల్సిన బాధ్యత మంచాల కృష్ణపై ఉందన్నారు యాజమాన్య హక్కులు మున్సిపాలిటీ కి ఉన్నాయి కాబట్టి చట్టపరంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు .దారం వీరమల్లయ్య జీవిత కాలంలోకి బాలఎందుకు సమర్పించలేకపోయారు. దీంతోకి బాల సృష్టించబడ్డది అని అనుమానాలకు బలం చేకూరిందన్నారు. కి బాల పెట్రోల్, డీజిల్ కిరోసిన్ కాకుండా ఇతర వినియోగాలకు ఉపయోగించడంచట్ట విరుద్ధమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతమైన ప్రభుత్వం.. అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకోవటానికి వెనకాడదన్నారుఇంతకాలం ఈ భూ ఆక్రమణ నా దృష్టికి తీసుకురాలేదన్నారు.

ఇటీవల కాలం నాదృష్టికి రావడంతో ప్రమాదకరంగా ఉన్న జనరేటర్ తొలగించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళానరు.ప్రజాప్రతినిధిగా ఆక్రమణ దారులు ఎంతటి వారయినా ప్రభుత్వం వెనకడుగు వేయదన్నారు .ప్రభుత్వ ఆస్తులు కాపాడడంలో నేను ఎప్పుడూ వెనకడుగు వేయలేదన్నారు. ముఖ్యముగా దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడిన అన్నారు ధరూర్‌లో ప్రభుత్వ ఆస్తులు కాపాడిన తృప్తి ఉంది ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించారన్నారు నాలుగు దశాబ్దాల ప్రజాజీవితంలో ప్రభుత్వ ఆస్తులు కాపాడిన అనే సంతృప్తి మిగిలిందన్నారు నేను ప్రజా పక్షం..ప్రజల సమస్యలు ప్రజల దృష్టికి తీసుకెళ్లడం నా బాధ్యతగా భావిస్తునఅన్నారు.

యాజమాన్య హక్కులు లేకుండా..నిబంధనలు ఉల్లంఘించిన ఆక్రమ ణదారులను తొలగించాలనీ ఒక బాధ్యతగల పౌరుడిగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో నిత్యావసరాల పంపిణీ

**ముందస్తు చర్యలతో నష్టాన్ని తగ్గించగలిగాం**
**ఇదే పద్దతిలో నష్టాన్ని అంచనా వేసి ముందుకు సాగాలి**
**మంత్రులు, అధికారులతో సిఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్**





**అమరావతి,అక్టోబర్29(నినాదం):** తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సంచులు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుపాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాం తాల్లో చేపటాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు. సమర్థంగా వ్యవ హరించి నష్ట నివారణ చర్యలు చేపట్టాం. సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు అందరం టీమ్‌గా పనిచేశాం. కష్టకాలంలో బాధితుల కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు. మరో 2రోజులు ఇలానే పనిచేస్తే.. మరింత ఊరట ఇవ్వగలం. మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలన్నారు. ప్రభుత్వం ఏం చేసిందో చెబుతూ సమస్యలు ఉంటే అడిగి తెలుసు కోవాలి. వివిధ విభాగాల్లో నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక అందించాలి. తుపానును నివారించలేం.. ముందు జాగ్రత్తలతో చాలా వరకు నష్టాన్ని నివారిం చగలిగాం. కలెక్టర్లు, అధికారులు రియల్ టైమ్ సమాచారం తెప్పించుకున్నారు. ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పని చేశారు. చెట్లు కూలినా, విద్యుత్ తీగలు తెగిపడినా యుద్ధ ప్రాతిపదికనతొలగించారు.మున్సిపాలిటీల్లో డ్రెయి న్ల శుభ్రం వల్ల ముంపు బారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందు బాటులో ఉంచాం. ఇవాళ మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడు తుంది. తుపాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందు బాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కలుగు తుంది.మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగిం దని చంద్రబాబు తెలిపారు. ఇకపోతే మొంథా తుఫాన్ కారణంగా ఇళ్లు విడిచి పునరావాస కేంద్రాలకు చేరిన కుటుంబాలకు రూ.3వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొంథా సైక్లోన్ స్పెషల్ స్కేల్ ఆఫ్ అసిస్టెన్స్‌గా ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అం దిస్తోంది. ఈ మేరకు స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# తీరప్రాంతాల్లో విపరీతమైన ఈదురుగాలులు

## రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం

### అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు

విశాఖపట్టణం, (నినాదం): మొంథా తుఫాన్ ప్రభావంతో విశాఖ తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో విశాఖలో వర్షం మొదలైంది. మొంథా తుఫాను బలహీనపడి.. తీవ్ర అల్పపీ డనంగా మారింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలిగే వరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనకాపల్లిలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాకు భారీ వర్షాలు పడే సూచనలు చేయడంతో అనకాపల్లి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే 62 బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శివపురం, లింగాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. మొంథా తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతం నీట మునిగింది. కాలనీలోకి వెళ్లే రహదారులు మొత్తం జలమయం అయ్యాయి. తుఫాన్ ప్రభావం, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. అధికారులు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం, ఆహారం, మందులు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగింపు పై త్వరితగతిన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లో కురుస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ తీవ్రత, తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. మొంథా తుఫాను నేపథ్యంలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. మంగళవారం రాత్రి నుండి వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వేయడంతో మండలంలో లబ్బర్తి, దూసరపాము,కింద్రరోడ్ వయ్యాడు తదితర ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కోరడంతో మండలంలో విద్యుత్తుకు 12గంటలుగా అంతరాయం ఏర్పడింది. రహ దారికి అడ్డంగా కూలిన వృక్షాలను యుద్ధ ప్రాతిపతికన తొలగించా లని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వర రావు, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్,ఎస్సై శివకుమార్ ఆదేశించారు. మండలంలోని వనకరాయి గ్రామంలో పెద్ద చింతచెట్టు మేకలు కళ్ళంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మేక మృతిచెందగా మిగతా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల వెళ్లే రహదారిలో కరెంట్ స్తంభాలపై చెట్లు కూడడంతో విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే పనిలో నిమగమయ్యారు. భారీ వర్షాలకు ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల, మాతంగి లబ్బర్తి అనంతగిరి వాగులు పొంగి ప్రవహించడంతో అటుగా వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పూర్తిగా వరదలు తగ్గేవరకు ప్రజలు రాకపోకలు సాగించరా దని అధికారులు ప్రజలను కోరారు.మండలంలోని ప్రత్తి, వరి,పొగాకు పంటలు ఈదురు గాలులకు పలుచోట్ల నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు వాగులను అధికారులు పర్యవేక్షించి వాగులుఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదని సూచించారు. వాగుల వద్ద అధికారులు పహర కాశారు. రానున్న రెండురోజులు తుఫాను ప్రభా వంతో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వద్దులు చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ప్రజలు రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# అవినీతి అనకొండలు

(27 అక్టోబర్ - 02 నవంబర్ : "విజిలెన్స్ అవగాహన వారోత్సవాల" సందర్భంగా)



నైతికత నేతి బీరలో నెయ్యిగా మారుతూ..
నీతి నిజాయితీ అక్కర్లేని అనాథ అవుతూ..
పారదర్శకతను పాతాళాన పాతరేస్తూ..
జవాబుదారీతన్ని జలగలా పట్టి పీడిస్తూ..
భావ కాలుష్య కంపుకు వెదజల్లుతూ..
సత్ప్రవర్తనను బలహీనతగా భావిస్తూ..
అవినీతి అనకొండలు కండలు పెంచుతూ..
అక్రమాల చెదలు సంపదను భోంచేస్తూ..
లంచావతారులు స్వైరవిహారాలు చేస్తూ..
అమ్యామ్యాలతో ఆకాశహర్మ్యాలు నిర్మిస్తూ..
దేశ శ్రేయస్సు, సమగ్రతకు తూట్లు పొడుస్తూ..
బండల్ని సహితం ఆసాంతం భోంచేస్తూ..
భరతమాత ఒడిని అవహేళన చేస్తూ..
నీతిమాలిన మానవజాతి చెడు పురుగులు..
తాగిన అమ్మ రొమ్మునే కాలుతో తన్నుతూ..
సమాజ ప్రగతి నిరోధకులై దాడి చేస్తూ..
అవినీతి కట్టల పాములను పెంచి పోషిస్తూ..
మూడు ముడుపులు ఆరు అక్రమాలతో..
తన గోతిని తానే తవ్వుకుంటూ..
తను కూర్చున్న కొమ్మను తానే
నరుక్కుంటున్నాడు
అన్నీ తెలిసిన అవివేక అక్రమార్క
నర(క)పుంగవుడు !
ప్రతి ఒక్కరు అసలైన 'భారతీయుడై'
భరతమాతకు నైతిక హరిత చీరలు కడుతూ..
అవినీతి రహిత సుభిక్ష భారతాన్ని శ్వాసిస్తూ..
భారతావనిలో సుస్థిరాభివృద్ధి వర్ధిల్లాలని..
సుఖశాంతులకు కట్టాలి పట్టాభిషేకాలు !

మధుపాళీ
9949700037

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు


**ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలి**
**కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం పవన్**



**అమరావతి,అక్టోబర్29(నినాదం):**మొంథా తుపానుప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఏపీ డిప్యూటీ సీం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. తుపాను బలహీన పడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయిని.. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

# లిక్కర్ ఆదాయంపైనే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆధారపడిందా?

## లిక్కర్ మాఫియా, బెల్ట్ షాపులపై హామీ నీటి మూటలవుతున్న రేవంత్ మాటలు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి రావడానికి ముందు రాష్ట్రంలో విస్తరించిన లిక్కర్ మాఫియాను అరికడతామని, గ్రామగ్రామాన విస్తరించిన బెల్టు షాపులను తొలగిస్తామని పదే పదే హామీ ఇచ్చారు. ముఖ్యంగా, బెల్టు షాపుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేస్తూ, మహిళా ఓటర్ల మద్దతు పొందారు. అయితే, ఎన్నికల తర్వాత పరిస్థితులు మారినట్టు కనిపిస్తున్నాయి.

తాజాగా జరిగిన మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ, మరియు ఆ టెండర్లలో భారీ సంఖ్యలో దరఖాస్తులు రావడం (ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో మహిళలు కూడా పెద్దసంఖ్యలో పాల్గొనడం), ప్రభుత్వానికి లిక్కర్ ఆదాయంపై ఉన్న ఆధారపడటాన్ని స్పష్టం చేస్తోంది. బెల్టు షాపుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవడానికి బదులుగా, లిక్కర్ టెండర్లు యధావిధిగా నిర్వహించడం, ఎన్నికల ముందు ఇచ్చిన మాటలు కాలా గర్భంలో కలిసినట్లేనా, లేదా కేవలం నీటి మూటలేనా అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో, ప్రతిపక్షాలలో బలంగా వినిపిస్తున్నాయి. ఈ వైరుధ్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల విశ్వసనీయతపైనే సందేహాలను లేవనెత్తుతోంది.

**లిక్కర్ లేనిదే అభివృద్ధి లేదా?**
**తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ప్రశ్నలు**

రాష్ట్రంలో అభివృద్ధి చెందాలంటే, సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే లిక్కర్ టెండర్లు నడవాల్సిందేనా? అనే భయంకరమైన ప్రశ్న ఇప్పుడు తలెత్తింది. లిక్కర్ ద్వారా వచ్చే ఆదాయం లేకపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయా? ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందా? అంటే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ లిక్కర్ ఆదాయంపైనే ఆధారపడి ఉందా అనే అనుమానాలు బలపడుతున్నాయి.

తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఎందుకు దిగజారింది? అనే ప్రశ్నకు సమాధానం కోసం ప్రస్తుత ప్రభుత్వం, గత కేసీఆర్ (BRS) ప్రభుత్వాల వైపు వేళ్లు చూపిస్తున్నారు. గత ప్రభుత్వంలో అంచనాలు మించి తీసుకున్న అప్పులు, భారీ ప్రాజెక్టుల నిర్వహణలో పారదర్శకత లోపించడం వంటివి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుదేలు చేశాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కొత్త ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడం, ఉచిత పథకాలపై మరింత భారం వేయడం వలన పరిస్థితి మరింత జటిలమవుతోందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆర్థిక అస్థిరతకు కెసిఆర్ ప్రాబ్లమా రేవంత్ రెడ్డి ప్రాబ్లమా అనే చర్చ కంటే, సరైన ఆర్థిక నిర్వహణ లోపించడం అనే అంశమే ప్రధానంగా కనిపిస్తోంది.

**ఉచిత పథకాలే రాష్ట్రాన్ని దివాలా తీశాయా? సంక్షేమంపై సమాధానం ఏది?**

రాష్ట్రంలో ఉచిత పథకాల అమలు, ఆరు గ్యారెంటీలతో పాటు గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల భారం వల్లే రాష్ట్రం ఆర్థిక దివాలా అంచున ఉందని కొందరు విమర్శిస్తున్నారు. "ఉచిత పథకాలే రాష్ట్రాన్ని శ్రీలంకలా మారుస్తున్నాయి" అనే వాదన బలంగా ఉంది.

మరి, ఉచిత పథకాలు లేకపోతే రాష్ట్రంలో అభివృద్ధి ఎలా జరిగేది? సంక్షేమం లేకపోతే సామాజిక న్యాయం ఎలా జరిగేది? అనే ప్రశ్న కూడా అంతే ముఖ్యమైనది. సంక్షేమం మరియు అభివృద్ధి మధ్య సమతుల్యతను పాటించడంలో పాలకులు విఫలమయ్యారనేది ప్రధాన విమర్శ. ఉచిత పథకాలను పూర్తిగా రద్దు చేయకుండా, వాటిని ఆదాయాన్ని పెంచే (%=వజవఅబవ +వఅవతీఠ్‌ఱశీఅ%) మరియు అప్పులను తగ్గించే విధానాలతో సమన్వయం చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందనేది ఆర్థిక వేత్తల అభిప్రాయం. లిక్కర్ లేనిదే సంక్షేమ పథకాలు లేనట్లేనా అనే ఆందోళన బలంగా మారింది.

**భవిష్యత్తుపై భయం: శ్రీలంక, నేపాల్ తరహా సంక్షోభం తప్పదా?**

ప్రస్తుత ఆర్థిక విధానాలు, అప్పులు పెరుగుదల మరియు ఆదాయ వనరుల కోసం మద్యంపై అధిక ఆధారపడటం కొనసాగితే, తెలంగాణ రాష్ట్రం కూడా శ్రీలంక లేదా బంగ్లాదేశ్ వంటి తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనే దేశాల పరిస్థితిని ఊహించుకోవాల్సి వస్తుందేమో అనే భయం ప్రజల్లో నెలకొంది. ఈ ఆర్థిక భారాన్ని ప్రజలపై మోపుతూ పోతే, రాష్ట్రం తాకట్టు పెట్టక తప్పదా అనే ఆందోళన కూడా ఈ భయాన్ని పెంచుతోంది.

ప్రజా సంక్షేమం కోసం అని చెప్పి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమై, ప్రజలపై ఆర్థిక భారం మోపితే, చివరకు తెలంగాణ ప్రజలు తిరుగుబాటు చేయక తప్పదేమో అనే తీవ్రమైన అభిప్రాయం వ్యక్తమవుతోంది. అవినీతి, అప్పులు, రాజకీయ సంక్షోభం కారణంగా నేపాల్ లో జరిగిన చరిత్ర తరహాలో, ప్రజలు ప్రభుత్వ విధానాలపై విశ్వాసం కోల్పోయి, పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసే చరిత్ర తెలంగాణలో కూడా పునరావృతం అవుతుందా అనేది రాబోయే కాలంలో ఆర్థిక క్రమశిక్షణ, పాలనా పారదర్శకతపై ఆధారపడి ఉంటుంది.



**వెంక గారి భూమయ్య,**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

# వరి రైతులను నిండా ముంచేసిన తుఫాన్

## పంటపై ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి

## ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్న రైతులు



**విజయవాడ,(నినాదం):**మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలులు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాప ట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వరుసగా వర్షం కురుస్తుండంతో పంటపై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్ప డింది. కళ్ల ముందే పంట నాశనం అవుతుండడంతో రైతులు ఆవేదన చెందు తున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటినట్టు వాపోతు న్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంథా తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. నదీ పరీవాహక ప్రాంతాలలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అన్నారు. పునరావాస కేంద్రాలు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, బుడమేరు ప్రస్తుతం కంట్రోల్లో ఉందని జిల్లా కలెక్టర్ లక్ష్మీ చెప్పారు. 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో గుంటూరు జల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు. భారీ వర్షాలకు ఈదురుగాలులు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు.



# సాహిత్యంలో చెరగని ముద్ర శేషేంద్రుదే...





### నవ్య కవిత్వ అభివ్యక్తి సంస్కర్త : జి.లక్ష్మీనరసయ్య

### శేషేంద్రశర్మ ప్రతి రచనలోను సామాజిక అభ్యుదయ స్ఫూర్తి కనిపిస్తుంది...
: తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు

### కవిత్వంలో తనదైన ప్రత్యేక ముద్రగల కవి శేషేంద్ర...
:తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు





**హైదరాబాద్,(నినాదం):**తెలుగు కవిత్వంలోఅనేక ప్రక్రియల్లో రచనలు చేసినప్పటికీ వచన కవిత్వమే ఆయనకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిందనీ, నవ్య కవిత్వంలో గొప్ప సంస్కర్త గుంటూరు శేషేంద్రశర్మ అనీ ప్రముఖ సాహిత్యవిమర్శకులు జి.లక్ష్మీనరసయ్య వ్యాఖ్యానించారు. గుంటూరు శేషేంద్రశర్మ స్మారకోపన్యాసంలో భాగంగా హెచ్‌సియులో తెలుగు శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జి.లక్ష్మీనరసయ్య ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహిస్తూ గుంటూరు శేషేంద్రశర్మ ప్రతి రచనలోను సామాజిక అభ్యుదయ స్ఫూర్తి కనిపిస్తుందని అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడానిక శేషేంద్ర శర్మ కవిత్వం రాశారని ఆయన అన్నారు. ప్రధాన వక్త జి.లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ఆయనకు వచన కవిత్వం బాగా పేరుతెచ్చిందనీ, శేషేంద్ర అభివ్యక్తిలో, వస్తుశిల్పాల్లో నవ్యతను తీసుకొచ్చిన వాడని తద్వారా తెలుగు కవితాసంస్కర్తగా సాహిత్యంలో నిలిచాడని, పదునైన అభివ్యక్తినీ శేషేంద్రశర్మ ప్రవేశపెట్టారని వివరించారు. శేషేంద్ర శర్మ శైలిని ఆయన తర్వాత వచ్చిన అనేకమంది అనుసరించారని ఆయన అన్నారు. సంస్కృత, ఆంధ్ర ఆంగ్ల భాషల్లో విశేషమైన పాండిత్యం ఉన్న శేషేంద్ర శర్మ తనదైన ముద్రవేశారని తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. తెలుగు శాఖ ఆచార్యులు ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య వారిజారాణి,ఆచార్య వంగరి త్రివేణి, డాక్టర్ భూక్య తిరుపతి, డాక్టర్ బి.భుజంగ రెడ్డి, డాక్టర్ పి. విజయ కుమార్, డా.బాశెట్టి లత, డా.డి.విజయకుమారి, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.









## చెవి నొప్పి తగ్గేందుకు సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు...

చెవి ఇన్‌ఫెక్షన్ లేదా చెవిలో నొప్పి, ఇతర చెవి సమస్యలు సాధారణంగా చాలా మందికి తరచూ వస్తూనే ఉంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఉన్నవారిలో, ఆహారపు అలర్జీలు ఉన్నా, పోషకాల లోపం, చెవి లోపల అంతర్గత గాయాలు అయినప్పుడు, వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నప్పుడు సహజంగానే కొందరికి చెవి సమస్యలు వస్తాయి. కొందరికి చెవుల్లో నుంచి ద్రవం బయటకు వచ్చి నొప్పి ఇంకా ఎక్కువగా ఉంటుంది. దీంతో తీవ్రమైన ఇబ్బందిగా అనిపిస్తుంది. కొందరికి కేవలం ఒక చెవిలోనే ఈ సమస్యలు వస్తాయి, మరికొందరికి రెండు చెవుల్లోనూ ఇలా అవుతుంది. చిన్నారుల్లో చెవి సమస్యలు తరచూ వస్తుంటాయి. అయితే ఈ సమస్య ఎవరికి వచ్చినా సరే అందుకు కొన్ని ఇంటి చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిని పాటించడం వల్ల అన్ని రకాల చెవి సమస్యల నుంచి బయట పడవచ్చు. చెవి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఉప్పు, వెల్లుల్లి..**

చెవి ఇన్‌ఫెక్షన్, చెవి నొప్పిని తగ్గించేందుకు ఉప్పు బాగా పనిచేస్తుంది. కొద్దిగా ఉప్పును తీసుకుని పెనంపై వేడి చేసి దాన్ని వస్త్రంలో చుట్టి దాంతో నొప్పి ఉన్న చెవిపై 5 నుంచి 10 నిమిషాల పాటు కాపడం పెట్టాలి. ఇలా రోజుకు 2 నుంచి 3 సార్లు చేస్తుంటే చెవిలో ఉండే ద్రవం బయటకు వస్తుంది. నొప్పి, వాపు తగ్గిపోతాయి. ఇన్‌ఫెక్షన్ నుంచి బయట పడవచ్చు. ఇలా తగ్గే వరకు చేయవచ్చు. అలాగే చెవి సమస్యలను తగ్గించేందుకు వెల్లుల్లి కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. రెండు వెల్లుల్లి రెబ్బలు, రెండు లవంగాలను తీసుకొని ఒక టేబుల్ టీస్పూన్ నువ్వుల నూనెలో బాగా వేడి చేయాలి. అనంతరం ఆ నూనెను వడబోసి దాన్ని నొప్పిగా ఉన్న చెవిలో రెండు చుక్కల చొప్పున వేయాలి. దీని వల్ల తక్షణమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుంటే చెవి ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గిపోతుంది.

**తులసి ఆకులు..**

తులసి ఆకులకు ఆయుర్వేదంలో ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. వీటిల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇవి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. తులసి ఆకులను దంచి రసం తీసి దాన్ని చెవిలో రెండు చుక్కల చొప్పున వేయాలి. దీని వల్ల నొప్పి నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకుల రసాన్ని కొబ్బరినూనెలో కలిపి ఆ మిశ్రమంలో కాటన్ బాల్ ముంచి దాని సహాయంతో చెవి లోపల, చెవి అంచు చుట్టూ, చెవి వెనుక సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా చేస్తుంటే చెవి ఇన్‌ఫెక్షన్ తగ్గిపోతుంది. అదేవిధంగా చెవి సమస్యలను తగ్గించేందుకు యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక భాగం ఆపిల్ సైడర్ వెనిగర్ ను సమానమైన నీరు లేదా ఆల్కహాల్ తో కలపాలి. ఈ ద్రావణంలో కాటన్ బాల్ వేసి ఆ కాటన్ బాల్ ను చెవిలో ఐదు నిమిషాలపాటు పెట్టడం వల్ల చెవి నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతోపాటు ఇన్‌ఫెక్షన్ కూడా తగ్గుతుంది.

# మార్కెట్

## మళ్లీ పెరిగిన బంగారం ధర

గత మూడు రోజులుగా కొండదిగుతూ వస్తున్న బంగారం ధరలు ఇవాళ స్వల్పంగా పెరిగాయి. బుధవారం ఉదయం ట్రేడింగ్‌లో తులంపై గరిష్ఠంగా రూ.700 పెరిగింది. దీంతో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన పది గ్రాముల ధర రూ.760 పెరిగి రూ.1,21,580కి చేరింది. 22 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.700 పెరిగి రూ.1,11,450గా నమోదైంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,730గా, 22 క్యారెట్ల పది గ్రాముల పుత్తడి ధర రూ.1,11,600గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1.60 లక్షల వద్ద కొనసాగుతోంది. కాగా, గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4 వేల డాలర్ల దిగువకు పడిపోవడంతోపాటు అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో దేశీయంగా ధరలు భారీగా తగ్గిన విషయం తెలిసిందే. మంగళవారం దేశీయంగా తులం బంగారంపై ఏకంగా రూ.4వేలు తగ్గింది. గత రెండు రోజుల్లో గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ ధర 200 డాలర్లకు పైగా తగ్గడంతో 3,887 డాలర్లకు పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా పసిడి ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

**880 మెట్రిక్ టన్నులకు...**

ఈ ఏడాది సెప్టెంబర్ ఆఖరునాటికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దగ్గరున్న బంగారం నిల్వ లు 880 మెట్రిక్ టన్నులకు చేరాయి. గడిచిన ఏడాది కాలంలో 25.45 మెట్రిక్ టన్నులు పెరిగినట్టు మంగళవారం 2025 ఏప్రిల్-సెప్టెంబర్ విదేశీ మారకపు నిల్వల నిర్వహణపై విడుదలైన ఆర్బీఐ అర్ధ వార్షిక నివేదిక తెలియజేసింది. గత ఏడాది సెప్టెంబర్ ఆఖర్లో ఆర్బీఐ వద్ద 854.73 మెట్రిక్ టన్నులుగా ఉన్న పసిడి నిల్వలు.. ఈ ఏడాది సెప్టెంబర్ చివరినాటికి 880.18 మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇందులో 575.82 మెట్రిక్ టన్నులు దేశీ యంగానే ఉండగా, మిగతా వాటిని విదేశాల్లో ఆర్బీఐ నిల్వ చేసింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటి ల్మెంట్స్ వద్ద 290.37 మెట్రిక్ టన్నులుండగా, 13.99 మెట్రిక్ టన్నులు గోల్డ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. ఈ సెప్టెంబర్ 30 నాటికి ఆర్బీఐ ఫారెక్స్ నిల్వల్లో బంగారం వాటా 13.92 శాతంగా ఉన్నది.



## 1 నుంచి మారనున్న బ్యాంక్, క్రెడిట్ కార్డ్ రూల్స్...

నవంబర్‌లో ఆర్థికపరంగా కొన్ని ముఖ్యమైన మార్పులు రాబోతున్నాయి. కేంద్రం తీసుకొచ్చిన బ్యాంకింగ్ సవరణ చట్టం కారణంగా బ్యాంక్ ఖాతా నామినీలకు సంబంధించి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. వీటితో పాటు క్రెడిట్ కార్డ్ రూల్స్, కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన కొన్ని డెడ్‌లైన్స్ కూడా ఈ నెలలోనే ముగియనున్నాయి. ఆ వివరాలు ఇవీ..

**నలుగురు నామినీలు...** బ్యాంకు ఖాతాలు, లాకర్లు ఉన్న వారికి ఇప్పటిదాకా ఒక్కరినే నామినీగా పేర్కొనే అవకాశం ఉండేది. ఇకపై నలుగురిని నామినీగా ఉంచే వీలుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనలు నవంబరు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దీనివల్ల ఖాతాదారుడి మరణానంతరం డబ్బు విషయంలో వారసత్వ గొడవలు, చట్టపరమైన సమస్యలూ తగ్గుతాయి. నలుగురు నామినీల వల్ల లాభాల కోసం..

**ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్‌రూల్స్...** ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు వాడేవారికి అలర్ట్! ఎడ్యుకేషన్ ఫీజు చెల్లింపులు, వాలెట్ లోడింగ్‌కు సంబంధించి నవంబర్ 1 నుంచి కొత్త ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. క్రెడ్, చెక్, మొబిక్విక్ వంటి థర్డ్ పార్టీ యాప్స్ ఉపయోగించి చేసే ఎడ్యుకేషన్ ఫీజు చెల్లింపులపై ఇకపై 1 శాతం ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీ వెబ్‌సైట్లు, పీఓఎస్ మెషీన్ల వద్ద చేసే చెల్లింపులకు ఈ ఫీజు వర్తించదు. వాలెట్‌లో రూ.వెయ్యికి మించి చేసే లావాదేవీలకు 1 శాతం ఫీజు వర్తిస్తుంది.

**యూపీఎస్ డెడ్‌లైన్...** నేషనల్ పెన్షన్ సిస్టమ్ నుంచి యూనిఫైడ్ పెన్షన్ సిస్టమ్‌కు మారేందుకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన గడువు నవంబర్ 30తో ముగియనుంది. వాస్తవానికి సెప్టెంబర్ 30 వరకు మాత్రమే తొలుత ఈ గడువు ఇచ్చారు. దాన్ని మరో రెండు నెలలు పొడిగిస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది.



**లైఫ్ సర్టిఫికెట్...**పెన్షన్ పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు నవంబర్ 1 నుంచి 30లోపు లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. పెన్షన్ అందుకొనే వ్యక్తులు తాము జీవించి ఉన్నట్లు ఈ పత్రాన్ని సమర్పించాలి. ఏటా ఈ ప్రక్రియ కొనసాగుతుంది. 80 ఏళ్లు దాటిన వ్యక్తులకు అక్టోబర్ 1 నుంచే ఈ ప్రక్రియ ప్రారంభమైంది.

**సిలిండర్ ధర...** నవంబర్ 1న ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లోనూ మార్పు రానుంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు వీటి ధరలను సవరిస్తుంటాయి. అయితే, గత కొన్ని నెలలుగా గృహ వినియోగ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పూ లేనప్పటికీ.. వాణిజ్య సిలిండర్ ధరలో మాత్రం హెచ్చుతగ్గులు కనిపించాయి.

## అమెజాన్ లేఆఫ్స్.. భారత్‌లో 1000 మందిపై ఎఫెక్ట్!




ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ తన గ్లోబల్ లేఆఫ్‌లలో భాగంగా భారత్‌లో 800-1000 మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉంది. అమెజాన్ తన కార్పొరేట్ విభాగంలో ప్రపంచవ్యాప్తంగా 14,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా భారత్‌లోనూ ఆ మేర తొలగింపులు చేపట్ట నుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా ఫైనాన్స్, మార్కెటింగ్, మానవ వనరులు, టెక్ విభాగంలో ఈ తొలగింపులు ఉండొచ్చని పేర్కొన్నా యి. ఏఐపై వెచ్చించడాన్ని కంపెనీ వేగవంతం చేసిన నేపథ్యంలో ఉద్యోగులపై వ్యయాలను తగ్గించుకునే ఉద్దేశంతో అమెజాన్ 14 వేల కార్పొరేట్ ఉద్యోగాల ను తొలగించాలని నిర్ణయించింది. తొలుత ఈ సంఖ్య 30 వేలు అంటూ వార్తలు వచ్చాయి. తొలగించిన ఉద్యోగులకు కంపెనీలోనే కొత్త ఉద్యోగావకాశాన్ని వెతుక్కునేందుకు 90 రోజుల సమయం ఇస్తామని వెల్లడించింది. కొత్త ఉద్యోగాన్ని వెతుక్కోని వారికి /ఈ సదుపాయాన్ని వాడుకోవడం ఇష్టం లేని వారికి సెవరెన్స్ పే, అవుట్ ప్లేస్‌మెంట్ సేవలు, ఆరోగ్య బీమా ప్రయోజనాల రూపేణా కంపెనీ నుంచి సహకా రం అందుతుందని తెలిపింది. అమెజాన్ కార్పొరేట్ విభాగంలో 3,50,000 మంది పనిచేస్తున్నారు. ఇందులో సుమారు 4% మందిని తొలగించేందుకు తాజాగా అమెజాన్ నిర్ణయం తీసుకుంది.

**అప్పట్లో 500 మంది...**

అమెజాన్ సీఈఓగా ఆండీ జస్సీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కంపెనీలో లేఆఫ్‌ల పర్వం కొనసాగుతున్నాయి. ముఖ్యంగా జనరేటివ్ ఏఐ వల్ల రాబోయే కొన్నేళ్లలో తమ కార్పొరేట్ సిబ్బంది సంఖ్య తగ్గొచ్చని ఆయనే స్వయంగా వెల్లడించారు. 2023 మార్చిలో గ్లోబల్‌గా 9,000 మందిని అమెజాన్ తొలగించింది. అక్కడికి రెండు నెలల తర్వాత మరో 18,000తో కలిపి మొత్తంగా ఆ ఏడాది 27 వేల మందిని ఉద్యోగాల నుంచి అమెజాన్ తప్పించింది. 2023లో చేపట్టిన 9 వేల మంది తొలగింపులో భాగంగా భారత్ నుంచి 500 మంది ఉద్యోగాలు కోల్పోయారు.

## లాభాల్లో ముగిసిన సూచీలు.. 26వేల ఎగువకు నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో సూచీలు రాణించాయి. భారత్‌తో త్వరలో వాణిజ్య ఒప్పందం ఖరారు కానుందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలూ పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ముఖ్యంగా మెటల్, ప్రైవేట్ బ్యాంకింగ్, ఎనర్జీ, ఫార్మా రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఇంట్రాడేలో 85 వేల మార్కు దాటగా.. నిఫ్టీ 26 వేల ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 84,663.68 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,628.16) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్ ప్రధానంగా లాభపడ్డాయి. బీఈఎల్, ఎటెర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.48 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మళ్లీ 4 వేల డాలర్ల ఎగువకు చేరింది. ప్రస్తుతం 4027 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## జోరుగా ఐఫోన్ అమ్మకాలు

### యాపిల్ కంపెనీ విలువ 4 ట్రిలియన్ డాలర్లు



యాపిల్ సంస్థ దూసుకెళ్తున్నది. తాజాగా ఆ కంపెనీ మార్కెట్ విలువ 4 ట్రిలియన్ల డాలర్లు దాటింది. కొత్త ఐఫోన్ మోడల్స్ అమ్మకాల జోరు పెరగడంతో.. యాపిల్ కంపెనీ షేర్లు కూడా దూసుకెళ్తున్నాయి. యాపిల్ కంపెనీ చరిత్రలో 4 ట్రిలియన్ మార్కెట్ వాల్యూను చేరుకోవడం ఇదే తొలిసారి. ఆ మైలురాయి అందుకున్న మూడవ టెకీ కంపెనీగా యాపిల్ సంస్థ నిలిచింది. గతంలో ఈ రికార్డు అందుకున్న కంపెనీల్లో మైక్రోసాఫ్ట్, నిదియా ఉన్నాయి. సెప్టెంబర్ 9వ తేదీన కొత్తగా రిలీజైన ఐఫోన్ల అమ్మకాల వేగం పెరగడంతో యాపిల్ కంపెనీ షేర్లు అప్పటి నుంచి 13 శాతం వృద్ధి సాధించాయి. దీంతో స్టాక్ మార్కెట్ పాజిటివ్‌గా ముందుకెళ్తున్నది. బుధవారం ఉదయం యాపిల్ కంపెనీ షేర్లు 0.4 శాతం పెరిగాయి. గడిచిన జూలైలో మైక్రోసాఫ్ట్ సంస్థ కూడా 4 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువ అందుకున్నది. ఆ కంపెనీ షేర్లు రెండు శాతం పెరిగాయి. ఐఫోన్ 17 సిరీస్‌కు డిమాండ్ అధికంగా ఉండడంతో.. ఆ కంపెనీ షేర్లు దూసుకెళ్తున్నాయి.

## ఫేస్‌బుక్ తరహాలో వాట్సప్‌లోనూ కవర్‌ఫొటో

ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ వినియోగదారులకు మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ఫేస్‌బుక్, లింక్డన్‌లో మాదిరిగా ప్రొఫైల్ కవర్ ఫొటో సెట్ చేసుకునే అవకాశం ఇవ్వడానికి సన్నాహాలు చేస్తోంది. ఇప్పటివరకు ఈ సదుపాయం వాట్సప్ బిజినెస్ అకౌంట్స్‌లో మాత్రమే అందుబాటులో ఉండేది. ఇప్పుడు సాధారణ వినియోగదారులందరికీ ఈ ఫీచర్ ఇవ్వాలని సంస్థ ప్రయత్నిస్తోంది. ప్రొఫైల్ కస్టమైజేషన్‌ను మరింత విస్తరించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుతం ఈ ఫీచర్ అభివృద్ధి దశలో ఉంది. వినియోగదారులకు అందుబాటులోకి రావడానికి కొంత సమయం పట్టొచ్చని సమాచారం. ఈ కొత్త ఫీచర్‌తో వినియోగదా రులు తమ ప్రొఫైల్ సెట్టింగ్స్ నుంచి ఒక ఫొటోను ఎంచుకుని కవర్ ఇమేజ్‌గా సెట్ చేసుకోవచ్చని వాబీటా తన బ్లాగ్ పోస్ట్‌లో తెలిపింది. ప్రొఫైల్ పేజీ పైభాగంలో ఈ ఫొటో కనిపిస్తుందని పేర్కొంది. ఈ ఫీచర్ ఫేస్‌బుక్, లింక్డిన్ ప్లాట్‌ఫాంల్లో కనిపించే కవర్ ఫొటో తరహాలో ఉంటుంది. అలాగే వాట్సప్ ఈ ఫీచర్‌కు ప్రత్యేకమైన ప్రైవసీ సెట్టింగ్‌ను కూడా ప్రవేశపెట్టనుంది. దీంతో కవర్ ఫొటోను ఎవరు చూడాలనేది నియంత్రించుకోవచ్చు. ప్రస్తుతం Everyone, My Contacts, Nobody ఆప్షన్లు టెస్టింగ్‌లో ఉన్నాయి. Everyoneను ఎంపిక చేసుకుంటే కవర్ ఫొటోను అందరూ చూడొచ్చు. My Contacts ఆప్షన్ ద్వారా మీ ఫోన్లోని కాంటాక్ట్స్ మాత్రమే చూడగలరు. Nobody ఎంపిక చేసుకుంటే మీ కవర్ ఫొటో మీరు తప్ప ఎవరూ చూడలేరు.

## వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**అల్వాల్, అక్టోబర్ 29 (నినాదం):** మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవ స్థానంలో స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను మంగళవారం ఎండో మెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో లెక్కించగా 3,78,278( మూడు లక్షల డే బ్బైనిమిది వేల రెండువందల డేబ్బైనిమిది రూపాయలు మాత్రమే) 68 రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి, ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసివెంకట రమణా చార్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు.సానాధి శంకర్,హేమంత్ కుమార్,వి.రవీంద్ర రెడ్డి, వి ఆగొండ చారి, సురేష్ కుమార్ సింగ్, కె సంజయ్ కుమార్, రత్నాకర్ రావ్ , భక్తులు గాంధీ.రత్నమాల, రత్న మాణిక్యం, కామేశ్వర రావు,సుధీర్,లక్ష్మణ్, ప్రతిభ, బి లలిత , శేషరత్నం,సునీత,స్వప్న,జ్యోతి,ఖాష్మభీ, నారాయణమ్మ ,కె వి ఎస్ ప్రసాద్, సుబ్బారావ్ , లక్ష్మీ,చింతల రాజు ,సరోజ, సుజాత,బిందు, లలిత, గిరీష్ పద్మావతి, తదితర భక్తులు పాల్గొన్నారు.

## చిట్టిగిద్ద బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడిగా రాంచందర్



**వికారాబాద్, అక్టోబర్ 29(నినాదం):** జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామ బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని బుధవారం ఎన్నుకొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా బక్కని రామచందర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేవెళ్ల జయపాల్ రెడ్డి, అయ్యగాల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బ్యాగరీ అనంతయ్య, కార్యదర్శులుగా మర్మారి రమేష్, తరుణ్ కుమార్, ఉపాధ్యక్షునిగా దాసరి సందీప్, అధికార ప్రతినిధిగా అయ్యగాల నవీన్ ,యువజన విభాగం అధ్యక్షునిగా దాసరి ప్రదీప్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా బక్కని శ్రీకాంత్, బిసి సెల్ అధ్యక్షునిగా ప్రశాంత్ , మైనారిటీ సెల్ అధ్యక్షునిగా ఆసిఫ్ లను ఎన్నుకొన్నారు. చిటిగిద్ద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా కార్యాచరణ ఉంటుందని ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎండగాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిటిగిద్ద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి మరియు జడ్పిటీసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని కమిటీ సభ్యులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నవాబుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సిల్వరీ గోవర్ధన్ ,విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం మండల నాయకులు శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర రెడ్డి నగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



**పటాన్‌చెరు. అక్టోబర్ 29 (నినాదం):** రామచంద్రాపురం డివిజన్‌లో రామచంద్రారెడ్డి నగర్ కాలనీ లో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ కృష్ణవేణి,ఏఈ దివ్య,ఎలక్ట్రిసిటీ ఏఈ తిరుపతమ్మ,జలమండలి డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నాయక్. అధికారులతో కలిసి కాలనీ లో బస్తీ దర్శన్ కార్యక్రమం నిర్వహించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశం కాలనీ లో డ్రైనేజీ సమస్య యొక్క పరిష్కారం,అలాగే ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారి బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా కాలనీ లో ఎక్కడైనా కరెంటు పోల్స్,కరెంటు వైర్లు కిందకు ఉన్న వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం,అలాగే జిహెచ్ఎంసి డిపార్ట్మెంట్ ద్వారా వర్షపు నీరు మళ్లించడానికి జరుగుతున్న ఓపెన్ డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వారితో స్థానిక కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించండి

**జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రచారం**

**పాదయాత్రలతో ఓటర్ల దగ్గరకు నేతలు**

**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు నేతృత్వంలో మాస్ క్యాంపెయిన్..**

**పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**అల్వాల్, అక్టోబర్ 29 (నినాదం):** జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రచారాన్ని ముమ్మరం చేసింది. నియోజకవర్గంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు నేతృత్వంలో 'మాస్ కాంపెయిన్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నేతలు ప్రతి ఓటరునూ కలుసుకుని ఓట్లు అభ్యర్థించేలా పాదయాత్రలు ఘనంగా నిర్వహించారు.ఎన్ రామచంద్రరావు ఎర్రగడ్డ డివిజన్‌లో పాదయాత్రలో పాల్గొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడలో, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ బోరబండ డివిజన్ రాజ్ నగర్‌లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సహా సీనియర్ పార్టీ నేతలు పాల్గొని విజయవంతం చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తీవ్ర విమర్శలు.ఈ సందర్భంగా నేతలు మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన విధానాలపై మండిపడ్డారు. ఇప్పటివరకు బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు అవకాశం కల్పించారని, ఈసారి బీజేపీకి అవకాశం ఇస్తే జూబ్లిహిల్స్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు.పదేండ్లు బీఆర్ఎస్, రెండేండ్లుగా కాంగ్రెస్ జూబ్లిహిల్స్ నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గడపగడపకూ తిరుగుతూ ఓటర్లకు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలను వివరించారు. ఆరు గ్యారంటీలు సహా ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు.

**ఎంఐఎం, కాంగ్రెస్ పొత్తుపై మండిపాటు**

అభ్యర్థిని నిలబెట్టకుండా కాంగ్రెస్‌తో ఎంఐఎం లోపాయికారీ ఒప్పందంపై మండిపడ్డారు. అధికారంలో ఎవరు ఉంటే వారితో కలిసిపోతూ హైదరాబాద్ అభివృద్ధిని ఎంఐఎం అడ్డుకుంటుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్, ఎంఐఎం అనైతిక పొత్తుతో ఎదురయ్యే సమస్యలను వివరించారు.రౌడీషీటర్లను ప్రోత్సహిస్తూ, కబ్జాలకు పాల్పడే వ్యక్తులకు ఈ రెండు పార్టీలు కొమ్ముకాస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల పోటీలో లేకుండానే జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో పెత్తనం అంతా ఎంఐఎం చేస్తుందని ఆరోపించారు.

**అభివృద్ధి హామీలతో బిజెపిని గెలిపించాలని విజ్ఞప్తి**

నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గుండాయిజం, కబ్జాలు, రౌడీషీటర్ల నుంచి రక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సహకారంతో జూబ్లిహిల్స్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు.రోడ్డు, విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం.. అవసరమైన చోట బస్తీ దవాఖానాల ఏర్పాటు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్స్ ఏర్పాటు చేస్తామని ప్రజలకు వివరించారు. ప్రజల కష్టాలు, ఇబ్బందులు ఆరా తీస్తూ కమలం గుర్తుకు ఓటు వేసి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ నేతలు ప్రచారం చేశారు. బీజేపీకి ఓటు వేసి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# పరభాష కంటే మాతృభాషే ముద్దు





**గీతం జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో వేగా కన్వేయర్స్ ఎండీ శ్రీనివాస్ గరిమెళ్ల**

**పటాన్‌చెరు. అక్టోబర్. 29(నినాదం):** రుద్రారం గీతం యూనివర్సిటీలో గీతం జాతీయ సదస్సు స్థానిక భాషలలో ఆవిష్కరణ, శాస్త్రీయ ప్రసంగాన్ని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, మాతృభాషలో వ్యక్తీకరించే ఆలోచనలు తరచుగా లోతైన అర్థాన్ని, సృజనాత్మకతను కలిగి ఉంటాయని వేగా కన్వేయర్స్ అండ్ ఆటోమేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ గరిమెళ్ల అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో నిర్వహిస్తున్న మూడు రోజుల ద్విభాషా జాతీయ సదస్సు 'ఫ్రాంటియర్ టెక్నాలజీల పరివర్తన ప్రభావం: పునరుత్పాదక శక్తి, శక్తి సమీకరణ, భూతాపం'ను బుధవారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ)లోని భారతీయ భాషాభివృద్ధి, పోషణకు మద్దతు (వీఏఏఎన్ఐ లేదా వానీ) పథకం సౌజన్యంతో దీనిని ఏర్పాటు చేయనున్నారు. గీతంలోని సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) దార్శనికతకు అనుగుణంగా, కృత్రిమ మేధస్సు, ఐవోటీ, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి ప్రధాన సాంకేతికతలపై తెలుగులో చర్చలు జరుగుతున్నాయి. సభను ఉద్దేశించి శ్రీనివాస్ గరిమెళ్ల ప్రసంగిస్తూ, మనం ఆంగ్లంలో మాత్రమే కలలు కనకూడదు లేదా ఆవిష్కరణలు చేయకూడదు అని హితబోధ చేశారు. ఆంగ్లంపై ఆధారపడకుండా అభివృద్ధి చెందిన పలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు, భారతీయ శాస్త్రవేత్తలను పేర్లను ఆయన ఉటంకించారు. ఆవిష్కరణలను పెంపొందించడానికి తెలుగులో ఆలోచించి వ్యక్తపరచాలని విద్యార్థులు, పరిశోధకులను ఆయన ప్రోత్సహించారు. పునరుత్పాదక ఇంధన రంగంలో భారతదేశం యొక్క పురోగతిని గరిమెళ్ల ప్రధానం ప్రస్తావిస్తూ, దేశం యొక్క పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 2030 నాటికి ప్రస్తుత 180 - 200ల నుంచి 500 గిగావాట్లకు చేరుకుంటుందని, వాహనాలన్నీ 2040 నాటికి స్థిరమైన శక్తితో పనిచేస్తాయని అంచనా వేశారు.

సభాధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి మాట్లాడుతూ, ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు నిర్వహించడానికి గీతంను ఎంపిక చేసినందుకు ఏఐసీటీఈకి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రత్యామ్నాయ ఇంధనంలో భారతదేశం సాధించిన పురోగతిని, గుజరాత్ లో రాబోయే ప్రపంచంలోనే అతిపెద్ద సౌర విద్యుత్ ప్లాంటు, పవన, విద్యుత్ వాహన సాంకేతి కతలకు పెరుగుతున్న ప్రాముఖ్యతను ఆయన విశదీకరించారు. దక్షిణ కొరియా సహకారంతో గీతం నిర్వహిస్తున్న పవన శక్తిపై పరిశోధనలు, సాధించిన పురోగతిని ప్రొఫెసర్ శాస్త్రి వివరించారు. తొలుత, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్ మూడు రోజుల సదస్సు లక్ష్యాలను వివరించారు. సదస్సు సమన్వయకర్త డాక్టర్ హేమరాజు పొల్లాయి స్వాగతోపన్యాసం చేయగా, సహ-సమన్వయకర్త డాక్టర్ మల్లేశ్వరి కరణం వందన సమర్పణ చేశారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ప్రముఖ వక్తలు పలువురు కీలకోపన్యాసాలు చేస్తుండగా, పలువురు ఔత్సాహిక పరిశోధనా స్కాలర్లు పరిశోధనా పత్రాలను సమర్పిస్తున్నారు.

## మొంథా తుఫానుతో అప్రమత్తంగా ఉండాలి

**స్పీకర్ ప్రసాద్ కుమార్**



**వికారాబాద్, అక్టోబర్ 29(నినాదం):** మొంథా తుఫాను ప్రభావంతో వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తమ తమ పరిధిలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు, రెవిన్యూ, విద్యుత్, సాగునీటి శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు తగ్గే వరకు ప్రజలు తమ ఇళ్ళలోనే ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని అన్నారు. అనివార్య మైతే తగు జాగ్రత్తలతో ప్రయాణాలు చేయలని సూచించారు.చెరువులు, వాగులు, నీటి వనరుల సమీపానికి వెళ్ళవద్దని విద్యుత్ స్తంభాలను తాకకుండా జాగ్రత్త పడాలన్నారు. వర్షాలకు సాగులో ఉన్న పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతినకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అధికారులు మీకు 24 గంటలు అందుబాటులో ఉంటారని , సహాయం అవసరమైన ప్రజలు వెంటనే స్థానిక ప్రభుత్వ అధికారులను సంప్రదించాలన్నారు.

## సాకేత్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా..

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**కాప్రా, అక్టోబర్ 29 (నినాదం) :** కాప్రా డివిజన్ పరిధిలోని సాకేత్ కాలనీ లో రోడ్డు, స్టీమ్ వాటర్ డ్రైన్ ను 44 లక్ష రూపాయల నిధులతో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భైరి నవీన్ గౌడ్, సాకేత్ కాలనీ అధ్యక్షులు జిఎస్‌రావు, జాయింట్ సెక్రటరీ రవీందర్‌రావు, కోశాధికారి చంద్రశేఖర్, రాజేశ్వర్‌రావు, నిరంజన్‌రావు, జగన్‌నాథరావు, శ్రీనివాసరావు, సాకేత్ స్వర్ణ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య పరీక్షలు చేయించుకోండి

**ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయచంద్ర**



**జవహర్‌నగర్, అక్టోబర్ 29 (నినాదం):** ప్రస్తుత తరుణంలో వాతావరణంలో అనూహ్య మా ర్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ముఖ్యంగా జ్వరాలు తదితర వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని జవహర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయచంద్ర సూచించారు. ప్రస్తుత వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే కాలమని, ఈ కాలంలో జ్వరంతోపాటు తీవ్రమైన శరీర నొప్పులు కీళ్ల నొప్పులు ప్రధానంగా కనిపిస్తున్నాయని, సాధారణంగా కనిపించినప్పటికీ సీజనల్ జ్వరాలు శరీర నొప్పులను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. వీటి వెనక దోమల ద్వారా వ్యాపించే తీవ్రమైన వ్యాధులు ఉండవచ్చునని ప్రజలందరూ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని తద్వారా ఆరోగ్య సమస్యలను పూర్తిగా నివారించవచ్చునన్నారు. ఈ సీజన్లో విజృంభిస్తున్న ఫ్లూ మలేరియా గొంతు నొప్పి తదితర వ్యాధుల దృష్ట్యా దోమల నివారణకు ఇంటి పెరటి చెట్టు పరిసరాలలో నీరు ఎక్కువ నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమల నివారణకు ప్రత్యేక స్ప్రేలు దోమల నివారణకు దోమతెరలు, సాధనాలు వాడాలని ఈ వర్షాకాలంలో కాగ బెట్టిన నీరు త్రాగాలని సొంత వైద్యం జోలికి పోకుండా డాక్టర్ల సూచన మేరకు మందులు వాడాలని రోగ నిరోధక శక్తికి ఫార్మసీ ఆఫీసర్ చెప్పే చిట్కాలను పాటించాలని రోగనిరోధక శక్తికి సమతుల ఆహారాన్ని అనగా పండ్లు కూరగాయలు సీజన్ కు అనుగుణంగా లభించే పండ్లను డైట్ లో తప్పనిసరిగా చేర్చుకోవాలన్నారు. అలాగే రోగ నిరోధక బూస్టర్లైన వెల్లుల్లి మిల్లెట్స్ తదితర రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకోవాలన్నారు. ఈ కాలంలో శరీరం చురుకుగా ఉండడానికి ప్రతిరోజు కొద్దిసేపైనా వ్యాయామం చేయాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ ఆఫీసర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదమ్మనగర్ బస్తీలో కరెంట్ కష్టాలు తొలగించాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**




**అల్వాల్, అక్టోబర్ 29( నినాదం):** వెంకటాపురం డివిజన్ పరిధిలోని యాదమ్మ నగర్ బస్తీలో పేదల కోసం విద్యుత్ సౌకర్యాలు మెరుగుపరచాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు.తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారుఖీ, హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని వెంకటాపురం డివిజన్ యాదమ్మనగర్ పరిధిలో పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలుముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల వారు నివసిస్తున్న ప్రాంతంలో విద్యుత్ సదుపాయాలను మెరుగుపరచాలని కోరుతూవినతి పత్రం అందజేశారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యంగా క్రింది అంశాలను ప్రతిపాదించారు:యాదమ్మనగర్ ప్రాంతంలో విద్యుత్ బల్క్ మీటర్ల ఏర్పాటు,కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ఏర్పాటు,నూతన ట్రాన్స్ఫార్మర్ల స్థాపన,సింగిల్ ఫేజ్ నుంచి త్రీ ఫేజ్ కన్వర్షన్, బంచ్ కేబుల్స్ ఏర్పాటు,అవసరమైన చోట విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై ఎమ్మెల్యే మరి వినతి పత్రం అందజేయగా, టీజి ఎస్‌పిటిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారుఖీ, సానుకూలంగా స్పందిస్తూ త్వరితగతిన చర్యలు తీసు కోవాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, జెఎసి వెంకన్న, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి పాటుపడితే సముచిత స్థానం

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**బాచుపల్లిలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లో ఆగం పండు ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతనంగా అన్ని హంగులతో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడుతూ ప్రజా పాలన ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులు కార్యకర్తలకు సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. బాచుపల్లిలో అన్ని హంగులతో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన ఆగం పాండు ముదిరాజును ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దూసక గిరి, కాసాని మహేష్ ముదిరాజ్, కేశం నరేష్, రాపోలు బాలు, నవీన్, రాజేష్, మహమ్మద్ షకీల్, నందిగామ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రత శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు శ్లాఘనీయం

**జవహర్‌నగర్ ట్రాఫిక్ సీఐ శివశంకర్**




**జవహర్ నగర్, అక్టోబర్ 29 (నినాదం):** దేశభద్రత శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు స్లాగనీయమని జవహర్ నగర్ ట్రాఫిక్ సిఐ శివశంకర్ తెలిపారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం టెన్త్ క్లాస్ విద్యార్థులకు పోలీసు అమరవీరుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతోమంది గొప్ప పోలీస్ సిబ్బంది ప్రాణత్యాగాలు చేశారని ప్రజల ఆస్తి మాన ప్రాణ రక్షణకై దేశభద్రతకై సేవలు అందిస్తున్నారని వారిని గుర్తుంచుకోవడం మన కనీస ధర్మమని వారు చేసిన త్యాగాలకు సార్థకత ఏర్పడాలంటే ప్రతి ఒక్క పౌరుడు చట్టాలను గౌరవించాలని మంచి మార్గంలో నడవాలని సమాజ శ్రేయస్సు గురించి పాటుపడాలన్నారు. కష్టమొచ్చినా నష్టం వచ్చిన కన్నీళ్లు వచ్చినా పోలీసులే మనకు ప్రధాన రక్ష అని రాత్రనక పగలనకా ఎండ వాన బీద ధనిక ఎవరికైనా ఆపద వచ్చిన ముందుండే వారు పోలీసులే నని తెలిపారు. ప్రజల కొరకు సర్వకాల సర్వా వ్యవస్థల్లో అనునిత్యం పోలీస్ స్టేషన్ ద్వారాలు తెరిచే ఉంటాయని తెలిపారు. అనంతరం ట్రాఫిక్ పోలీసులు వారి యొక్క సేవలు విధులు ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జోజి, కానిస్టేబుళ్లు ,విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**



**సిద్ధిపేట(నినాదం):** రైతులు పండించిన పంటను ప్రతి గింజను కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కొనుగోలు చేస్తారు అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేట మార్కెట్ యార్డు ను సందర్శించి రైతులతో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ధాన్యం కొనుగోలు పై ఆరా తీశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమ ప్రభుత్వం అని సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని అన్నారు. రైతులు పండించిన పంటను వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకువస్తే పంటను దళారులను అడ్డుకునేందుకే ఐరిస్ బయోమెట్రిక్ ఏర్పాటు చేశారు అన్నారు. రైతులను రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నాయకుడు మచ్చ వేణుగోపాలపై పోలీసులు సుమోటో కింద కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్య తీసుకోవాలి అని అన్నారు. తుఫాను ఉంది కావున రైతులకు మరిన్ని టర్పలిన్ కవర్లను అందజేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి హర్షద్. బాబా తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్పీ నారాయణ రెడ్డి, ఐపిఎస్**



**వికారాబాద్, అక్టోబర్ 29(నినాదం ):** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని జిల్లా ఎస్పీ కె నారాయణరెడ్డి ఐపిఎస్ తెలిపారు. భారీ వర్షాలతో ఏర్పడిన వరద నీటి ప్రవాహ పరిస్థితిని బుధవారం క్షుణ్ణంగా సమీక్షించారు. రాబోయే రోజుల్లో కూడా మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గారు ఈ సందర్భంగా సూచించారు. పోలీస్ అధికారులకు ఆయన కొన్ని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీస్ అధికారులు వెంటనే తమతమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, కుంటలు, చెరువులలోని వరద నీటి ప్రవాహంపై నిరంతరం దృష్టి పెట్టాలని ఆదేశించారు. మరింత పటిష్టంగా బందోబస్త్ నిర్వహించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు మరియు నాలాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# ఉద్యోగుల అంకితభావమే శాఖ ప్రతిష్ఠకు బలమైన పునాది

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ.. రాష్ట్ర ఆడిట్ సంచాలకులు మార్తినేని వెంకటేశ్వరరావు



**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం):** రాష్ట్ర ఆడిట్ శాఖ రాష్ట్ర సంచాల కులు మార్తినేని వెంకటేశ్వరరావు కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన సందర్భంగా, కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులకు శాలువా, పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేశారు. అలాగే వేములవాడ దేవస్థానం ఆడిట్ అధికారి వారు వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ప్రసాద కందువా సమర్పించారు. ఆడిట్ ఉద్యోగులు తమ ఆదరాభిమానాలను వ్యక్తపరుస్తూ శాలువాలు, బొకేలు, పుష్పగుచ్ఛాలు అందించి ఘన సన్మానం చేశారు. తదనంతరం, సంచాలకులు వెంకటేశ్వరరావు ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి ఉద్యోగి అంకితభావం, క్రమశిక్షణ, కమిట్మెంట్తో విధులు నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి గుర్తింపు తెచ్చేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ సంబంధిత ఇబ్బందులు ఎదురైనప్పుడు తాను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,ఎంతోమంది అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ఉద్యోగులను ప్రోత్సహిస్తూ, ఆన్లైన్ ఆడిట్ ద్వారా మన తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా నిలిపిన విజన్ ఉన్న నాయకుడు మా డైరెక్టర్ ఎల్లప్పుడూ ఉద్యోగులను అభిమానించి, ప్రేమించి, ప్రోత్సహిస్తూ, చిరు ఉద్యోగులను చిన్నచూపు చూడకుండా ఆపదలో అండగా నిలబడి ఉద్యోగుల కుటుంబాల్లో మనోధైర్యాన్ని నింపే మహోన్నత వ్యక్తి ఆయన. ఎన్నో బాధ్యతల మధ్య కూడా ఉద్యోగుల కుటుంబాల్లో జరిగే వివాహాల వంటి వ్యక్తిగత సందర్భాలకు హాజరై ఆశీర్వదించడం మా ఉద్యోగులందరికీ గర్వకారణం, అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ వరంగల్ జనరల్ పోరిక రాము, జిల్లా స్టేట్ ఆడిట్ డిప్యూటీ డైరెక్టర్ రాజ్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ రంజిత చికిలే, డిప్యూటీ డైరెక్టర్ వేణు మాధవరెడ్డి సుచేత, జోయల్ క్రినాడ్ దత్తు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆడిట్ ఉద్యోగులు ముప్పిడి కిరణ్కుమార్, రాజేష్ భరద్వాజ్, ఏ.వి. రాజేశ్వరరావు, రామస్వామి, అల్లె శ్రీనివాస్, పవన్, వంశీ లక్ష్మీకాంతయ్య కృష్ణమోహన్ శంకర్ తదితరులు ఉద్యోగులు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## డెయిరీలో పాడైపోయిన పాల పదార్థాలు విక్రయం





ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వినియోగదారులు

**వేములవాడ, అక్టోబర్ 29(నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని కరీంనగర్ డెయిరీలో పాడైపోయిన, బూజు పట్టిన దూద్ పేడ విక్రయించడం పట్ల వినియోగదారుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. వేములవాడ సిరిసిల్ల ప్రధాన రహదారిని ఆనుకొని అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయం పక్కనే ఉన్న ఈ డెయిరీ లో నిత్యం వందలాది మంది ప్రజలు పాలు, పాల పదార్థాలు కొనుగోలు చేస్తూ ఉంటారు. ఇదే క్రమంలో బుధవారం నాడు రాజేందర్ అనే వ్యక్తి దూద్ పేడ కొనుగోలు చేయగా బూజు పట్టి కనిపించడంతో అక్కడి సిబ్బందిని నిలదీయగా సరైన సమాధానం ఇవ్వలేదని ఆరోపించాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తనిఖీలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా నిబంధనలు పాటించకుండా బూజు పట్టిన, పాడైపోయిన పాల పదార్థాలు విక్రయిస్తున్న సంబంధిత డెయిరీ సంస్థపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్

### లెక్చరర్లకు తగు సూచనలు చేసి విద్యార్థినులకు భరోసా కల్పించారు



**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం):** గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఘటన దృష్ట్యా కరీంనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నేడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి లెక్చరర్లకు సిబ్బందికి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించి విద్యార్థినులకు భరోసా కల్పించారు.కళాశాలలో వసతులపై ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం విద్యకు వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సాయంత్రం విద్యార్థినులు ఇంటికి వెళ్లే సమయంలో మెయిన్ గేటు వద్ద ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థినులు సుడా చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు పోలీసులు మెయిన్ గేటు వద్ద పర్యవేక్షణ చేసి విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.డిఈవో గంగాధర్, ప్రిన్సిపాల్ నిర్మల, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్,లెక్చరర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం



**వేములవాడ, అక్టోబర్ 29(నినాదం):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు బుధవారం సామూహిక కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ నెల 22 నుండి నవంబర్ 20 గురువారం వరకు ఈ కార్యక్రమం కొనసాగనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఎనిమిదవ రోజు బుధవారం నాడు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, అక్టోబర్ - 29(నినాదం):** తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లికలెక్టర్ పమేలా సత్పతిలి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరు చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**వేములవాడ, అక్టోబర్ 29(నినాదం):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి కార్యక్రమం విజయవంతం చేద్దాం అని బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ మంత్రిగా సేవలు అందించి, ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు రాష్ట్ర, జిల్లా బిజెపి వారి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ న ఎలా 31న ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో వేములవాడ పట్టణం నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నం నరసయ్య, మెరుగు లక్ష్మణ్, జవ్వాజి రాజశేఖర్, సంపత్, బాలరాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం



**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో, నవంబర్ 14న జరగనున్న బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు అందజేయనున్నట్టు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులు రాష్ట్రవ్యాప్తంగా 14 సంవత్సరాల వయస్సు గల ప్రతిభావంతులైన విద్యార్థులకు 33 విభాగాల్లో ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు

**దరఖాస్తు చేసుకోగల రంగాలు..**

దేశభక్తి పాటలు, భరతనాట్యం, గిటార్, కీబోర్డు, ఫ్లూట్, పర్వతా రోహణ, యోగా, చిత్రలేఖనం, కార్టూన్స్, కవిత్వం, జానపద నృత్యం, జానపద పాటలు, మిమిక్రీ, మ్యాజిక్, సైకిలింగ్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్, చెస్, ఫుట్‌బాల్, రన్నింగ్, జాతీయ సమైక్యత శిబిరం, కరాటే, కూచిపూడి, కోలాటం, తబలా, బతుకమ్మ, స్విమ్మింగ్, బాస్కెట్బాల్, స్కిటింగ్, టెన్నిస్, అర్చరీ తదితర విభాగాలు. విద్యార్థులు తమ వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లు, బయోడేటా, ఫోటో జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల చివరి తేదీ: నవంబర్ 5, 2025 సాయంత్రం 5 గంటల వరకు.దరఖాస్తు పంపించాలని తెలిపారు. దరఖాస్తు పంపవలసిన చిరునామా:వలస సుభాష్ చంద్రబోస్,రాష్ట్ర అధ్యక్షులు, బాలల హక్కుల ప్రజా వేదికఇంటి నం. 2-92, గ్రామం కూరెల్ల, మండలం కోహెడ,జిల్లా సిద్దిపేట - 505473. ప్రతిభా వంతులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వలస సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### ఎకరానికి రూ 40 వేల నష్టపరిహారం చెల్లించాలి

### హుజురాబాద్ పిఎసిఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి



**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల వల్ల కోతకు వచ్చిన వరి, పత్తి తదితర పంటలకు ఎంతో నష్టం వాటిల్లుతుందని, ఎకరాకు 40 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హుజురాబాద్ సింగిల్విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా అకాల వర్షాలతో కోతకు వచ్చిన వరి పంటలు గింజలు నేలరాలి రైతులు తీవ్ర ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. కొంతమంది రైతులు కోసిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి కుప్పలు పోయేగా సకాలంలో కొనుగోలు జరగకపోవడంతో వర్షానికి తడిసి ధాన్యం ముద్ద అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని మీ శరత్ గా కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం ముద్దు నిద్ర వీడి రైతులను ఆదుకునేందుకు తక్షణమే తగిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ఉచితంగా టార్పలిను కవర్లు ఇచ్చి కోసి ఆరబెట్టిన ధాన్యం తడవకుండా రక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అకార వర్షాలకు నష్టపోయిన రైతులను, ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కొండారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## జమ్మికుంటలో దొంగల హల్చల్

### రెండు షాపుల షెటర్లు ధ్వంసం



**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉన్న ఎస్ ఎల్ ఎస్ బంగారు జువెలరీ షాప్ తో పాటు డిస్కౌంట్ సెల్ వరల్డ్ షాపులో దొంగలు హల్చల్ సృష్టించారు. పట్టణంలోని ప్రధాన వీధిలో ఉన్న ఎస్ఎల్ఎస్ జువెలరీ షాపులో మంగళవారం అర్ధరాత్రి స్వెటర్ ధ్వంసం చేసి దొంగతనం చేశారు. అదేవిధంగా డిస్కౌంట్ సెల్ వరల్డ్ షాపులో షెటర్ పగలగొట్టి దొంగతనం చేసేందుకు ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి వేలిముద్రల నిపుణులతో పాటు డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. గతంలో పాలు దొంగతనాలు జరిగినప్పటికీ పోలీసులు దొంగలను పట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. బంగారు షాప్ యజమాని సురోజు విక్రమ్ షాపులో ఉన్న 5 గ్రాముల బంగారంతో పాటు 15 వేల రూపాయల నగదు దొంగిలించారు. వెండి ఉన్నప్పటికీ దానిని ముట్టుకోలేదని పోలీసులకు షాప్ యజమాని తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**దొంగలను త్వరలోనే పట్టుకుంటాం..పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్**

జమ్మికుంట పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి రెండు షాపులలో షట్టర్లు ధ్వంసం చేసి దొంగతనానికి పాల్పడ్డ వారిని త్వరలోనే పట్టుకుంటామని భారీ నష్టం జరగలేదని అయినప్పటికీ నిందితులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. వ్యాపార సముదాయాల లో సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సీఐ వ్యాపారులకు సూచించారు.

## పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### మా ఉద్యమాలతో రాష్ట్రాన్ని రణరంగంగా మార్చుతాం

### పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్



**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం):** కరీంనగర్ లో పోలీస్ ల నిర్బంధాల మధ్య బిఆర్ఎస్వి తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కి భారీగా విద్యార్థులు తరలి వచ్చారు.సుమారు 2000 మంది విద్యార్థులు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు బారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ముందు విద్యార్థులు వారికి రావలసిన పెండింగ్ లో ఉన్న ఫీస్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, సీఎం డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేస్తూ గర్జించారు.ఈ సందర్భంగా జిల్లా మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక తుగ్లక్ పాలన నడుస్తుందని విద్యాశాఖని సీఎం తన దగ్గరనే పెట్టుకుని ఎలాంటి రివ్యూలు లేకుండా ఎవరు ఏది ప్రశ్నించినా స్పందించకుండా నియంత పాలన కొనసాగిస్తున్నాడని తెలంగాణ రాష్ట్రం లోని విద్యార్థులు పట్ల ఈ ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని అన్నారు, సీఎం ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల కొరకై పోరాటంలో బిఆర్ఎస్వి ముందుండి అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకుని సీఎం తెరిచి బుద్ధి తెచ్చుకునే వరకు రాష్ట్రాన్ని రణరంగం చేసి వెంబడిస్తామని హెచ్చరించారు.కరీంనగర్ లో ఎక్కడా లేని విధానంగా పోలీస్ లు, విద్యార్థుల ను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. కళాశాలల, యాజమాన్యాలను బెదిరించారని, నిర్బంధాలనన్నింటినీ తెంచుకుని ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలియ చేశారు.ఇది ఆరంభం మాత్రమే అని ఇక నుండి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ ధ్యావ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం బాగుపడలేదని ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఆర్తనాదాలతో చెలగాటం ఆడుతోందని వారి ఉద్యమ పోరాటం ఒక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందని ఇప్పుడు కూడా ప్రభుత్వం స్పందించకపోతే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, బండారపు అజయ్ కుమార్ గౌడ్, శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్, నగర అధ్యక్షులు బొంకూరి మోహన్, ఆరే రవి గౌడ్, నియోజక వర్గ యూత్ అధ్యక్షులు గంగాధర చందు, నారదాసు వసంత్,వడ్లకొండ పరుశురామ్, రవి తేజ మున్నా,బండ వేణు యాదవ్, ధీరజ్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి,ఆవుల తిరుపతి, ఒడ్నాల రాజు, ఆలేటి శ్రీరామ్, సుమంత్, ఓంకార్, మణి దీప్ నాయుడు, దినేష్, తరుణ్, రావణ్, కొమ్ము నరేష్, వొళ్లాల శ్రీకాంత్, అనిల్, కౌశిక్, సంపత్, హరీష్, శివ, అకిల్, అంజి, ప్రశాంత్, సురేష్, శ్రీకాంత్, అనిల్, సుమంత్, వినయ్, శ్రీధర్, తిరుపతి, జగదీష్, కైఫ్,సాయి తదితరులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.విద్యార్థి నాయకులను, అరెస్ట్ చేసి పీటీసీ కి తరలించారు

## టేకుర్తి మోడల్ స్కూల్‌లో సైబర్ నేరాలపై అవగాహన

### విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### ఇల్లంతకుంట ఎస్ఐ క్రాంతి కుమార్




**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ఐ క్రాంతి కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగిందని అలాగే భారతదేశ ఉక్కుమనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆయన దేశ సమైక్యత కోసం చేసిన కృషిని విద్యార్థులకు తెలపడం జరిగిందని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత భారతదేశ ఏకీకరణకు సార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి పిల్లలకు వివరించడం జరిగినది తెలిపారు. అంతేకాకుండా సైబర్ క్రైమ్ డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టేకుర్తి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అమరవీరుల వారోత్సవాలలో మెగా రక్తదాన శిబిరం

### పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, బుధవారం రోజున కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోగల అస్త్ర కన్వెన్షన్ హాలు నందు రక్తదాన శిబిరం బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. నగరంలోని ఈ కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21 ఇండో - చైనా సరిహద్దుల్లో లఢక్ లో జరిగిన సంఘటనలో 10 మంది జవానులు మృతి చెందినందున ప్రతీ సంవత్సరం అక్టోబర్ నెల 21 వ తేదీన పోలీసు అమరవీరుల దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. అక్టోబర్ 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణార్థం వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రజలను భగస్వామ్యులను చేస్తూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీని ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ విధులను నిర్వహించే విధానాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు పోలీసు అమరవీరులను స్మరిస్తామన్నారు. ఇందులో భాగంగా మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం వలన అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడుతుందన్నారు. తలసీమియా బాధితులకు ఎంతో అవసరమన్నారు. సామజిక బాధ్యతతో అందరూ రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా 160 యూనిట్లను సేకరించామని, సేకరించిన రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్ కు అందజేశామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో, కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామిలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, వివిధ సంస్థల నుండి ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి




**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం):** మండల పరిధిలోని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు భారీ తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ఒక ప్రకటనలో మండల ప్రజలకు తెలిపారు. ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల మిడ్ మానేరు నుండి లోయర్ మానేరు డ్యామ్ కు భారీగా నీరు చేరడంతో ఎల్ఎండి ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతు గరిష్ట స్థాయికి చేరుకుందని తెలిపారు. కారణంగా బుధవారం స్పిల్వే వరద గేట్లు ఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారని తెలిపారు. ప్రాజెక్టు దిగువన నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు, ఇసుక ట్రాక్టర్ వాళ్లు సామాన్య జనం మానేరు నది వద్దకు వెళ్లొద్దని. ప్రజలు అత్యవసరమయితే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని సూచించారు.పాత ఇళ్లలో ఉండేవారు వేరే చోటికి వెళ్ళి ఉండాలని.చెరువులు, కుంటలు, వాగు వద్దకు వెళ్లకూడదని. ఎలాంటి అత్యవసర పరిస్థితులు అవసరమైతే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా రైతులు కరెంటు మోటార్ల విషయంలో జాగ్రత్త పాటించాలని మానేరు పరివాహక ప్రాంత రైతులు వారి మోటార్లను మానేరు పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వాటిని వెంటనే తీసి కాపాడుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం) :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల మార్కెట్ యార్డ్ లో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆ వెంటనే వరి ధాన్యం సంచిని తూకం చేసి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ప్రభుత్వం సన్న రకాలకు రూ.500 బోనస్ ఇస్తుందని చెప్పారు. కాబట్టి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని, కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే అక్కడే ఉన్న వరి ధాన్యం ఆరబెట్టే యంత్రాన్ని పరిశీలించి దానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్ ని షాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనకు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చెట్టు పడి ద్విచక్ర వాహనదారుడు మృతి



**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 29(నినాదం) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల గ్రామ గణేష్ మెడికల్ షాప్ యజమాని కోట లక్ష్మీనారా యణ నూతనకల్ మండలం చందుపట్ల గ్రామం దగ్గర లో వర్షానికి చెట్టు కూలి మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**మునుగోడు అక్టోబర్ 29 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ చెరువు సందర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. అనంతరం, నాయకులు, అధికారులతో స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మొంథా తుపాన్ కారణంగా తెలంగాణ రాష్ట్రంలో, రెండు మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అధికారులు అందరు అపమాత్రంగా ఉండి పనిచేయాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితిలు తెలుసుకొని పలు సూచనలు చేశారు, అనంతరం చౌటుప్పల్ ఊర చెరువు ను, అలుగు లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో శేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ గుత్తా వెంకటరాం రెడ్డి, ఇరిగేషన్ ఈ ఈ మనోహర్, డి ఈ రాజవర్ధన్ రెడ్డి, తహసిల్దార్ మీరా బాయి, మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగుదాల రమేష్ గౌడ్, సి ఐ మన్మథకుమార్, ఆర్ ఐ లు, బాణాల రాము రెడ్డి, సుధాకర్ రావు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# చెరువుల్లో ఉచిత చేప పిల్లలు వదలండి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్29 (నినాదం) :** చెరువులు, కుంటల్లో ప్రభు త్వం అందించే ఉచిత చేప పిల్లలను వదలాలని జిల్లా మత్స్యకారుల సంఘం మాజీ యువజన అధ్యక్షుడు ఉందేకోటి అంజి కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో చెరువులు, కుంటలు 10 వేల వరకు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం ప్రతి ఏడాది ఉచిత చేప పిల్లలను వదిలే వారని ఆయన గుర్తు చేశారు. ఈ సంవత్సరం ఉచిత చేప పిల్లలు వదలక పోవడంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారులు చెరువులు, కుంటలకు సరిపడా చేప పిల్లల వివరాల నివేదికను ప్రభుత్వానికి పంపించాలని ఆయన సూచించారు. ఉచిత చేప పిల్లలతో ఉమ్మడి జిల్లాలో మత్స్యకారులు జీవనోపాధి పొందుతున్నా రని, ప్రభుత్వం చేప పిల్లలు వదలకపోతే బ్రతుకుతెరువుకు ఇబ్బంది ఏర్పడుతుందని చెప్పారు. వనపర్తి జిల్లాలో కూడా చెరువులు, కుంటలు నిండి అలుగులు పారుతున్నాయని, కానీ నేటికీ ఉచిత చేప పిల్లలను అధికారులు వదలలేదని చెప్పారు. ప్రభుత్వం స్పందించి వెంటనే వనపర్తి జిల్లాలోని చెరువులు, కుంటల్లో ఉచిత చేప పిల్లలను వదిలి మత్స్యకారులకు అండగా నిలవాలని ఆయన కోరారు

# ఉద్యానశాఖ ప్రయోజనాలను రైతుకు చేర్చాలే

**జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్‌కుమార్**



**జయశంకర్‌భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో ఉద్యాన శాఖ తరపున అమలవుతున్న వివిధ పథకాల ప్రయోజనాలను రైతుకు చేర్చాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ.సునీల్‌కుమార్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాఖ భౌతిక లక్ష్యాలు, రైతులకు చేరే మద్దతు, అలాగే శాఖల సమన్వయం ద్వారా అమలులో వేగం పెరగాలని సూచించారు. జిల్లా కోఆపరేటివ్ అధికారి వాలియా నాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కు ఏపీసీ నిర్దేశించిన విధంగా 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, మండలాల వారీగా రైతుల అవగాహన సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారులు పథకాల లక్ష్యాలు, రాయితీలు, ప్రయోజనాలు, రైతులకు అందే లబ్ది గురించి ప్రజెంటేషన్ రూపంలో వివరణ ఇచ్చారు. జిల్లా వ్యవసాయాధికారి జాడి బాపురావు, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, సహకార సంఘాల సీఈఓలు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా వైద్య అధికారి సాంబశివ



**నల్లబెల్లి అక్టోబర్ 29 (నినాదం):** ప్రజల ఆరోగ్య రక్షణ కోసం వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్వో) డాక్టర్ సాంబశివ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులు, రోగుల రిజిస్టర్లు మందుల నిల్వలు, శుభ్రతా పరిస్థితులు, వైద్య సిబ్బంది హాజరు రోగులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. డాక్టర్ సాంబశివ మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి వ్యాధులు విస్తరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ప్రతి వైద్య సిబ్బంది తమ పాత్రను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. ప్రజలు ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి సమయానుసారంగా నాణ్యమైన వైద్యం అందేలా చూడాలి. ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదు,అని డీఎంహెచ్వో హెచ్చరించారు. అలాగే, మెంతా తుఫాన్ ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందున, వైద్యులు నర్సులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు ప్రజల ఇళ్లను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం, జ్వరాలు లేదా ఇతర వ్యాధుల లక్షణాలు ఉన్న వారిని వెంటనే వైద్య కేంద్రాలకు తీసుకురావడం, అవసరమైన మందులను అందించడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను మెరుగుపర్చాలని సూచిస్తూ, రోగుల కోసం శుభ్రమైన పడకలు, తాగునీటి సౌకర్యం శానిటేషన్ సదుపాయాలను నిరంతరం పరిశీలించాలని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే విధంగా సిబ్బంది సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఆచార్య, నిఖిల, హెచ్.ఎ. కృష్ణ, ఫార్మసిస్టు రంగారావు, అలాగే ఆశా కార్యకర్తలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వణికిస్తున్న తుఫాన్.. స్తంభించిన జనజీవనం

**కోదాడలో లోతట్టు ప్రాంతాలలోకి చేరిన వరద నీరు**



**కోదాడ, అక్టోబరు 29(నినాదం):** తుపాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది. పలు వాగులు పొంగిపొర్లుతున్నాయి. కోదాడ పట్టణంలో లోతట్టు ప్రాంతాలు బుధవారం జలమయంగా మారాయి. పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీ, హుజూర్ నగర్ రోడ్డులోని ఆపిల్ హాస్పిటల్ ఏరియా, కొత్త సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ ఏరియా, భవానీ నగర్ ప్రాంతాలు జలమయంగా మారాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. నాలా ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ఇబ్బందులు పడ్డారు. గత సంవత్సరం ఇదే మాదిరిగా భారీ వర్షం కారణంగా ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు నష్టపోయిన సంగతి తెలిసిందే. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చి, కాల్వ ఆక్రమణలు లేకుండా చూస్తే వర్షపు నీరు ఇళ్ళలోకి రాకుండా ఉంటుందని ప్రజలు అంటున్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు**



**మిర్యాలగూడ, అక్టోబర్29 (నినాదం):** రక్తదానం చేయండి ప్రాణదాతలుగా ఉండండి మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు. బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజారక్షణలో నిరంతరం పనిచేసే పోలీసులు విధి నిర్వహణతో పాటు రక్తదానం చేసి, మరికొందరికి ప్రాణదాతలుగా మారటానికి సిద్ధమయ్యారు. వారి స్ఫూర్తి కి తాము కూడా సై అంటూ యువకులు తరలివచ్చి రక్తదానం చేశారు. సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలు సిబ్బంది పలువురు ఉత్సాహంగా రక్తదానాన్ని చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎందరో పోలీస్ అమరులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని, ఉద్యోగ బాధ్యతలు వారు చూపిన స్ఫూర్తితో ప్రతి పోలీస్ అంకితభావంతో పని చేయాలన్నారు. విధి నిర్వహణతో పాటు సామాజిక సేవ కు కూడా ముందుకు వచ్చిన పోలీసులను, యువకులను అభినందించారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ సారదు వన్ నాగభూషణరావు. టౌన్ సీఐ జెట్టి సోమనసయ్య రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, ఏ సైదిరెడ్డి, బి రాంబాబు, ఎం లక్ష్మయ్య, కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షం అన్నదాత ఆగమాగం

**నేలకొరిగిన పంట పొలాలు**



**హుజూర్ నగర్, గరిడేపల్లి అక్టోబర్ 29 ( నినాదం) :** ఆరుగాలం కష్టపడి పండించిన పంట గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నేలకొరిగినాయి. గరిడేపల్లి మండలంలోని మండల కేంద్రంతో పాటు పరెడ్డిగూడెం, గానుగ బండ, గారు కుంట తండా, తదితర గ్రామాల్లో బుధవారం కురిసిన వర్షం కారణంగా ఈదురు గాలులకు పంటలు బాగాదెబ్బతిన్నాయి. వానకాలం పంటలపై పంట సీజన్ మొదలుకొని నేటి వరకు ప్రకృతి సహకరించక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఈ మొంథా తుఫాన్ తాకిడికి చేతికి దక్కుతుందో దక్కదో అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం సహకరించక పంటలు నేలకొరవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. లక్షలకు లక్షలు పెట్టుబడి పెట్టి తీరా చేతికందే సమయంలో పంట చేతికి అందకుండా పోతుందని రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఎలాంటి జీవనదారం లేని కొంతమంది రైతులు కౌలు రైతులుగా మారి అప్పులు తెచ్చి పంట పొలాలను సేద్యం చేస్తున్నారు అలాంటి కౌలు రైతులు నేడు పంట చేతికి అందేలా లేదని గగ్గోలు పడుతున్నారు పెట్టిన పెట్టుబడి సైతం చేతికి వస్తుందా! రాదా! అని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారాన్ని అందించాలని రైతుల ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# శిథిలావస్థ వంతెను పరిశీలించిన ఎమ్మార్వో



**నూతనకల్ అక్టోబర్ 29 నూతనకల్ :** మొంథా తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి తాసిల్దార్ శ్రీనివాసరావు గుండ్లసింగారం శిథిలావస్థలో ఉన్న వంతెనను బుధవారం పరిశీలించారు. వంతె నపై నుంచి దిగువ నుంచి ఫుట్ పాత్ రైలింగ్ స్లాబ్ దిగువ బాగాన క్షుణ్ణంగా పరిశీలించారు. అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రాణ,ఆస్తినష్టం లేకుండా ముందస్తుగానే చర్యలు తీసుకుంటున్నా మని వంతెనపై వాహనాలు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా పాటించాలని వివరించారు. ఈనాటి కార్యక్రమంలో ఆర్ఐ అసద్ అలీ మొహమ్మద్,ఆఫీస్ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 29( నినాదం ) :** మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది అందరూ వారి వారి కార్య స్థానాల్లో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం ఆమె కలెక్టర్ కార్యాల యం నుంచి మొంథా తుఫాన్ ప్రభావం పై జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు ఎవరు సాధ్యమైనంత వరకు ఇళ్లనుండి బయటకు రావద్దని, అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని చెప్పారు. రైతులు పొలం పనుల నిమిత్తం పొలాలకు వెళ్ళవద్దని, అలాగే పంట కోతలు చేయవద్దని, పొలాలకు వెళ్లిన సమయంలో వాన నీటిలో పాముకాటు గురయ్యే అవకాశం ఉందని ,అలాగే పిడుగుపాటు,ఇతర ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. వీటన్నిటి నుండి సురక్షితంగా ఉండేందుకు ఇళ్లలో ఉండాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వర్షం వల్ల తడిసి పడిపోయేందుకు సిద్దంగా ఉన్న ఇళ్లల్లో ఎవరు ఉండకుండా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అలాంటి ఇండ్లను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేసి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. పాఠశాలలకు, అంగన్వాడీలకు సెలవు ప్రకటించడం జరిగిందని, అయినప్పటికీ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు,, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉండే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కడగకుండా సంబంధిత ఆర్సివోలు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా పాఠశాలల్లో పారిశుధ్య,ఆరోగ్య సమస్యలు, విద్యుత్ ప్రమాదాలు,ఇతర సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం ,పత్తి పంటలు తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఇందులో భాగంగా టార్పాలిన్లు కప్పి ఉంచాలని అన్నారు.దేవరకొండ డివిజన్లో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనందున ఈ ప్రాంతంలోని మారుమూల, గిరిజన తండాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఇక్కడి క్షేత్రస్థాయి సిబ్బంది క్షేత్రస్థాయిలో నే అందుబాటులో ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. మొంథ తుఫాన్ కారణంగా భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో 24 గంటలు పని చేసే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయా శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. ప్రజలు వర్షానికి సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 18004251442 కు తెలియజేయాలని ఆమె కోరారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీకి తప్పిన వరద ముప్పు

**ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాలతో వరద నీటి మళ్లింపు**





**మునుగోడు అక్టోబర్ 29 (నినాదం) :** ఎడతెరిపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి లోతట్టు ప్రాంతాలు,జలమయమవుతున్నాయి.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మండలం మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్ గుట్టల నుండి భారీగా వరద నీరు వస్తోంది. ఆ వరద లక్కారం చెరువుకు చేరుకుంటుంది... అక్కడినుండి చౌటుప్పల్ పట్టణంలో ఉన్న ఊర చెరువుకు ఈ వరద తాకిడి మొదలైంది.. ఊర చెరువుకి వరద పోటెత్తినట్లయితే మున్సిపాలిటీలోని సగం వరకు కాలనీలో నీటమునిగే ప్రమాదం పొంచి ఉంది... ఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వరద నీటిని మళ్ళించాలని ఓవైపు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూనే తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు. బుధవారం లక్కారం వద్ద వచ్చే వరద నీటిని మళ్లించడానికి వీలుగా ఉన్న కాలువను యంత్రాలతో, క్లియర్ చేయించి. వరద నీటిని చిన్న మూసి నది వైపు మళ్లించారు ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది ... దీంతో వరద నీటి ప్రభావం ఉర చెరువుపై పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో మున్సిపాలిటీలోని కాలనీలు వరద ప్రభావానికి చిక్కుకోకుండా చెక్ పెట్టినట్లయింది... చౌటుప్పల్ మున్సిపాలిటీని వరద బారిన పడకుండా ఉండేలా ఎమ్మెల్యే ముందస్తుగా చేపట్టిన చర్యలకు మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మధ్యవర్తిత్వంతో ఒక్కటైన భార్య భర్తలు

**కుటుంబజీవితాన్నినెలబెట్టిన సీనియర్ సివిల్ జడ్జి**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్ చొరవతో గత మూడు సంవత్సరాలుగా విడిగా జీవిస్తున్న భార్య భర్తలు తమ కేసుల్లో రాజి చేసుకొని కలిసి బతకడానికి నిర్ణయించుకున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లాకు చెందిన దంపతులు గొడవలు పడి పోలీస్ స్టేషన్ ను సంప్రదించారు, చివరగా కోర్టు ను ఆశ్రయించారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 2023 నుండి పెండింగులో వున్న వీరి కేసును జడ్జి మధ్యవర్తిత్వానికి సిఫారసు చేసారు. న్యాయవాది పి.ఆనందరావు ని మీడియేటర్ గా నియమించారు. జడ్జి పర్యవేక్షణలో భార్య భర్తలకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఆనందరావు వారిని కలిసి జీవించే విధంగా ప్రోత్సహించారు. జీవితం యొక్క విలువను గుర్తించిన దంపతులు వారికి గతంలో జరిగిన అన్ని గొడవలను మర్చిపోయి కేసులను విరమించుకొని కలిసి బతకడానికి నిర్ణయించుకున్నారు. తమ కుటుంబ జీవితాన్ని నిలబెట్టిన జడ్జిని బుధవారం కలిసి వారు కృతజ్ఞతలు తెలిపారు. భార్యాభర్తలు చిన్న చిన్న మనస్పర్థలను పెద్ద గొడవలుగా మార్చుకొని విడాకులతో జీవితంలో మనశాంతిని, విలువైన సమయం, డబ్బులు కోల్పోతారని, సమాజంలో గౌరవం లేకుండా పోతుందని జడ్జి సూచించారు. దేశానికి మూలమైన కుటుంబ వ్యవస్థ బాగుండాలంటే కుటుంబ తగాదాలను దూరం చేసుకోవాలని వారు తెలిపారు.

# నిండు గర్భిణికి సకాలంలో108 సిబ్బంది సహాయం



**చింతపల్లి, అక్టోబర్ 29 (నినాదం) :** జోరుగా కురుస్తున్న వానలో పొంగి పొర్లుతున్న కల్వర్టు దాటలేని పరిస్థితుల్లో ఒక నిండు గర్భిణీ స్త్రీకి మండల కేంద్రానికి చెందిన 108 సిబ్బంది సకాలంలో సేవలు అందించి దేవరకొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన సంఘటన బుధవారం జరిగింది. దేవరకొండ మండలం మడమడక గ్రామానికి చెందిన నిండు గర్భిణీ జట్టి దేవి కి పురిటి నొప్పులు రావడంతో 108 కు కాల్ చేశారు. వెంటనే స్పందించిన చింతపల్లి 108 సిబ్బంది మడమడక గ్రామానికి చేరుకునే క్రమంలో జోరుగా కురుస్తున్న అకాల వర్షాలకు మైనంపల్లి వాగు ఉప్పొంగి రాకపోకలు బంద్ కావడంతో,చింతపల్లి 108 సిబ్బంది ఇ ఎం టి. బి.రవి నాయక్ , పైలెట్ సైదులు లు బాధిత మహిళను స్ట్రెచర్ మీద తీసుకొని వాగు దాటించి, క్షేమంగా దేవరకొండ ఏరియాస్పత్రికి తరలించడం జరిగింది. ఎంతో ధైర్యంగా వాగు దాటించి గర్భిణీ స్త్రీని క్షేమంగా ఆసుపత్రికి తరలించడం పట్ల 108 సిబ్బందిని దేవి కుటుంబ సభ్యులతో పాటు పలువురు అభినందించారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29(నినాదం) :** జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ఎస్.పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్.పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి రోడ్లు భవనాలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రవాణా, ఆర్. టి. సి., వైద్య శాఖల అధికారులు, జాతీయ రహదారుల సంస్థ అధికారులతో రహదారి ప్రమాదాల నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు నియంత్రించేందుకు అవసరమైన సూచికలు ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రక్షణ పరమైన సూచిక బోర్డులు, వేగ నియంత్రణ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయాలని, జాతీయ రహదారిపై వేగ నియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారికి అనుబంధంగా ఉన్న గ్రామాలలో సర్వీసు రహదారులకు వేగ నియంత్రికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్సును జాతీయ రహ దారుల సంస్థ అధికారులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పంచాయితీ రాజ్, రోడ్లు భవనాల శాఖలు తమ పరిధిలోని రహదారులపై గుంతలను వెంటనే పూడ్చాలని, కల్వర్టులు, వంతెనల మంమ్మత్తులు పనులు పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాలలో రహదారులు ఆక్రమణ జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మున్సిపాలిటీలలో రద్దీగా ఉండే ప్రాంతాలలో రహదారి భద్రతలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, వేగ నియంత్రణ కొరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారులపై పశువులు సంచరించకుండా సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలని, ద్విచక్ర వాహనదారులు వేగంగా వాహనాలను నడపకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాయిబాబా మందిరం నుండి గుండి ఫ్లై ఓవర్ వంతెన వరకు ప్రధాన రహదారి పనులు త్వరగా చేపట్టాలని తెలిపారు. ఆర్.టి.సి. బస్సులు, విద్యాసంస్థల బస్సులు కండిషన్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి రామ్ చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ లక్ష్మీనారాయణ, రోడ్డు రవాణా సంస్థ డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలములోని ఇందిరమ్మ పైలట్ గ్రామ పంచాయతీ నాగెపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతినీ ఎంపీడీవో కోట ప్రసాద్ బుధవారం పరిశీలించారు. స్లాబ్ వేసి పూర్తి దశలో ఉన్న లబ్దిదారులకు బిల్లు చెల్లించేందుకు ఉన్నతాధికారులకు తెలియజేసి చెల్లింపు జరిగే విధంగా చూస్తానని ఎంపీడీవో తెలిపారు. మిగిలిన లబ్దిదారులు కూడా నిర్మాణాలు త్వరగా చేపట్టి ప్రభుత్వం కల్పించిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో పారిశుధ్యం పరిశీలించి, శౌచాలయాల నుండి నీరు రోడ్డుపైకి రాకుండా వెంటనే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

# శీలం రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదు

### సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, అక్టోబర్ 29 (నినాదం) :** మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీకి చెందిన శీలం రాజేశ్వరి- దేవేందర్ ల కుమారుడు రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత సంవత్సరం మంథని లోని శ్రీపాదకాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో శ్రీపాదకాలనీకి చెందిన హమాలి సోదరులకు రాజ్ కుమార్ కు మధ్య పాత కక్షలతో గొడవ పెట్టుకొని ఒకరి పై ఒకరు దాడులు చేసుకొని ఒకరి పై ఒకరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నారని, ఈ గొడవలో కొంత మంది పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అయితే రాజ్ కుమార్ ఆత్మ హత్య ప్రయత్నం చేయడంతో సంవత్సరం పాటు చికిత్స పొంది గత నెలలో మృతి చెందటం జరిగిందని పేర్కొన్నారు. హమాలిలకు రాజ్ కుమార్ కు మధ్య జరిగిన గొడవ విషయం లో నేను ఎక్కడ కూడా జోక్యం చేసుకోలేదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తర్వాత నాకు గిట్టని కొంత మంది ప్రోద్బలంతో నాపై ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని నాకు ఎటువంటి సంబంధం లేదని వారు చెప్పారు. చట్టంపై, పోలీసులపై నాకు గౌరవం ఉందని, రాజ్ కుమార్ మృతి సంఘటనపై పూర్తి విచారణ జరుపాలని కోరారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ అనిత ఆర్.బి.ఎస్.కె



**ధర్మారం అక్టోబర్ 29 (నినాదం) :** విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని డాక్టర్ అనిత అన్నారు.మండలం లోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.విద్యార్థుల ఆహారపు అలవాట్లను అడిగి తెలుకున్నారు. విద్యార్థులు తీసుకునే ఆహారంలో పాలు,పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు.జెంక్ ఫుడ్ మానేయాలని అన్నారు. అలాగే చిన్న పిల్లలు సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగించుట వలన వారికి కంటి చూపు సమస్యలు వచ్చే ప్రమాద ముందని కావున విద్యార్థులు తక్కువగా ఉపయోగించటం మంచిదని అన్నారు. ఈ సందర్భంగా బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి బి విటమిన్ మాత్రలు అందించారు. రక్తహీనత గల విద్యార్థులకు బ్లడ్ టెస్ట్ చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, రాష్ట్రీయ బాల స్వాస్థ్య డాక్టర్ మల్లేష్,ఏ.ఏన్.ఏం సఫియా, ఫర్మాసిస్ట్ మమత సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు సిరి పురం సునిల్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్, విద్యా వాలంటీర్లు అరుణశ్రీ, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత భూములను రక్షించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం

**నిర్మల్ ప్రతినిధి , సోన్ అక్టోబర్ 29.(నినాదం) :** నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని పాక్ పట్ల గ్రామంలో దళితుల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించిన గ్రామ విడీసీ సభ్యులపై చర్యలు తీసుకొని దళితుల భూమిని తిరిగి వారికి అప్పగించాలని కోరుతూ బుధవారం రోజు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో సోన్ ఎమ్మార్వో నీ కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ పాక్పట్ల గ్రామంలోని బోర ముత్యం, బోర చిన్న గంగన్న, బోర నడిపి నరసయ్య కి చెందిన భూమిలో బుధవారం రోజు ఉదయం ఏడు గంటల సమయంలో వీడీసీ సభ్యులు అందరూ వచ్చి దౌర్జన్యంగా వారి అనుమతి లేకుండా వారి పట్టా భూములలో మట్టి రోడ్డును వేశారని వెంటనే ఎమ్మార్వో స్పందించి వారి భూమిలో వేసిన రోడ్డును తొలగించి దళితులను రక్షించాలని వారి భూములను పరిరక్షించాలని అన్నారు జిల్లా నాయకులు బక్కూరి రవీందర్, సుధీర్, రమేష్, బోర ముత్యం, బోర చిన్న గంగన్న, బోర నడిపి నరసయ్య, బోర శ్రీనివాస్ తదితరలు ఉన్నారు.



# గాయత్రి విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత




**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 29 (నినాదం) :** జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ 45 రోజుల ఇంటర్న్ షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు బుధవా రం సర్టిఫికెట్స్ ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐపిపిబి సీనియర్ మేనేజర్ రాజేష్,మేనేజర్ మోహన్ మాట్లాడుతూ గాయత్రి కళాశాల నుండి 10 మంది విద్యార్థినీ , విద్యార్థులు బ్యాంకు సేవలు,డిజిటల్ బ్యాంకింగ్ సేవలు,ఫైనాన్షియల్ ఇంక్లూషన్, కస్టమర్ సర్వీస్ తదితర అంశాలపై ప్రాయోజక అనుభవాన్ని పొందా రని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ బ్యాంక్ మేనేజర్ రాజేష్ విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించి ,రూరల్ బ్యాంకింగ్ రంగంలో ఉన్న అవకాశాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల కంస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇలాంటి అవకాశాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థిని ,విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పీహెచ్సీలు సబ్ సెంటర్ పనులు వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం) :** జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే కొనసాగుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని రోజువారీగా పర్యవేక్షించాలని, పనుల్లో నాణ్యతకు లోటు లేకుండా ఉండాలని ఆదేశించారు. అలాగే, వరద వలన దెబ్బ తిన్న పనుల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ప్రాజెక్ట్ పై పనుల వేగం పెంచాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా ఈ పనులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇంజనీరింగ్ శాఖల మధ్య సమన్వయం సాధించి అడ్డంకులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ చందు జాదవ్, ఈఈ ఇరిగేషన్ అనిల్, డిఈ పిఆర్ తుకారాం తదితర అధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ పనులు అడ్డుకున్న రైతులు..



**మంథని అక్టోబర్ 29 (నినాదం) :** ముత్తారంమండలంలోని పోతారం కేశనపల్లి వద్ద జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను రైతులు బుధవారం అడ్డుకున్నారు. తమకు తగిన నష్ట పరిహారం అందించకుండానే పనులు ప్రారంభం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు నష్టపరిహారం చెల్లించి పనులు ప్రారంభం చేయాలని లేకుంటే రోడ్డుపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ ముత్తారం, ఎస్సై రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోయిన వారికి మార్కెట్ ధర ప్రకారం న్యాయమైన పరిహారం అందేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అలాగే ఉద్యాన, వ్యాపార పంటలకు, బోర్లు కోల్పోయిన రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కనకదుర్గ రైస్ మిల్లులో పేలిన బాయిలర్

**ఇద్దరు కార్మికులకు గాయాలు**
**ఒకరి పరిస్థితి విషమం**
**భారీ పేలుడుతో**
**దాదాపు రెండు కోట్ల నష్టం**





**సుల్తానాబాద్, అక్టోబర్ 29(నినాదం):** కనకదుర్గ రైస్ మిల్లులో బాయిలర్ పేలడంతో ఇ ద్దరు కా ర్మికులు గంగారపుకుమార్, రామస్వామి లకు తీవ్ర గాయాలుకావడంతో ఆస్పత్రికి తరలిం చారు. ఇద్దరిలో గం గారపు కుమార్ పరిస్థితి విష మంగా ఉండడంతో క రీంనగర్ గుడ్ లైఫ్ ప్రైవేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందిస్తున్నారు. బు ధవారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామ శివారులోని కనకదుర్గ రైస్ మిల్లులో ఘోర ప్రమా దం జరిగింది. అకస్మా త్తుగా బాయిలర్ పేలడంతో 2 గోదాములతో పాటు మిష నర్స్,వరిధాన్యం, బి య్యం తదితర దెబ్బతిని భారీ నష్టం జరిగిందని, దాదాపుగా 2కోట్ల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని కనకదుర్గ రైస్ మిల్లు యజమాని తిరుపతి రెడ్డి తెలిపారు. సమాచారం అందు కున్న స్థానిక సిఐ సుబ్బారెడ్డి,ఎస్సై అశోక్ రెడ్డి, అదనపు కలెక్టర్ డి వేణు, డి సి ఓ రవీందర్ రెడ్డి, ఇన్చార్జి తాసిల్దార్ రాకేష్, ఆర్ ఐ వినోద్, కాట్నపల్లి జిపిఓ దివ్య తో పాటు రెవెన్యూ,పోలీస్ సిబ్బంది,చేరుకొని సంఘ టన స్థలాన్ని పరిశీలించారు. బాయిలర్ పేలడా నికి గల కారణాలను స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# క్రిమిసంహారక మందు తాగి యువకుడు మృతి



**మంథని అక్టోబర్ 29( నినాదం) :** క్రిమిసంహారక మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని మచ్చుపేట గ్రామం లో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాయినేని గట్టయ్య లక్ష్మి ల కుమారుడు రాయినేని రాకేష్ (25) మంగళవారం గడ్డి మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం పై ఎస్సై రవికుమార్ ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలి

### ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన
### మహాత్మ జ్యోతిబా పూలే కాలేజీని ఆకస్మిత తనిఖీ...



**సుల్తానాబాద్, అక్టోబర్ 29(నినాదం):** కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని పె ద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన విద్యార్థులకు చెప్పారు. బుధవారం సుల్తానాబాద్ మండలంభూపతిపూర్ గ్రామంలోనిమహాత్మా జ్యో తి బాపూలే జూనియర్ కాలేజ్ ని సందర్శించి, వం టగది, నిత్యవసర సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను భోజన సౌకర్య గురిం చి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాక్టికల్స్ గురించి ఆరా తీశారు. విద్యార్థులను ప్రశ్నలు అ డిగి సమాధానాలు రాబట్టి, అభినందించారు.

# మంత్రపురిలో పారిశుద్ధ్య నిర్వహణ లోపం..

### ముస్సిపల్ సిబ్బంది పట్టించుకోవడంలేదని
### బీఆర్ఎస్ నాయకుడి ఆరోపణ



**మంథని అక్టోబర్ 29( నినాదం) :** మంథని పట్టణంలోని పారిశుద్ధ్య నిర్వహణ లోపం కొట్టచ్చినట్టు కనపడుతుందని బిఆర్ఎస్ నాయకుడు పిల్లి సత్య నారాయణ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. డ్రైనేజీలలో చెత్త తీయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపల్ సిబ్బంది చెత్త తీయడం లేదన్నారు. మున్సిపాలిటీ అధికారులు పోచమ్మ వాడలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టకున్నప్పటికీ తాను 20 మీటర్ల మేర డ్రైనేజీని నిర్మించానని ఆయన పేర్కొన్నారు. అధికారులు డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోయినా సరే కానీ డ్రైనేజీలోని చెత్త చెదారం తీయకపోవడం బాధాకరమన్నారు. ప్రజలకు ఉప యోగ పడే డ్రైనేజీ తన స్వంత ఖర్చులతో కట్టించినప్పటికీ మున్సిపాలిటీ ఇబ్బంది డ్రైనేజీ లోని చెత్తాచెదారం ఎందుకు తీయడం లేదో వార్డు ప్రజలకు తెలపాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు అంత రోడ్డు పైకి చేరి చెత్తా చెదరం కుళ్లి పోయి ఇప్పటికే ప్రజలకు విషజ్వరాలు ప్రబలుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ డ్రైనేజీ లోని చెత్తచెదారం తీయకపోవడంతో తానే డ్రైనేజీలోని చెత్తాచెదారం తీసేశానన్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయిన ఈ సమస్యను తీర్చడం లేదని దీంతో ప్రజలు అనారోగ్యానికి గురై రోగాల బారిన పడుతున్నా రని ఆయన అన్నారు. ఇప్పటికే వర్షాలు పడుతుండడంతో ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధపడుతూ గోదావరిఖని, కరీంనగర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు.మంథని పట్టణంలోని పలు వీధుల గుండా డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకుపోయి ఉందన్నారు. రోడ్లపై సైతం ఎక్కడ చెత్తా అక్కడే ఉంటుందని పలుమార్లు మున్సిపల్ సిబ్బందికి తెలియజేసినప్పటికీ పట్టించుకోవడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికా రులు స్పందించి డ్రైనేజీలలో పూర్తిస్థాయిలో చెత్తాచెదారం తీసివేయాలని ఆయన కోరారు.

# గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి

### అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు
### నవంబర్ 1 నుంచి నవంబర్ 7 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్
### సంబంధిత అధికారులతో సమీక్ష
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్29(నినాదం) :** జిల్లాలోని ప్రతి గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయితీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని. అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నవంబర్ 1నుంచి నవంబర్ 7 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని,గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని,చిన్న కవర్ కూడా ఉండవద్దని,ఆ రితీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని,ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని,ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీ ణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండ కుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామా లలో ఉన్న పిచ్చి మొక్కలను, పోదలను పూర్తి స్థాయిలో తొలగించాలని,కాల్వల పక్కన ఉన్న చెత్త శుభ్రం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు,ఆసుపత్రులు, పంచాయతీ భవనం,ప్రభుత్వ కార్యాల యాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామా లలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలాగా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని, నవంబర్ 7 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యంలో 60 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ,ఎంపిఓ లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రదీప్ న్యూరో ఆస్పత్రి ఆధ్వర్యంలో వరల్డ్ స్ట్రోక్ డే ర్యాలీ




**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం) :** వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ ప్రదీప్ న్యూరో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ మనోజ్ భరత్ ఆధ్వర్యంలో నిర్మల్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద వరల్డ్ స్ట్రోక్ డే కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మనోజ్ భరత్ మాట్లాడుతూ పక్షవాతంతో ఉన్న రోగులు ఎన్నో ఆసుపత్రులు తిరిగినప్పటికీ నయం కాకపోవడంతో, నిర్మల్ లోని ప్రదీప్ న్యూరో ఆసుపత్రిలో తమను సంప్రదించగా పూర్తి పక్షవాతంతో వచ్చిన రోగులకు సైతం పూర్తిగా కోలుకునే విధంగా వైద్య చికిత్సలు అందించామని తెలిపారు. తమ ఆసుపత్రిలో పక్షవాతం ఉండి వైద్య చికిత్సలు పొందిన చాలామంది రోగులకు వైద్య చికిత్సలు అందించి పూర్తిగా కోరుకునే విధంగా చేశామని అన్నారు. అనంతరం పక్షవాతం నుండి కోలుకున్న రవి అనే యువకుడు మాట్లాడుతూ పూర్తి పక్షవాతంతో తాను ప్రదీప్ న్యూరో ఆసుపత్రి వైద్యులు మనోజ్ భరత్ చే వైద్య చికిత్సలు తీసుకున్నానని, తద్వారా నేను పూర్తిగా కోలుకున్నానని అన్నారు. ప్రస్తుతం నేను పూర్తిగా కోలుకొని ఆటోను నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని తెలిపారు. అలాగే కంటి వైద్య నిపుణులు కృష్ణంరాజు మాట్లాడుతూ చాలామంది రోగులు పక్షవాతం నుండి పూర్తిగా కోలుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వైద్యుల సలహాలు సూచనలు తప్పకుండా పాటించడంతో ఏ రోగం నుండైనా తప్పించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ కృష్ణంరాజు, పలువురు వైద్యులు, ప్రదీప్ న్యూరో ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలసిన ప్రభుత్వ విప్

**వేములవాడ, అక్టోబర్ 29(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలికోట సూరమ్మ రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువ నిర్మాణంలో భాగంగా భూ సేకరణకై రూ.35 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఇందులో భాగంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి వేములవాడ నియోజకవర్గ ప్రజలు, రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులను ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

## భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం):** మొంథా తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం. నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంట,వెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు.తడిసిన ధాన్యం పాడవకుండా, రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అధిక మొత్తంలో కేంద్ర నిధులు

### 15 వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు
### అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్
### కేంద్ర పథకాల నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దు
### ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం
### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్ కుమార్




**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం):** పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్ & మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్ & మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు. ప్రభుత్వా సుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు. పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.



## మహాజాతరలో అంతరాయం లేని విద్యుత్ అందించాలే

### ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** 2026 జనవరి 28 నుండి 31 వరకు జరిగే మహా కుంభమేళాను తలపించే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందజేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశించారు. బుధవారం మేడారం విద్యుత్ పనులపై సమీక్షించి ములుగు జిల్లాలోని ములుగు డివిజన్, ఏటునాగారం డివిజన్ పరిధిలోని డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డిజైన్లు ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవసరమైన సామాగ్రి, మ్యాన్ పవర్ అన్నిటిని సమకూర్చుకొని అందరు కూడా ఈ మహాజాతరను ఒక అదృష్టంగా భావించి, మెరుగైన , నాణ్యమైన సరఫరా అందించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదే విధంగా మేడారం మహాజాతర పనులను పస్రా సబ్ స్టేషన్ నుండి మొదలుకొని నార్లపూర్, కొత్తూరు, తాడ్వాయి, మేడారం న్యూ సబ్ స్టేషన్ మెయిన్ టెంపుల్ ఏరియా ఆర్టీసీ బస్టాండ్ ఏరియా చిలకలగుట్ట ఏరియా జంపన్న వాగు పరిసరాలను పరిశీలించి అవసరమైన సూచనలు అందజేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఆపరేషన్ టి మధుసూదన్ డైరెక్టర్, వి మోహన్ రావు డైరెక్టర్ (ప్రాడక్ట్స్), చీఫ్ జనరల్ మేనేజర్ రాజు చౌహాన్ , ములుగు ఇంచార్జ్ ఎస్సీ మల్హారు నాయక్, ఎమ్మార్టీ కన్స్ట్రక్షన్ , సివిల్ , ఆపరేషన్ అధికారులు పాల్గొన్నారు.




## ఆసుపత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు చేయాలి



### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం):** జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం గోపాల్ పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, అటెండెన్స్ వివరాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూకు సంబంధించిన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో రూపొందించిన హెల్త్ యాప్ లో టీబీ స్క్రీనింగ్, దయాబెటిస్ స్క్రీనింగ్ కు సంబంధించిన రిపోర్టులను అప్లోడ్ చేయాలని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, వైద్యాధికారులు పరిమళ, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు





## సినిమాల్లోకి స్టార్ వారసురాలు


### ఎంట్రీ ఇస్తున్న మహేశ్ బాబు మేనకోడలు జాన్వీ

సినిమాల్లోకి మరో స్టార్ వారసురాలు ఎంట్రీకి రంగం సిద్ధమైంది. సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి తొలిసారి హీరోయిన్ రంగ ప్రవేశం చేస్తుంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు సోదరి , నిర్మాత మంజుల కూతురు జాన్వీ స్వరూప్ కథానాయికగా తెరపైకి రానున్నట్లు వార్తలు వైరల్ అవుతూ సినీ వర్గాల్లో పెద్ద చర్చగా మారింది.2010లో సందీప్ కిషన్ హీరోగా మంజుల దర్శకత్వంలో వచ్చిన మనసుకు నచ్చింది సినిమాతో 10 ఏండ్ల వయసులోనే బాలనటిగా మంచి గుర్తింపు సంపాదించుకున్న జాన్వీ ఆపై తన కెరీర్పై దృష్టి పెట్టి ఉన్నత చదువులు పూర్తి చేసి డ్యాన్స్ ఇత్యాది అన్ని రంగాల్లో తర్ఫీదు తీసుకుని మల్టీ టాలెంటెడ్ అని అనిపించుకుంది. అయితే.. సినిమాలలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లుగా తాజాగా చేసిన గ్లామర్ ఫొటో షూట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. జాన్వీ గతంలో మనకు కనిపించిన దానికి విరుద్ధంగా పూర్తిగా ఔట్ అండ్ ఔట్ స్టైల్, లుక్ మార్చి సరికొత్తగా ట్రెండింగ్ వేర్లో వివిధ డ్రెస్సింగ్లతో దర్శణమిచ్చి కృష్ణ, మహేశ్ బాబు అభిమానులను, నెటిజన్లను ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది. మరోవైపు కృష్ణ కుమారుడు దివంగత రమేశ్ బాబు వారసులు జమకృష్ణ, సైతం హీరో హీరోయున్లుగా వేర్వేరు చిత్రాలతో ఎంట్రీ ఇస్తున్న సమాచారం తెలిసిందే. ఇది ఇలా ఉండగానే ఇప్పుడు జాన్వీ కూడా సిద్ధమవుతుండడంతో కృష్ణ, మహేశ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

NINADAM CINEMA

### జాన్వీ, రామ్చరణ్పై పాట చిత్రీకరణ

## శ్రీలంకలో బిజీగా పెద్ది టీమ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'పై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్నాయి. 'ఉప్పెన'తో సెన్సేషన్ సృష్టించిన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' టీమ్ ప్రస్తుతం శ్రీలంకలో కీలకమైన షెడ్యూల్లో బిజీగా ఉంది. అక్కడ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటపై ఓ అందమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం తో, ఇది విజువల్గా, మ్యూజికల్గా గ్రాండ్ ట్రీట్గా మారబోతోందని ఫిల్మ్నగర్ టాక్. రామ్ చరణ్ కూడా ఇటీవల శ్రీలంక బయలుదేరినట్లు సమాచారం. ఇంతలో, శ్రీలంక లొకేషన్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కలిసి దిగిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోల్లో ఇద్దరూ ఒక పాత రైల్వే ట్రాక్ టన్నెల్ ముందు నిలబడి ఉన్నారు. ఈ లొకేషన్ చూసి ఫ్యాన్స్లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇది కేవలం సాంగ్ కోసం మాత్రమేనా? లేక సినిమాలో కీలకమైన యాక్షన్ లేదా ఎమోషనల్ సీక్వెన్స్కు సంబంధించిందా? అని ముచ్చటించుకుంటున్నారు. ఆ టన్నెల్ బ్యాక్డ్రాప్ సినిమాకు ప్రత్యేకమైన భావోద్వేగ టచ్ ఇస్తుందని అంచనా. రత్నవేలు వంటి టాప్ సినిమాటోగ్రాఫర్ ఈ ప్రాజెక్ట్లో ఉండటంతో, విజువల్స్ నెక్స్ట్ లెవల్లో ఉంటాయని ఫ్యాన్స్ నమ్మకం. బుచ్చిబాబు, రత్నవేలు ఇద్దరి కాంబినేషన్ పిక్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మొత్తానికి, 'పెద్ది' టీమ్ శ్రీలంకలో ఫుల్ స్వింగ్లో షూటింగ్ జరుపుకుంటోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్ను మల్టిపుల్ లుక్స్లో చూడబోతున్నారని టాక్. 2026 మార్చి విడుదల లక్ష్యంగా సినిమా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటోంది.

## ఆంధ్రా కింగ్ తాలూకా..

### అనుకున్న సమయానికి విడుదల

ప్రస్తుతం ఏ సినిమా కూడా ముందు అనుకున్న విధంగా విడుదలకు నోచుకోవడం లేదు. డిసెంబర్ లో రావాల్సిన అడివి శేష్ 'డెకాయిట్'మూవీ ఏకంగా మూడు నెలలకు వాయిదా పడింది. అయితే చిత్రంగా కొన్ని సినిమాలు ఒకటి రెండు రోజుల ముందో, వారం ముందో వచ్చేస్తున్నాయి కూడా. అలా ఆ మధ్య 'లిటిల్ హార్ట్స్' మూవీ ఓ వారం ముందే వచ్చేసింది. మంచి విజయాన్ని అందుకుంది. అలానే ఇప్పుడు రామ్ పోతినేని నటిస్తున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' కూడా కాస్తంత ముందుగానే వస్తుందని తెలుస్తోంది. ఈ సినిమా మామూలుగా అయితే నవంబర్ 28న విడుదల కావాల్సి ఉంది. సహజంగా విడుదల తేదీకి ఒక రోజు ముందు యు.ఎస్.ఎ.లో ప్రీమియర్స్ వేస్తుంటారు. కానీ 'ఆంధ్రా కింగ్ తాలూకా' మూవీకి అమెరికాలో ప్రీమియర్స్ నవంబర్ 26నే వేసేస్తున్నారు. సో... ఈ సినిమా నవంబర్ 27నే జనం ముందుకు వస్తోందని టాలీవుడ్ ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాన్ని నిర్మాతలు ఇంతవరకూ అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రాన్ని మహేశ్ బాబు దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. భాగ్యశ్రీ బోర్సే ఇందులో హీరోయిన్ గా నటించింది. ఆంధ్ర కింగ్ గా ఉపేంద్ర నటించారు. ఈ సినిమా నుండి ఇప్పటికే రెండు సింగిల్స్ రాగా మూడోది అక్టోబర్ 31న



రిలీజ్ కాబోతోంది. ఇదిలా ఉంటే... రవితేజ తాజా చిత్రం 'మాస్ జాతర' అక్టోబర్ 31న విడుదల కావాల్సింది. కానీ 'బాహుబలి – ది ఎపిక్' కోసం ఈ సినిమాను ఒక రోజు వెనక్కి తీసుకెళ్ళారు. నవంబర్ 1 నుండి అన్ని థియేటర్లలో నాలుగు ఆటల చొప్పున ప్రదర్శించబోతున్నారు. అక్టోబర్ 31న మాత్రం సాయంత్రం ప్రీమియర్ షోస్ వేస్తారని చెబుతున్నారు.



## బాహుబలి రిలీజ్పై రాజమౌళి ఇంటర్వ్యూ విడుదల

ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన బాహుబలి సినిమా మళ్లీ రీ రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. 'బాహుబలి: ది ఎపిక్' అనే పేరుతో రెండు భాగాలను ఒకే పార్టుగా అక్టోబర్ 31న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా రాజమౌళి, ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొని, షూటింగ్ జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. ఇందులో ఫస్ట్ పార్ట్తో పాటు సెకండ్ పార్ట్కి సంబంధించిన విషయాలను పంచుకున్నారు. తాజాగా ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ఫుల్ వీడియోను చిత్రయూనిట్ విడుదల చేసింది.

## మాస్ జాతరకు తిరుగులేదు

### నటుడు రాజేంద్ర ప్రసాద్ వ్యాఖ్యలు వైరల్



రవితేజ నటించిన మాస్ జాతర సినిమాలో నటుడు రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అయితే ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో అన్ని మసాలాలు సరిగ్గా కలిసిన మాస్ సినిమా రాలేదు. ఆ లోటును తీర్చేది ఈ మాస్ జాతర అని విశ్వాసంగా తెలిపారు. అంతేకాకుండా, ప్రేక్షకులు థియేటర్లో ఈ సినిమాను చూస్తే ఖచ్చితంగా ఆనందంతో తేలిపోతారని అన్నారు. తన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ, ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోతే నేను సినిమాల నుంచి తప్పుకుంటాను అని రాజేంద్ర ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన కెరీర్లో ఎందరో తారలతో కలిసి పనిచేసినప్పటికీ, రవితేజతో ఇదే తన మొదటి కాంబినేషన్ అని చెప్పారు. రవితేజతో కలిసి పనిచేయడం ప్రత్యేక అనుభూతిగా ఉంది. మాస్ జాతర అనే అద్భుతమైన సినిమాను చేయడానికి ఇంత సమయం పట్టింది. దర్శకుడు భాను అద్భుతంగా తెరకెక్కించారు. నా పాత్ర గురించి ఇప్పుడే చెబితే థ్రిల్ పోతుంది , థియేటర్లో చూసి ఆనందించండని అన్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787